సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Fallow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/

శనివారం • 6 జనవరి 2018 । సంపుటి : 20 సంచిక : 161 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

అంబులెన్స్ నెంబరు.. పోలీసు స్టిక్కరుతో

భూ దందా



విశాఖ ఆరిలోవలో సంచలనం రేపిన సంఘటన

రౌడీలతో దౌర్జన్యం

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

ప్రశాంత విశాఖ నగరంలో నయీం తరహా మాఫియా గ్యాంగ్ కోరలు చాస్తోంది...అత్యంత దౌర్జన్యంగా భూ ఆక్రమణలకు పాల్పడి ప్రజలను భయాందోళనలకు గురి చేస్తోంది...ఆరిలోవలో తాజాగా చోటు చేసుకున్న ఘటన దీనికి ఉదాహరణ... గతంలో విశాఖలో జరిగిన ఒక హత్య కేసుతో సంబంధం ఉన్న అనంతరంపురం రౌడీలే కొందరు ఈ ఘాతుకానికి తెగబడినట్టుగా తెలుస్తోంది..ప్రహారీ గోడను బద్దలు గొట్టి...కోర్టు ఆర్డరు ఉన్న బోర్డును పీకేసి వీరంగం సృష్టించారు.

కారు మీద ఉన్న నెంబరు అనంతపురం జిల్లాలోని ఒక అంబులెన్సు నెంబరు...కారు పై భాగంలో 'పోలీస్' అంటూ స్టిక్కరు..కానీ ఆ కారులో వచ్చిన వారందరూ రౌడీలు...చేసిన పని దౌర్జన్యం. చినగదిలి మండలం ఆరిలోవలో చోటు చేసుకున్న ఒక భూ దందా ప్రస్తుతం నగరంలో సంచలనం రేపుతోంది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. 1982 జనవరి 27వ తేదీన బలుసు రామారావు అనే వ్యక్తి ఆరిలోవ సర్వే నెంబరు 108/1లో గల 25 సెంట్ల భూమిని చెరుకూరి సత్యనారాయణ అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేశారు. ఆయనతో పాటుగా అతడి బంధువు బలుసు సత్యనారాయణ ప్రసాద్, ప్రముఖ దర్శకుడు రాజమౌళి తల్లి రాజనందిని తదితరులు కూడా పక్కనే నాలుగు ప్లాట్లు కొన్నారు. అయితే కొద్ది కాలం తర్వాత హైదరాబాద్‌కు చెందిన కూటూరి దామోదరరెడ్డితో పాటుగా మరో ముగ్గురు వ్యక్తులు మిగతా 2లో ▶

ప్రైవేటీకరణపై ప్రజా బ్యాలెట్



డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ)ను ప్రైవేటీకరించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోవాలని కోరుతూ అఖిలపక్ష ట్రేడ్ యూనియన్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రజాబ్యాలెట్ నిర్వహిస్తున్న దృశ్యం. - న్యూస్‌లీడర్ / విశాఖపట్నం

ఆకాశమే హద్దుగా విద్యార్థులకు సహకరిస్తాం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: తెలివి తేటలు ఉండి చదువుకోవాలనే తపన కలిగి ఆర్థిక ఇబ్బందులతో సతమత మయ్యే పేద విద్యార్థులకు ఆకాశమే హద్దుగా ఆర్థిక సహాయం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఎంతవరకు చదువుకుంటే అంత వరకు మిగతా 2లో ▶



దళారులకు రాచమార్గం వెలగపూడి సచివాలయం

గేటు వద్ద గంటల తరబడి సామాన్యుల పడిగాపులు

సీఎం బ్లాక్‌లోకి యథేచ్ఛగా వెళ్లిపోతున్న డింగరీలు

అడిగితే ఐ.పీఆర్ అంటూ సీరియస్‌గా సమాధానాలు



న్యూస్‌లీడర్ @ అమరావతి

అది వెలగపూడిలోని నవ్యాంధ్ర సచివాలయం...ప్రజాప్రతినిధులు, అధికారులకే కాదు దళారులకు సైతం రాచమార్గం...సామాన్య ప్రజలు లోపలికి వెళ్లాలంటే పాస్‌ల కోసం గంటల తరబడి వేచివుండాలి.. కానీ సచివాలయంతో ఎటువంటి సంబంధంలేని కొంతమంది మాత్రం బ్లాక్‌లన్నీ ఇష్టమొచ్చినట్లు తిరిగేస్తారు... ఉద్యోగస్థుల ముసుగులో సెక్యూరిటీ సిబ్బందిని మభ్యపెడుతూ చాంబర్‌లలోకి చొచ్చుకు పోతారు.. అధికారులు, సిబ్బందితో మంతనాలు, క్యాంటిన్‌లో గంటల తరబడి కబుర్లు...ఇదీ కొంతమంది వ్యక్తుల బాగోతం.

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిగా ప్రకటించినప్పుడు ఇక్కడ ప్రజలు ఎంతో సంతోషించారు. సమస్యలను విన్నవించుకోవాలంటే హైదరాబాద్ వరకు వెళ్లాల్సిన ప్రయాసలేదని సంబరపడ్డారు. మన ప్రాంతానికే రాజధాని వస్తుందని ఇక ఎక్కడకో మిగతా 2లో ▶

మాట్లాడితే తొక్కతీస్తా!

మత్స్యకారులపై విరుచుకుపడిన ముఖ్యమంత్రి

కనీసం వాళ్ల బాధను కూడా వినని చంద్రబాబు

ఎమ్మెల్యే వాసుపల్లిపైనా రుసరుస

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

ఏం వేషాలేస్తున్నారా... నేను న్యాయం చేసే దాకా ఆగరా... ఏం చేసుకుంటారో చేసుకోండి...రోడ్డెక్కి రాజకీయం చేస్తే నేనేం భయ పడను...ఇంకా మాట్లాడితే తొక్కతీస్తా అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ మత్స్యకారులపై మండి పడ్డారు. ఊహకు అందని రీతిలో వాళ్లపై విరుచుకు పడ్డారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం విశాఖకు చేరుకున్న సీఎం చంద్రబాబు పోర్టు గెస్ట్ హౌస్‌లో మిగతా 2లో ▶



శ్రీవారి టికెట్లు ఆన్‌లైన్‌లోకి వచ్చేశాయి

56,593 ఆర్జితసేవా టికెట్లు విడుదల



తిరుమల : శ్రీవారి ఆర్జిత సేవలకు సంబంధించిన 2018 మార్చి నెల కోటాలో మొత్తం 56,593 టికెట్లను విడుదల చేశారు. ఉదయం 10 గంటల నుండి ఆన్ లైన్ లో అందుబాటులో ఉంటాయని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. ఎలక్ట్రానిక్ లాటరీ విధానం వారం నుంచి నాలుగు రోజులకు తగ్గించారు. సేవా టిక్కెట్ల బుకింగ్ ను 4 రోజుల మిగతా 2లో ▶

ఉపముఖ్యమంత్రి చినరాజప్ప కాన్వాయ్‌కు తప్పిన ప్రమాదం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చిన రాజప్ప వాహన శ్రేణికి తృటిలో ప్రమాదం తప్పింది. కాన్వాయ్‌లోని ఎస్కార్ట్ వాహనం విద్యుదా ఘాతంలో దగ్ధమైంది. డ్రైవర్ అప్ర మత్తంగా వ్యవహరించడంతో వాహనంలోని ఆరుగురు ఎస్కార్ట్ సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. నర్సీపట్నంలో ముఖ్య మంత్రి చంద్రబాబు పాల్గొనే జన్మభూమి-మావూరు కార్యక్రమానికి హాజరయ్యేందుకు చినరాజప్పవెళుతుండగా మాకవరపాలెం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది.

డీసీఐ ప్రైవేటీకరణ నిర్ణయం సరికాదు

ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి

ప్రజాబ్యాలెట్ నిర్వహణ



న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ)ను ప్రైవేటీకరించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై ప్రజా, రాజకీయ సంఘాలు మరోసారి భగ్గుమన్నాయి. ప్రజల సొమ్ముతో ఏర్పడిన ప్రభుత్వరంగ సంస్థ డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డిసిఐ)ను ప్రైవేటీకరించాలన్న నిర్ణయాన్ని విరమించుకోవాలని కోరుతూ అఖిలపక్ష ట్రేడ్ యూనియన్‌ల ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ప్రజాబ్యాలెట్‌ను చేపట్టారు. 200 నగరంలోని ప్రముఖ సెంటర్లు, పరిశ్రమలు, విద్యాసంస్థలు, కార్మిక, ప్రజాకూడళ్ళు వద్ద ఉదయం 8 గంటల నుంచి ప్రజాబ్యాలెట్ నిర్వహించారు. సముద్రలోతులు తవ్వడం, నౌకలు పోర్టు జెట్టీలకు సులువుగా రావటానికి, పోర్టులు విస్తరణకు మిగతా 2లో ▶

జగమే మాయ!



సీఎంగారే దీక్షకు దిగితే మనం కూడా మరుగుదొడ్డికి వెళ్లడం అవ్వదు.. త్వరగా పూర్తయ్యేలా చూడండి సార్..!

మరోసారి గీతం దగా

రిషి తండ్రిని మాయ చేస్తున్న వర్సిటీ యాజమాన్యం

చర్చలకు రమ్మనడం..వద్దనడం • ఆది నుంచి ఇదే తంతు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: గీతం విద్యార్థి రిషి కుమార్ మరణం తర్వాత కుంగిపోయిన అతని తల్లిదండ్రులకు ఎంతకీ న్యాయం దొరకట్లేదు.. గీతం యాజమాన్యం ఎత్తుగడల ముందు మోసపోవడం తప్పితే మరే ఫలితం దక్కిన దాఖలాలు లేవు. రిషి మరణం తర్వాత తమకు న్యాయం చేయాలంటూ అతని తండ్రి భాస్కర్‌తో పాటుగా వారి కుటుంబీకులు కొందరు ముందు ఆందోళనకు దిగారు. అనంతరం వర్సిటీ ప్రో వీసీ, ప్రిన్సిపల్ వచ్చి ఓ పది మందిని సంప్రదింపులు కోసం తీసుకెళ్లారు. అయితే అవి చర్చల్లా సాగలేదని, కేవలం తమను నిర్బంధించినట్టుగా అనిపించిందని రిషి తండ్రి అప్పట్లోనే



ఆరోపించారు. రిషి తండ్రి నిలదీస్తే వర్సిటీ యాజమాన్యం నోరు మెదపడం లేదు. సీసీ టీవీ ఫుటేజ్, పోస్టుమార్టం రిపోర్టు అన్నీ పరిశీలించాల్సి ఉందని చెబుతూ గత ఏడాది డిసెంబరు 27వ తేదీన వస్తే మాట్లాడుకుందామని మిగతా 2లో ▶

మొత్తానికి బెయిలొచ్చింది

రాజస్థాన్ జైలు నుంచి విడుదల కానున్న విశాఖ పోలీసులు

విశాఖక్రైం,న్యూస్‌లీడర్: దాదాపు రెండు నెలల పాటు రాజస్థాన్ జైల్లో నరకం చేసిన విశాఖ పోలీసుకు ఎట్టకేలకు బెయిల్ వచ్చింది. బెయిల్ కోసం వాళ్లు పడిశ్రీన అగచాట్లు అన్నీ ఇన్నీ కావు. విశాఖలో చోరీకి పాల్పడిన దొంగను పట్టుకోవడానికి అక్కడకు మిగతా 2లో ▶



సంచలన వార్తాపత్రిక

లీడర్ క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్


2

విశాఖపట్నం | శనివారం 6-1-2018 | Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA













అంబులెన్సు నెంబరు.. పోలీసు స్టికరుతో భూ దందా

(మొదటి పేజీ తరువాయి)

ఆ భూమిలో చొరబడ్డారు. దీనిపై రామారావు సూట్ నెంబరు 623/98తో కోర్టును ఆశ్రయించారు. దానిపై విశాఖ 3వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఇంజక్షన్ ఆర్డరు ఇచ్చారు. వాదోపవాదాల అనంతరం 2006 జులై 28వ తేదీన రామారావుకు అనుకూలంగా తీర్పు వచ్చింది. దీనిపై ఆయన అప్పీలుకు వెళ్లగా ఏఎస్ఓ 273/2006సంఖ్యతో అనుమతి లభించింది. అయితే కోర్టు తీర్పు రామారావుకు అనుకూలంగా ఉన్నప్పటికీ తాజాగా హైదరాబాద్‌కు చెందిన దామోదర రెడ్డి, తిరువీధుల సుమన్ రెడ్డితో పాటుగా దామోదరరెడ్డి బావ మరిది కొడుకు ఒకరు ఆ భూమిని తిరిగి కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే 'ఏపీ 9 డబ్ల్యు 6767' నెంబరు గల కారులో పది మంది గూండాలతో కలిసి పది రోజుల క్రితం అక్కడికి చేరుకుని ఫెన్సింగ్, సరిహద్దు రాళ్లను తొలగించారు. అంతే కాకుండా బోర్డులు పీకేశారు. కోనసీమ నుంచి తెచ్చి వేసిన మొక్కలను పీక్కేశారు. మొత్తం ధ్వంసం చేశారు.

దీనిపై రామారావు గత ఏడాది డిసెంబరు 25వ తేదీన ఆరిలోవ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసు అధికారులు సివిల్ కేసు కావడం వలన కోర్టులో తేల్చుకోవాలని సూచించారు. ఆ మేరకు రామారావు హైకోర్టును ఆశ్రయించగా కేసును విచారణ చేసి వివరాలివ్వాలని ద్వారాకా జోన్ ఏసీపీకి ఆదేశాలు అందాయి. అక్కడి పోలీసులు చేసిన విచారణలో సదరు నెంబరు అనంతపురం జిల్లాలోని ఒక అంబులెన్సు నెంబరుగా పోలీసులు గుర్తించారు. ఇకపోతే నకిలీ నెంబరు, నకిలీ పోలీసు స్టిక్కరుతో భూ దందాకు పాల్పడడం స్థానికంగా భయాందోళనలు రేకెత్తిస్తోంది. తక్షణం ఘటనకు కారకులైన వారిని శిక్షించాలనే డిమాండ్ వినిపిస్తోంది.

నకిలీ పోలిసింగ్ క్రిమినల్ చర్య కాదా ?

భూ దందాకు వెళ్లేటప్పుడు రౌడీలు వినియోగించిన కారుపై పోలీస్ అనే స్టిక్కరును వినియోగించడాన్ని ఆరిలోవ పోలీసులు క్రిమినల్ చర్యగా ఎందుకు పరిగణించలేదో అర్థం కావడం లేదు. భూ వివాదం సివిల్ మేటరే అయినా అంబులెన్సు నెంబరును కారుకు అతికించడం, కారుపై నకిలీపోలీసు స్టిక్కరు పెట్టడం రెండూ క్రిమినల్ చర్యలే అవుతాయి. రామారావు ఫిర్యాదు చేసిన రోజునే ఆరిలోవ పోలీసులు వాటిని పట్టించుకోవాల్సిన అవసరం ఉంది. కానీ వాటిని వదిలేసి సివిల్ మేటర్ అంటూ తప్పించుకోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మరోసారి గీతం దగా

(మొదటి పేజీ తరువాయి)

చెప్పి వాయిదా వేశారు.అలాగే వర్సిటీ బోర్డు మీటింగ్ పెట్టుకుని నిర్ణయిస్తే తప్ప ఏం చేయలేమని కూడా చెప్పారట. కానీ ఆ మీటింగును కూడా వాయిదా వేశారు. అప్పటికి ఇంకా తమ బోర్డు మీటింగు జరగలేదని, జనవరి 5వ తేదీన ఖచ్చితంగా కూర్చుని చర్చించి సమస్యను ఒక కొలిక్కి తీసుకొస్తామని హామీ ఇచ్చింది యాజమాన్యం.కానీ చిట్ట చివరకు మళ్లీ భాస్కర్ గీతం మాటల ముందు మోసపోవాల్సిన పరిస్థితి నెలకొంది. శుక్రవారం అక్కడకు వచ్చేందుకు గాను గురువారం ఆయన గీతం యాజమాన్యానికి ఫోన్ చేశారు. అయితే అప్పుడు కూడా పాత సమాధానమే ఎదురైంది. తమ బోర్డు మీటింగు ఇంత వరకు పెట్టుకోవడానికి వీలు కుదరలేదని చెప్పారట. జనవరి మాసాంతంలో వస్తే మాట్లాడతామని చెప్పడంతో భాస్కర్ చేసేది లేక మిన్న కుండిపోయారు. ఘటన జరిగిన సమయంలో విషయాన్ని తెలంగాణ విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లగా అప్పట్లో ఏపీ విద్యాశాఖ మంత్రి గంటాతో మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు. బహుశా ఆయన గంటాతో కూడా మాట్లాడే ఉండవచ్చు. కానీ గంటా నుంచి ఈ విషయంపై ఎలాంటి స్పందన కనిపించలేదు. అయితే భాస్కర్ మాత్రం తాను ఈ చర్చల విషయంలో విసిగిపోయానని చెబుతున్నారు. ఇదే ఆఖరి ఛాన్స్ అంటున్నారు. ఈ నెలాఖరులోగా న్యాయం జరగకపోతే కోర్టును లేదా మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయిస్తానని చెబుతున్నారు.

డీసీఐ ప్రైవేటీకరణ నిర్ణయం సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

ఎంతగానో కృషిచేస్తూ.. ఇండియన్ నేవిగేషన్ అవసరాలను సమర్థవంతంగా తీరుస్తున్న డీసీఐను ప్రైవేట్ పరం చేయవద్దంటూ ప్రజాబ్యాలెట్‌ను నిర్వహించారు. లాభాల బాటలో పయనిస్తున్న డీసీఐని ప్రైవేటీకరించవద్దంటూ గత 38 రోజులుగా ఉద్యోగుల చేస్తున్న దీక్షకు మద్దతు పలికారు. మద్దిలపాలెం కూడలి, సీహార్స్ జంక్షన్, జగదాంబ కూడలి, ఎల్ఐసీ బిల్డింగ్ కూడలితో పాటు రద్దీ ప్రాంతాల్లో ప్రజాబ్యాలెట్ నిర్వహించారు. నగరంలోని పలు చోట్ల నిర్వహించిన ప్రజాబ్యాలెట్ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, సీపీఎం నాయకులు, అఖిల పక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ ఫెడరేషన్ల నాయకులు పాల్గొని, మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖలో కేంద్ర కార్యాలయంగా 1976లో డీసీఐను రూ. 28 కోట్లతో ప్రారంభించారన్నారు. అప్పటినుంచి లాభాల బాటలో పయనిస్తూ దేశంలోని పోర్టుల అభివృద్ధికి డీసీఐ తోడ్పడిందన్నారు. అయితే డీసీఐ నూరు శాతం వాటాలను ప్రైవేటుకు అప్పగించాలని బీజేపీ ప్రభుత్వం నవంబర్‌లో నిర్ణయించిందన్నారు. డీసీఐ ఆస్తులకు విలువ కట్టడానికి ఒక కమిటీని నియమించిందని తెలిపారు. ఈ కంపెనీ ఆస్తులను చవకగా అమ్మడానికి రంగం సిద్ధం చేసిందన్నారు. ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని కోరుతూ ఉద్యోగులు, కార్మిక సంఘాలు గత 39 రోజులుగా దీక్షలు చేపడుతున్నారని తెలిపారు. అయినా ఇంతవరకు ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. డీసీఐని ప్రైవేటీకరించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ డీసీఐ ఉద్యోగులు, అఖిలపక్ష కార్మిక సంఘాలు, ఉద్యోగ ఫెడరేషన్ల ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణకు ప్రజాబ్యాలెట్ చేపట్టడం జరిగిందన్నారు. ఈ నెల 6వ తేదీన సీహార్స్ జంక్షన్ దీక్షా శిబిరం వద్ద ఓట్ల లెక్కింపు జరిపి, బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. నగరంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన ప్రజాబ్యాలెట్ కార్యక్రమంలో వైకాపా నాయకులు మళ్ల విజయప్రసాద్, కోలా గురువులు, పసుపులేటి ఉషాకిరణ్, నసవల చంద్రమౌళి, జాన్‌వెస్లీ, సీపీఎం నాయకులు లోకనాథం, ఆర్.కె.ఎస్.వి.కుమార్, ఎం.జగ్గనాయుడు, పద్మనాభరాజు, డీసీఐ ఉద్యోగ సంఘ నాయకులు వెంకటరావు, నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆకాశమే హద్దుగా విద్యార్థులకు సహకరిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైతే విదేశాలలో సైతం ఉన్నత విద్యను అభ్యసించడానికి ఇప్పటికే ప్రభుత్వం అనేక మంది విద్యార్థులకు సహకారం అందించిందని, ఇలాంటి విద్యార్థులు విదేశాలలో చదువుకుంటున్నారని తెలిపారు. శుక్రవారం విశాఖజిల్లా సర్వీపట్నం మండలం ధర్మసాగరం గ్రామంలో సీఎం చంద్రబాబునాయుడు పాల్గొన్నారు.

ధర్మసాగరం గ్రామాన్ని మంత్రి అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి దత్తత తీసుకున్నారు. ఈ గ్రామానికి ఇప్పటికే స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి చేతులమీదుగా అవార్డులు వచ్చాయి. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, పేద విద్యార్థులు ఉన్న చదువులు చదవడానికి ప్రభుత్వమే ఆర్థిక సహాయం ఇస్తుందని చెప్పారు. తెలివితేటలు ఉన్న పేద విద్యార్థులు ఆకాశమే హద్దుగా ఎంతవరకు చదివినా అంతవరకు ప్రభుత్వమే సహకరిస్తుందని చెప్పారు. పాయకరావుపేట ఎమ్మెల్యే అనిత, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ సృజన, జిల్లాకు చెందిన అధికారులు, ఎమ్మెల్సీలు ఎంవీవీఎస్ మూర్తి, పప్పల చలపతిరావు పాల్గొన్నారు.

దళారులకు రాచమార్గం వెలగపూడి సచివాలయం

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లకుండానే ఇలా వెళ్లి అలా వచ్చేయొచ్చని ఆశ పడ్డారు. వెలగపూడిలో సచివాలయం ఏర్పాటుచేశాక సీన్ మారిపోయింది. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు మధ్య దళారీ వ్యవస్థ అగాధంలా మారింది. చిన్నచిన్న పనులు కూడా దళారీల వల్లనే అవుతుంది. ఎక్కడెక్కడ నుంచే దళారీలు వస్తున్నారు. సచివాలయం పనులు మొదలైనప్పటి నుంచి అక్కడే ఉంటూ అందరినీ పలకరిస్తూ హడావిడి చేస్తున్నారు. మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు మాత్రమే విజిటర్స్‌ను సచివాలయంలోకి పంపుతారు. అది కూడా ఒకరూ లేక ఇద్దరికి మాత్రమే అనుమతి. గుంపులు, గుంపులుగా వచ్చే వారికి సాధారణంగా అనుమతి ఉండదు. మంత్రి, ఇతర ప్రజాప్రతినిధుల సిఫార్సు ఉంటేనే లోపలికి పంపుతారు. దొరికిన తక్కువ సమయంలో తమ నేతలను, అధికారులను కలిసి తమ సమస్యలను విన్నవించుకునే సమయం ఉండడంలేదు. దీంతో దళారులు రంగంలోకి దిగుతున్నారు. సచివాలయంలోని సీఎం చాంబర్‌తో సహా ఐదు బ్లాక్‌లో అందరూ తెలిసినవారు ఉన్నారంటూ ఏ పనైనా చిటికెలో అయిపోతుందంటూ నమ్మబలుకుతూ ప్రజలను నమ్మిస్తున్నారు. కమిషన్ పద్ధతిలో పనులు చేయించే పద్ధతిని మొదలుపెట్టారు. తరచూ సచివాలయంలో తిరిగే వారికి, వారిని వీరిని చూసి నమస్కారాలు పెట్టడం చూసిన ప్రజలు నమ్మకతప్పడం లేదు. ఎంతో కొంత ఇస్తామంటూ పనులు ఆ దళారీలకే అప్పజెప్పుతున్నారు. ఈ ఇవన్నీ ఎక్కువగా సచివాలయం క్యాంటీన్‌లో జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఉదయం 10 గంటల వరకు, మధ్యాహ్నం 1 గంట 2 వరకు క్యాంటీన్ కిటకిటలాడుతుంటుంది. మిగిలిన సమయంలో చక్కగా కూర్చుని గంటల తరబడి మాట్లాడుకునేందుకు వీలుగా ఉంటుంది. దీంతో వారికి ఇదే చక్కని స్థావరమయింది.

గుర్తింపు కార్డు తనిఖీ లేకపోవడమే.!

సచివాలయంలో గుర్తింపు కార్డు తనిఖీ వ్యవస్థ ఎక్కడా లేదు. చాంబర్‌లోకి వెళ్లేటప్పుడు భద్రతా తనిఖీలు మాత్రమే చేస్తారు. ఇది అక్కడా ఇక్కడా అయితే ఫర్లేదు. సీఎం చాంబర్ ఉన్న మొదటి బ్లాక్‌లో కూడా ఇదే తీరు. సీఎం చాంబర్‌లో ఐ,పీఆర్ కమిషనర్ కార్యాలయం కూడా ఉంది. ఐ,పీఆర్ ఉద్యోగులు తరచూ కమిషనర్‌ను కలిసేందుకు వస్తుంటారు. ఈ విషయాన్ని గమనించిన కొంతమంది దళారులు ఐ,పీఆర్ సిబ్బంది అంటూ అడిగిన సెక్యూరిటీ సిబ్బందికి సీరియస్‌గా చెబుతూ హడావిడిగా లోపలికి వెళ్లిపోతారు. సాక్ష్యాత్తూ సీఎం ఉంటే మొదటి బ్లాక్ లోపలికి సునాయసంగా వెళ్లిపోతూ అక్కడి అధికారులను కలుస్తున్నారు. ఐడీ కార్డు చూపించే సంస్కృతి, అడిగే అలవాటు లేకపోవడమే ప్రధాన కారణం. ముఖ్యమంత్రి ఉండే కార్యాలయ ప్రాంగణంలో ఇటువంటి వెసులుబాటు మధ్యవర్తులకు రాచమార్గమయింది. ఖరీదైన దుస్తులలో, వేళ్లకు ఉంగరాలతో తిరిగే ఈ దళారులను ఆపడం ఎందుకులే అనుకుని పోలీసులు, ఇతర భద్రత అధికారులు మిన్నకుండిపోతున్నారు.ఐడీ కార్డులు అందరూ చూపించాలనే నిబంధన వస్తేనే ఇటువంటి వ్యక్తుల చొరబాటుకు అడ్డుకట్ట పడే వీలుంటుంది.

మాట్లాడితే తొక్క తీస్తా!

(మొదటి పేజీ తరువాయి)

బన చేశారు. గత పది రోజులుగా డిమాండ్ల సాధన కోసం దీక్షలు చేస్తున్న మత్స్యకారులు ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలు విన్నవించుకుందామనుకున్నారు. మంత్రి గంటా, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మత్స్యకారులను వెంటబెట్టుకుని గెస్ట్‌హౌస్‌కు వెళ్లారు. కింద మత్స్యకారులు వేచి ఉండగా గంటా, వాసుపల్లిపై అంతస్తుకు వెళ్లారు.అప్పటికే విషయం మొత్తం తెలుసుకున్న చంద్రబాబు వెనకా ముందు ఆలోచించకుండా ఎమ్మెల్యే వాసుపల్లిని చెడామడా తిట్టేశారట. తర్వాత చంద్రబాబుకు కిందకు వచ్చినా ఇంకేమి తిడతాడోననే భయంతో గంటా, వాసుపల్లి సహా ఎమ్మెల్యేలెవరూ ఆయన వెంటన రాలేదు. మత్స్యకారులు తమ సమస్యను వివరించేలోపుగానే ముఖ్యమంత్రి తిట్ల పురాణం అందుకున్నారు. తాము శాంతి యుత ఆందోళలే కదా చేస్తున్నాం అని జాలర్లు చెబుతున్నా పట్టించుకోలేదు. పైగా ఉద్యమానికి దిగినందుకు గాను ఒక్క డిమాండ్‌ను కూడా పరిష్కరించనని తెగేసి చెప్పేయడంతో అంతా అవాక్కయ్యారు. బాధ్యత గల ముఖ్యమంత్రిగా చేద్దాం..చూద్దాం అని చెప్పాల్సింది పోయి అసలు ఏమీ చెయ్యనని చెప్పడాన్ని ఎలా అర్థం చేసుకోవాలో తెలియడం లేదని మత్స్యకారులు వాపోతున్నారు. పైగా చాలా తీవ్రమైన పదజాలంతో "తొక్క తీస్తా" అని హెచ్చరించడం పట్ల జాలర్లు మనసు నొచ్చుకున్నారు. తాము ఇన్నాళ్లు టీడీపీకి అండగా నిలబడి ఓట్లేసి గెలిపిస్తుంటే ఇదేనా చంద్రబాబు మాకిచ్చే బహుమతి అంటూ కళ్లు చెమర్చుకున్నారు. మత్స్యకారుల విషయంలో ముఖ్యమంత్రి దురుసు ప్రవర్తన పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కనీసం వినతిపత్రం కూడా తీసుకోకుండా తిట్టి పంపించేయడం పట్ల నిరసనలు ఉత్పన్నమవుతున్నాయి. ఏదేమైనా చంద్రబాబు ఈ విపరీతి వైఖరి పట్ల సర్వత్రా చర్చ జరుగుతోంది. వైసీపీ నాయకురాలు గరికిన గౌరీ, మాజీ కార్పొరేటర్ మత్స్యకార నాయకులు బుద్దా నీలకంఠం, కోస్తా మత్స్యకార సంక్షేమ సంఘం కంటుముచ్చు తాతారావు, మత్స్యకార సాధన సమితి కొ ఆర్డినేటర్ మూగి శ్రీరామమూర్తి, ఉప కొ ఆర్డినేటర్ టి. శంకర్, తెప్పల శాంతరావు, ఏపీ మెకనైజిడ్ బోర్డు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పిసీ అప్పారావు, కులపెద్ద జాలాది, నక్క మురళీ, తీరప్రాంత మత్స్యకార సెల్ అధ్యక్షుడు పైడిపిల్లి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మొత్తానికి బెయిలొచ్చింది

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లిన నార్త్ సబ్ డివిజన్ సీఐ ఆర్‌వీఆర్‌కే చౌదరి, మహరాణిపేట క్రైమ్ ఎస్ఐ గోపాలరావు, పరవాడ క్రైమ్ ఎస్ఐ షరీఫ్, వన్‌టౌన్ క్రైమ్ కానిస్టేబుల్ హరిప్రసాద్‌ల బృందం గత ఏడాది నవంబర్ 6వ తేదీన అక్కడి ఏసీబీకి పట్టుబడింది.నగర పోలీసు కమిషనర్ టి. యోగానంద్ ఆదేశాల మేరకు డీసీపీ షెమూషీ బాజ్‌పయి, సీఐ పైడప్ప నాయుడు, సిబ్బంది వెళ్లి కొద్ది రోజులు వుండి వచ్చేశారు. తప్పితే బెయిల్ మంజూరు కాలేదు. ఏసీబీ కోర్టు బెయిల్‌ను తిరస్కరించిన తర్వాత ఏపీ పోలీసు ఉన్నతాధికారులు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలోనే న్యాయవాది అవసరమైనందున అతని ఫీజుకు డబ్బులు చెల్లించాల్సి వచ్చింది. అందుకు గాను సానుభూతి దృక్పదంతో పోలీసు శాఖలో గల సిబ్బంది నుంచి రూ.2.50 లక్షలు ఫండ్స్ సేకరించి ఒక లాయర్‌ను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కూడా ఎన్ని సార్లు బెయిల్ కోసం ప్రయత్నించినా ప్రతిసారి వాయిదాలు పడడం తప్పితే బెయిల్ మాత్రం మంజూరు కాలేదు. దాంతో పోలీసు కుటుంబాలు ఆవేదనలో కూరుకుపోయాయి. ఎట్టకేలకు రాజస్థాన్ కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఇప్పుడు వారికి ఊరట లభించింది. శుక్రవారం బెయిల్ మంజూరైంది గనుక అధికారిక ప్రక్రియలన్నీ పూర్తయి శనివారం ఉదయం వారు అక్కడి జైలు నుంచి విడుదలయ్యే అవకాశం ఉంది.

శ్రీవారి టికెట్లు ఆన్‌లైన్‌లోకి వచ్చేశాయి

(మొదటి పేజీ తరువాయి)

సమయానికి తగ్గినట్టు టీటీడీ నిర్ణయం తీసుకుంది. ఎలక్ట్రానిక్ లాటరీ విధానం కింద 10,658 సేవా టికెట్లు విడుదలయ్యాయి. ఇందులో సుప్రభాతం 7,878, తోమాల అర్చన 240, అష్టదళపాద పద్మారాధన 240, నిజపాద దర్శనం 2300 టికెట్లు ఉన్నాయని ప్రకటించారు.

సంక్రాంతి పండుగలా జన్మభూమి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: మంచి సంక్రాంతి పండుగలా జన్మభూమి కార్యక్రమం జరుగుతోందని విశాఖ పోర్ట్‌ట్రస్ట్ ఛైర్మన్ ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. నగరంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమన్నారు. ఆరోగ్యం, విద్య పరంగా పోర్టుట్రస్ట్ తరుపున స్థానిక ప్రజలకు సాయం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

భారత్ ఆర్థికవృద్ధిలో ఐటీ కీలకపాత్ర


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఉక్కు సీఎండీ పి. మధుసూదన్ తదితరులు

స్టీల్‌ప్లాంట్ సీఎండీ మధుసూదన్

విశాఖసిటీ,న్యూస్‌లీడర్:
అభివృద్ధి చెందుతున్న భారతదేశ ఆర్థికవృద్ధిలో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ కీలకమైనదని స్టీల్‌ప్లాంట్ సీఎండీ పి.మధుసూదన్ తెలిపారు. శుక్రవారం స్థానిక హెటల్లో కంప్యూటర్ సైన్స్‌ఆఫ్‌ఇండియా విశాఖచాప్టర్, విశాఖస్టీల్ ప్లాంట్ సంయుక్త ఆధ్వర్యంలో ఇంపేక్ట్ 2018 జాతీయ సదస్సు నిర్వహించారు. భవిష్యత్తులో ఐటీ, డిజిటైలేజేషన్ ప్రపంచ వ్యాప్తంగా వాటి అవసరం, పోటీ ప్రపంచంలో భారత దేశం పాత్ర, యువతకు సలహాలు సూచనలు, వ్యాపార అభివృద్ధిలో ఐటీపాత్ర తదితర వివిధ అంశాలపై సదస్సులో వక్తలు ప్రసంగించారు. రెండురోజుల పాటు జరగుతున్న ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మాట్లాడుతూ భారతదేశ జీడీపీ వృద్ధిరేటు 8శాతం ఐటీ ద్వారానే వచ్చిందన్నారు. ప్రత్యక్షంగా నాలుగు మిలియన్లు, పరోక్షంగా 10లక్షల ప్రజలు ఐటీ ద్వారా ఉపాధి పొందుతున్నారన్నారు. ప్రపంచంతో భారత్ అన్నిరంగాలలో పోటీపడదానికి ఐటీ ముఖ్యభూమిక పోషిస్తోందన్నారు. హెల్త్, పవర్, సెక్యూరిటీ, ఆర్థిక, విద్య ఇలా ప్రతివ్యవస్థలో కంప్యూటర్ ప్రధానఅవసరంగా వుందన్నారు. భారత కంప్యూటరీ రంగ అభివృద్ధికి సహాయపడుతున్న కంప్యూటర్‌సైన్స్ ఆఫ్‌ఇండియాను అభినందిస్తున్నాన్నారు. డిజిటలైజేషన్, ఐటీ విశాఖలో అభివృద్ధికి అనేక కంపెనీలు వస్తున్నాయని సీఎస్‌ఐ విశాఖచాప్టర్ ఇలాంటి సదస్సులు, అవగాహన కార్యక్రమాలు చేసి విద్యార్థులకు సహకరించడం అభినందనీయమన్నారు. ఐఓటీ, మిషన్‌లెర్నింగ్, ప్రెడిక్టివ్‌ఎనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అండ్ అదర్ కంప్యూటింగ్‌ట్రెండ్స్ తదితర అన్నిఅంశాలపై అవగాహనకు ప్రధానవేదికైన ఈసదస్సును ప్రతిఒక్కరూ వినియోగించు కోవాలన్నారు. మరోముఖ్య అతిథి మీటీసీనియర్ డైరెక్టర్ భారతప్రభుత్వం డాక్టర్ బీకే మూర్తి మాట్లాడుతూ వైద్యంతోచేయలేని దాన్ని కూడా సంకేతికపరిజ్ఞానంతో సాధించేంతగా ఐటీ అభివృద్ధి చెందిందన్నారు. 15 సంవత్సరాల క్రితం చాలా కంపెనీలు చాలా నెట్‌వర్లను వారివారి వ్యక్తిగతంగా కస్టమర్‌కి అమ్మే రోజులం దేవని ఇప్పుడు మొత్తం ఒక ప్యాకేజీగా అమ్మాల్సిందేనని స్పష్టంచేశారు. 40సంవత్సరాల లోపు వయసున్న 65 శాతం మంది ప్రజలు ఐటీ రంగంపై ఆధారపడివున్నారన్నారు. 2022 నాటికి 50 బిలియన్లు ఐఓటీ డివైసెస్ వాడుకలో వుంటాయన్నారు. భవిష్యత్తులో వ్యవసాయం, వైద్యం, మిలటరీ, స్పోర్ట్సు, ఇలా ప్రతిరంగంలోనూ రోబోల వాడకం పెరుగుతుందన్నారు. ఈ అవగాహన సదస్సులో ఐఓటీ, బ్లాక్‌చైన్‌టెక్నాలజీస్, బిగ్‌డేటాఎనాలటిక్స్, సైబర్‌సెక్యూరిటీస్, మిషన్‌లెర్నింగ్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి వాటిపై ప్రసంగించి యువతకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. డిజిటల్ ఇండియా ఆర్థికవ్యవస్తను ఖచ్చితంగా ప్రపంచంలో ఉన్నతస్థాయిలో నిలబెడుతుందన్నారు. కొత్త ఆలోచనలు, వ్యూహాలు పంచుకోవడానికి వేదికను ఏర్పాటు చేసిన సిఎస్‌ఐ విశాఖ చాప్టర్ ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిఎస్‌ఐ విశాఖ చాప్టర్ చైర్మన్ ప్రబీర్ రాయ్‌చౌదరి, కన్వీనర్ అనింద్యపాల్, వైస్‌చైర్మన్ ఆర్.నాగార్జున, గార్డనర్ ఇండియామేనేజింగ్ వైస్‌ప్రెసిడెంట్ జి.రామమూర్తి అధిక సంఖ్యలో విద్యార్థులు, ఐటీ మేధావులు, ప్రొఫెసర్లు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మత్స్యకారలుపై సీఎం ఆగ్రహం

అమలు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం
మత్యకార నాయకులు హెచ్చరిక


దీక్షలో మత్స్యకార నాయకులు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్:
నిత్యం ప్రాణాలతో పోరాడుతూ సముద్ర సంపదపై ఆదారపడి వున్న మత్స్యకారులను ఇచ్చిన హామీపై సానుకూలంగా స్పందించకుండా చిర్రుబుర్రులాడటంపై మత్స్యకార నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యకార ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో మాజీ కార్పోరేటర్ అధ్యక్షతన మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలని కోరుతూ జీవీఎంసీ గాంధీ విగ్రహం దరి చేపట్టిన రిలేనిరహార దీక్షలు శుక్రవారం 10వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా విశాఖలో వున్న సీఎంను మత్స్యకారుల నాయకులు తమ డిమాండ్‌ను పరిష్కరించాలని కోరారు. ఒక్కసారిగా ముఖ్యమంత్రి చంద్రబాబు వారిపై తోలతీస్తా..., తొక్కాతీస్తా రోడ్డుపైకి వస్తారి ఖబ్డార్ అంటూ విరుచుకుపడటంతో మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్ పరిష్కరించమంటే ఇలా ప్రవర్తించడం ప్రజాస్వామ్యంలో దారుణమని నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార ఎస్టీ సాధన సమితి నాయకులు గంటా పాపారావు, మాజీ మేయర్ పులుసు జనార్ధన్‌రెడ్డి, కో ఆర్డినేటర్ మూగి శ్రీరామమూర్తి, బి.కొండబాబు, డి. రామకృష్ణ, మూగి సూర్యనారాయణ, మూగి రాముడు, తిరుపతి నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.


25రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎస్టీలో చేర్చాలని కోరుతూ నిరసన తెలుపుతున్నామన్నారు. విశాఖలో 10రోజులుగా రిలేనిరహార దీక్ష చేస్తున్నాం. అయితే ఇటీవల మంత్రి, ఎమ్మెల్యే సంఘీభావం తెలిపారు. తమకిచ్చిన హామీను సంక్రాంతి కానుకుగా ప్రకటిస్తారని వెయ్యి కళ్ళతో శుక్రవారం విశాఖలో సీఎం చంద్రబాబును కలవగానే కులపెద్దలు, తదితరులు ఒక్కసారిగా తొక్కతీస్తా తాటతీస్తా రోడ్లపైకి వస్తారా అని చుర్రుబుర్రులు ఆడటం దారుణం. ఇచ్చిన హామీ స్పష్టమైన ప్రకటన చేయకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తాం.
-మత్స్యకార నాయకులు, మాజీ కార్పొరేటర్ బుద్దా నీలకంఠం


గౌరవప్రదమైన రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో వుండి ఇచ్చిన హామీని నేర వేర్చాలని పదిరోజులుగా విశాఖలో రిలేనిరహార దీక్ష చేస్తున్న మత్స్యకారులపై తోలతీస్తానని భయ భ్రాంతులకు గురిచేయండ ఆశ్చర్యం. దీనిని హీనమైన చర్యగా భావిస్తున్నాం. ఓటు బ్యాంకులగానే మత్స్యకారులను చూస్తున్నారే తప్పా మనుషులుగా చూడటంలేదని ఈ తిట్లపురాణంతో మరోసారి రుజువుచేశారు. ఇచ్చిన హామీను నేరవేర్చకపోతే మత్యకారులే రానున్న ఎన్నికల్లో మీతొక్క తీస్తారు.
-గణిక గౌరి వైసీపీ నాయకురాలు


ఎస్టీల్లో చేర్చాలని శాంతి యుతంగా నిరసనలు తెలుపుతున్నాం. మ్యానిఫెస్టోలో మత్స్యకారులను ఎస్టీలో చేర్చుతామని హామి ఇచ్చి దాదాపు నాలుగేళ్ళు గడుస్తుంది. బోయవాల్మికిలను ఎస్టీల్లో చేర్చి అమాయకులైన మత్స్యకారులను విస్మరిందారు. దీనిపై ప్రభుత్వానికి తమ గోడును నిరసన ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వినిపించాం. నేడు విశాఖలో చంద్రబాబును కలిస్తే హామీపై సానుకూలంగా స్పందించకపోగా దారుణంగా ఖబ్డార్ అంటూ తమపై విరుచుకుపడటం సమంజసం కాదు. ఇప్పటికైనా ఇచ్చిన హామీను నేరవేర్చకపోతే ఉద్యమిస్తాం.
-కంటుముచ్చు తాతారావు

గిరిజన బాలికకు వైసీపీ ఆర్థిక సాయం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
పీఎస్‌ఈజెడ్‌లో అత్యాచారానికి గురై కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న గిరిజన బాలికను వైకాపా విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు తైనాల విజయ్‌కుమార్, నగర అధ్యక్షుడు మళ్ళా విజయ్‌ప్రసాద్, పార్టీ నాయకులు శుక్రవారం పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. బాలికకు తక్షణ అవసరాల నిమిత్తం వైకాపా రాష్ట్ర సీఈసీ సభ్యులు, గిరిజన నాయకులు కంపా హానోక్ సమకూర్చిన పది వేల రూపాయలను మళ్ళా విజయ్‌ప్రసాద్, తైనాల విజయ్‌కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన బాలికకు చట్ట ప్రకారం సహాయం అందించేవరకు, ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేవరకు వైకాపా తోడుగా ఉంటుందని తెలిపారు. వారికి ఎటువంటి అన్యాయం జరిగినా సహించమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త కోలా గురువులు, నాయకులు తిప్పల నాగిరెడ్డి, వంశీకృష్ణ శ్రీనివాస్, సత్తి రామకృష్ణారెడ్డి, పసుపులేటి ఉషాకిరణ్, పక్కి దివాకర్, రవిరెడ్డి, జాన్‌వెస్లీ, బోను శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


బాలికకు ఆర్థిక సాయం చేస్తున్న మళ్ళ, తదితరులు

వచ్చే నెల 16 నుంచి
కరాటే ఛాంపియన్‌షిప్


కరాటే ఛాంపియన్‌షిప్ పోస్టర్‌ను ఆవిష్కరింస్తున్న దృశ్యం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
విశాఖ బుదోకాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 16వ ఆలిండియా బుదోకాన్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ సుమన్ కప్-2018ను ఫిబ్రవరి 16 నుంచి 18వ తేదీ వరకు నగరంలోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ బొడ్డేపల్లి రఘు తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కరాటే ఛాంపియన్‌షిప్‌కి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే పోటీలను ప్రముఖ సినీనటుడు, బీజేఐ చైర్మన్ సుమన్ ప్రారంభిస్తారన్నారు. ఈ పోటీల్లో దేశంలోని 18 రాష్ట్రాలకు చెందిన సుమారు వెయ్యిమంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. కాటా, కుమిటీ, టీం కాటా, టీం కుమిటీ విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. 5 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని చెప్పారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులందరికీ వసతి సదుపాయాన్ని కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.కె.కనస్ట్రక్షన్స్ ఎండీ శివరామకృష్ణ, పి.వనజ, టోర్నీ డీప్ ఆర్గనైజర్ ఎస్.పి.ఎం.డి.నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.చిన్నారావు, కో-ఆర్డినేటర్ యు.నూకరాజు, ఎం.సుందరం, తదితరులు పాల్గొన్నారు.

మ్యాక్స్ ఫ్యాషన్ షోరూం ప్రారంభం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
నగరంలోని మ్యాక్స్ ఫ్యాషన్ మూడవ షోరూం ప్రారంభించింది. వీఐపీ రోడ్‌లోని సువిశాలమైన ప్రాంగణంలో మాక్స్ ఫ్యాషన్ మూడవ షోరూం శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సంస్థ ఏవీపీ వివేక్ శర్మ మాట్లాడుతూ నగరంలో మూడవ షోరూం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో మరిన్ని మ్యాక్స్ స్టోర్‌లు ప్రారంభిస్తామని చెప్పారు. ప్రస్తుతం మ్యాక్స్ 80 నగరాల్లో 200కి పైగా స్టోర్స్ కలిగి వుందన్నారు. తమ ఖాతాదారులకు అంతర్జాతీయ అనుభూతిని కలిగించే విధంగా పెద్దల నుంచి పిల్లల వరకు దుస్తులు, పాదరక్షలు అన్నీ ఒకే చోట లభిస్తాయన్నారు. తమ కలెక్షన్‌లు అన్నీ ఆధునిక పోకడలకు అనువుగా, నగర ప్రాంతాల వారికి ఆకర్షనీయంగా, ఖాతాదారుల హుందాతనాన్ని ఇనుమడింప చేసే విధంగా వుంటాయన్నారు. శీతాకాలం కలెక్షన్‌లు కూడా మాక్స్‌లో అందుబాటులో వున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ అశ్విన్‌కుమార్ పాల్గొన్నారు.



ఫ్యాషన్ షో ప్రారంభిస్తున్న దృశ్యం

ఆధార్ నమోదుకు
ఏపీజీవీబీ శిక్షణా తరగతులు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్:
కేంద్రప్రభుత్వం సూచనలు మేరకు ఆధార్ నమోదు ప్రక్రియపై బ్యాంకు సిబ్బంది శిక్షణ తరగతుల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ గ్రామీణావికాస్ బ్యాంకు జనరల్ మేనేజర్ కె.రవికిరణ్ తెలిపారు. నగరంలో స్థానిక హోటల్‌లో శిక్షణ తరగతుల ప్రారంభానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వివరాలు వెల్లడించారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ ఆదేశాలు ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో వున్న తమ బ్యాంకు 70 సెంటర్లులో నూతన ఆధార్ నమోదు, సవరణ, వంటి కార్యక్రమాలు ప్రజలుకు అందించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. త్వరలో ఆధార్ నమోదు సేవలు అందించేందుకు సన్నద్ధమవుతున్నా మని వెల్లడించారు. యుఐడిఏఐ ద్వారా శిక్షణ అందిస్తున్నామన్నారు. బ్యాంకుఖాతాలతో ఆధార్ అనుసంధానం మార్చి 31లోగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుఐడిఏఐ ప్రతినిధి బాస్కర్, చీఫ్ మేనేజర్ బసవంత్ రెడ్డి, మేనేజర్ బి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న మేనేజర్ రవికిరణ్

మన విజ్ఞానం.. మన దేశానికే ఉపయోగపడాలి


జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవ్‌ను ప్రారంభిస్తున్న వల్లీకుమారి

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
భారతదేశంలోని విద్యార్థిని, విద్యార్థులు తమ పరిజ్ఞానాన్ని విదేశీ పాలుకాకుండా చూసుకోవాలని, దేశీయ పరిజ్ఞానాన్ని మన దేశానికే పరిమితం చేయాలని ఏపీ ఇన్నోవేటివ్ టెక్నాలజీ సీఈవో, ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ వైస్ ఛైర్‌పర్సన్ ప్రొఫెసర్ వి.వల్లీకుమారి అన్నారు. శుక్రవారం స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ కళాశాల ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రెండు రోజుల డైట్ ఉత్సవ్ శుక్రవారం నుంచి ప్రారంభమైంది. దీనిలో భాగంగా జరిగిన సమావేశంలో డాక్టర్ వి.వల్లీకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం మనదేశంలో యువత శాతం ఎక్కువగా ఉందని, వారు తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని తమకు తామే పరిశ్రమలను స్థాపించి విదేశాలకు వలస పోకుండా వేరొకరికి ఉద్యోగ అవకాశాలను కల్పించి భారతదేశ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. మనది వ్యవసాయ ఆధారిత దేశమని, రైతులకు కావలసిన టెక్నాలజీని అందించి మనదేశ ఆర్థిక పురోగతికి యువత తమ వంతు కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీ వైస్ ఛాన్సిలర్ (ఇన్‌ఛార్జి) ప్రొఫెసర్ కె.కేశవరావు మాట్లాడుతూ తాను హైవేపై వెళ్తూ డైట్ కళాశాలను చాలాసార్లు చూశానని, కాని ఎప్పుడూ డైట్ కళాశాలకు రాలేదని, ఈ ఉత్సవ్ ద్వారా తనకు అవకాశం కల్పించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ కళాశాల 11 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలుపుతూ కల్చరల్ ఈవెంట్స్, స్పోర్ట్స్ తదితర అంశాలలో గెలుపొందిన, పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులను అభినందిస్తూ కళాశాల ప్రస్థానం శారదా ఎడ్యుకేషనల్ ట్రస్టు నుంచి ప్రారంభమైందన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో క్యామ్ మొబైల్ సాఫ్ట్‌వేర్ ప్రారంభించారు. ఈ సాఫ్ట్‌వేర్ కళాశాల డిజిటలైజేషన్ అవుతుందని, దీని ద్వారా స్టూడెంట్, సిబ్బంది, తల్లిదండ్రులు లబ్ధిపొందుతారని చెప్పారు. విద్యార్థిని విద్యార్థులకు కల్చరల్ ప్రొగ్రామ్‌లు నిర్వహించారు. కార్యక్రమంలో కాలేజీ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అమరేంద్ర, డిపార్టుమెంట్ హెచ్‌వోడీ, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


7న శివశంకర్ స్మారక ఉపన్యాసం



దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్:
దివంగత కేంద్రన్యాయశాఖ మంత్రి, కాంగ్రెస్ నాయకులు పీ శివశంకర్ స్మారక ఉపన్యాస కార్యక్రమం ఈనెల 7న ఆదివారం 10.30గంటలకు వుడా చిల్డ్రన్ థియేటర్‌లో నిర్వహిస్తున్నట్లు శివశంకర్ మెమోరియల్ కమిటీ ఆర్గనైజింగ్ కన్వీనర్ బొలిశెట్టి సత్య నారాయణ తెలియజేశారు. నగరంలో శుక్రవారం స్థానిక హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. న్యాయశాఖామంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో పనిచేసిన శివశంకర్ దేశన్యాయ వ్యవస్థలో అనేక సంస్కరణలు చేశారన్నారు. సాధారణ వ్యక్తిస్థాయి నుంచి కష్టపడి చదువుకొని ఉన్నతస్థాయికి ఎదిగారని ఆయన జీవితం యువతకు స్ఫూర్తిగా నిలిచేవిధంగా "రాజ్యాంగ రక్షణ- ప్రజాస్వామ్య పరిరక్షణ" అనే అంశంపై స్మారక ఉపన్యాసాన్ని పూర్వ రాజ్యసభ సభ్యులు శరద్‌యాదవ్ హాజరై ప్రసంగిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎన్‌ఎండీఏ పూర్వ వైస్‌ఛైర్మన్ మర్రి శశిధర్‌రెడ్డి, మాజీ ఎంపీ చింతామోహన్ శివశంకర్ సతీమణి డాక్టర్ పీ లక్ష్మీభాయి, ప్రొఫెసర్ కెఎస్ చలం, నేషనల్ ఫిషర్‌మెన్ అసోసియేషన్ ఛైర్మన్ రేవు బాబూరావు, కార్మిక నాయకుడు వీవీ రామారావు, వాణిజ్యపన్నుల అప్పిలేట్ ట్రిబ్యునల్ జాయింట్ కమిషనర్ టి శివశంకర్‌రావు పాల్గొంటారని తెలిపారు.

6న వ్యాసపూజ మహోత్సవం

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్:
ధనుర్మాసోత్సవాలం పురస్కరించుకొని ఈనెల 6న శనివారం శ్రీకృష్ణచైతన్యమఠంలో త్రిదండిస్వామి భక్తవైభవ్ పూరీగోస్వామి మహారాజ్ 105వ జయంతి వేడుకలు, వ్యాసపూజ మహోత్సవం అత్యంతవైభవంగా నిర్వహిస్తున్నట్లు మఠం నిర్వాహకులు బీఎస్ కేశవ మహారాజ్ త్రిదండి స్వామి తెలియజేశారు. శుక్రవారం ఉదయం ఆలయంలో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఆయన వివరాలు తెలియజేస్తూ మాట్లాడుతూ గత నెల 16 నుంచి ఈనెల 14వరకు ధనుర్మాసోత్స వాలు అత్యంత భక్తి ప్రపత్తులతో నిర్వహిస్తున్నామన్నారు. 6నశనివారం వ్యాసపూజ పురస్కరించుకొని శ్రీకృష్ణునికి పుష్పాంజలి, మహానగర సంకీర్తన, గురుమహాంజీకు పుష్పాలంకరణ, మహాప్రసాద వితరణను మూడు రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. వెయ్యిమందికి పైగా గురువుల, సాధువులు, కర్మచారికులు, ఇతర ధార్మిక సంస్థల ప్రతినిధులతో 7న ఆదివారం లక్షతులసీ పుష్పార్చన, భారీ ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు స్వామివారికి మంగళ హారతి రాత్రి 7గంటలకు దివ్య పాశురాల పఠనం శ్రీభాష్యం శ్రీనివాసాచార్యులచే ప్రవచనాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 9న కాయచూర్ణవ్రతం జరుగుతుందని తెలిపారు. ఈనెల 14న భోగిపండుగ సంక్రాంతి పురస్కరించుకొని గోదారంగానాయకుల తిరుకల్యాణం శోభాయమానంగా నిర్వహిస్తామన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.



రౌడీషీటర్ హత్యకేసులో ఏడుగురు అరెస్ట్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏసిపి రామ్మోహన్‌రావు

గాజువాక, న్యూస్‌లీడర్:
రౌడీషీటర్ షేక్ కుమార్ హత్యకేసులో 7గురు నిందుతుల్ని శుక్రవారం గాజువాక పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు నగర సౌత్‌సబ్‌జోన్ ఏసిపి రామ్మోహన్‌రావు సంఘటన వివరాలు గాజువాక పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. హతుడు షేక్ కుమార్‌తో పాటు నిందుతులు కాపుశెట్టి సురేష్, ఎల్లారి సునీల్‌కుమార్, ఎల్లారి రాజ్‌కుమార్, కాపుశెట్టి హరనాథ్, బొమ్మిడి ప్రదీప్, బొండా శ్రీకాంత్, కదా నూకరాజులు గతేదాది డిసెంబర్ 31రాత్రి అక్కిరెడ్డిపాలెం డెయిరీ వెనుక పేరంటాల మండపం సమీపంలో మద్యం సేవించారు. అయితే ఎల్లారి రాజకుమార్, కాపుశెట్టి హరినాథ్, కదా నూకరాజుల మధ్య మోటారు వాహ నంపై ఇంటివద్ద డ్రాప్ చేసే విషయమై గొడవ చెలరేగింది. ఈ గొడవ కాస్త పెద్దది కావడంతో ఏడుగురు నిందు తులు షేక్ కుమార్‌పై దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రగాయాలపాలైన రౌడీషీటర్ కుమార్ విశాఖ కెజి ఆసుపత్రిలో మృతిచెందాడు. నిందుతులు ఏడుగుర్ని శీలానగర్ టోల్‌ప్లాజా సమీపంలోని సెల్‌టవర్ వద్ద గురువారం గాజువాక ఇన్‌స్పెక్టర్ ఇమ్మానియేల్ రాజు ఆధ్వర్యంలో సిబ్బంది అదుపులోకి తీసుకొన్నారు. శుక్రవారం నిందుతులు ఏడుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఏసిపి వివరించారు. విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ ఇమ్మానియేల్ రాజు, ఎస్ఐలు అప్పలరాజు, బాస్కరరావులున్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఎడిటోరియల్
విశాఖపట్నం
శనివారం 6-1-2018
4

పంచాంగం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతఋతువు
పుష్యమాసం
శుక్లపక్షం

ఐ.పంచమి సా 5:10 వరకు
పుబ్బ రా.1:10 వరకు
వర్జ్యం ప.9-48 నుండి 11:20 వరకు
దు.ము: ఉ. 6-31 నుండి 8-06 వరకు
రా.కా: ప. 9-16 నుండి 10-47 వరకు

నిజమైన నివాళి

భాషతో భావజాలం విజ్ఞానం సహజంగానే అనుసంధానమై ఉన్నాయి, విజ్ఞానం వికాసంతో అంతే సహజంగా అనుసంధానమై ఉండడం సృష్టిగతమైన సనాతన వ్యవస్థ. ఈ సనాతన - శాశ్వతమైన - సత్యాన్ని ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరావిష్కరించారు! భారతీయ జీవన విధానం అనాదిగా ఈ సృష్టిగత వాస్తవ భూమికపై వికసించడం చరిత్ర! సృష్టిగత వాస్తవం సమాజస్థితంగా ప్రస్ఫుటించడం హైందవ జాతీయ ప్రస్థానం! అందువల్లనే సహేతుకమైన సతార్కికమైన శాస్త్రీయ విజ్ఞానం సామాన్య జనజీవన వాస్తవమైంది, విశ్వాసమైంది, సంప్రదాయమైంది, మతమైంది, ధర్మమైంది, ప్రగతిని సుగతిని సాధించగల సంస్కృతిగా పరిఢవిల్లింది. విజ్ఞానం, - భౌతిక, రసాయన, జీవవైవిధ్య విజ్ఞానం - సామాన్య ప్రజలకు గ్రామీణులకు జానపదులకు ఉపకరించడం వికేంద్రీకృత భారత ఆర్థిక వ్యవస్థ... స్వయం సమృద్ధ గ్రామ వికసనం అనాదిగా 'ప్రగతి, విజ్ఞానాల' పరస్పర అనుసంధాన భూమికపై ప్రస్ఫుటించడం చరిత్ర! ఈ చరిత్రను ఈ ప్రగతిని ఈ విజ్ఞానాన్ని ఈ అనుసంధానాన్ని ఈ వికేంద్రీకృత వ్యవస్థను విదేశీయ దురాక్రమణదారుల కలియుగం 4814 - క్రీస్తుశకం 712-వ సంవత్సరం నుంచి ధ్వంసం చేయడం చరిత్ర! బ్రిటన్ పెత్తందార్ల బౌద్ధిక రాజకీయ బీభత్స పాలన సమయంలో మన ప్రాచీన భౌతిక విజ్ఞాన పరంపర భగ్నమైపోవడం జగమెరిగిన సత్యం! మనదేశంలో ప్రధానంగా తెలుగుసీమగా ఇప్పుడు ప్రసిద్ధి పొందిన ప్రాంతంలో వికేంద్రీకృత పద్ధతిలో ఉక్కు కర్మాగారాలు ఏర్పడడం చరిత్ర! పల్లెసీమలలోని చిట్టి యజమానులైన స్వతంత్ర జీవనులైన 'లోహకారుల' కొలిమి బట్టీలలో అత్యంత శ్రేష్ఠమైన 'ఉక్కు' తయారైంది. క్రీస్తునకు పూర్వం అనేక శతాబ్దుల పాటు ఈ భారతీయ లోహం' - ఉక్కు - దమాస్కస్ కేంద్రంగా ప్రపంచ దేశాలకు ఎగుమతి అయింది! 'దమాస్కస్ స్టీల్'గా చరిత్ర ప్రసిద్ధికెక్కిన ఈ 'ఉక్కు' భారతీయ విజ్ఞాన ప్రగతి పరాకాష్ఠకు ఒక ప్రతీక మాత్రమే! 'ప్రతీక'లు వందలు వేలుగా చరిత్రలో ప్రస్ఫుటించాయి. 'దమాస్కస్' ప్రస్తుతం సిరియా దేశపు రాజధాని.. బ్రిటన్‌వారు మన పుస్తకాలను మన భాషలను మాత్రమేకాక మన మస్తకాలను సైతం చెఱిచిపోయారు. మన భావజాలాన్ని జీవన దృక్పథాన్ని మలిన పరిచారు! సత్యేంద్రనాథ వసు - బోస్ - నూట ఇరవై ఐదవ జయన్తి ఉత్సవం సందర్భంగా జరిగిన భౌతిక విజ్ఞానవేత్తల శాస్త్రవేత్తల సదస్సులో ప్రధానమంత్రి చేసిన 'పునరావిష్కరణ'కు ఇదంతా నేపథ్య చిత్రం.. పుస్తకానికి మస్తకానికి ఉన్న సంబంధాన్ని ఉపరాష్ట్రపతి ప్రస్తావించిన తీరు ఈ చరిత్రకు దర్పణం. సత్యేంద్రనాథ వసు జయన్తి ఉత్సవాల సందర్భంగా కలకత్తాలో జరిగిన శాస్త్ర సదస్సులో నరేంద్రమోదీ ఢిల్లీ నుంచి ప్రసంగించడం శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, భౌతిక ప్రగతితో అనుసంధానమై ఉందన్న వాస్తవానికి పునరావృత్తి! శాస్త్రవిజ్ఞానం నిరుపేదల జీవనప్రగతితో అనుసంధానం కావాలన్నది నరేంద్రమోదీ చెప్పిన మాట! బ్రిటన్ 'దొరలు' ఈ అనుసంధాన విజ్ఞానపు వెలుగులను దిగమింగి సామాన్య ప్రజలను విద్యలకు దూరం చేశారు. సంపద, పరిశ్రమలు, ప్రగతి, విజ్ఞానము కేంద్రీకృతం కావడం బ్రిటన్ దుర్జనుల చీకటి పాలన ఫలితం. అలాంటి అజ్ఞానపు అంధకారపు 'యామిని'లో అంకురించిన విజ్ఞానపు వెలుగుల 'ఆమని' సత్యేంద్రనాథ వసు, జగదీశచంద్ర వసు - బోసు - వంటి కారణజన్ములైన భారతీయ విజ్ఞానవేత్తల పరంపరలోని వాడు సత్యేంద్రనాథ్. క్రీస్తుశకం 1858లో జన్మించిన జగదీశ చంద్రుడు జీవలక్షణ శాస్త్ర పరిశోధనలో విశ్వఖ్యాతిని గడించాడు, 1894లో ప్రభవించిన సత్యేంద్రనాథుడు గణితశాస్త్రం, భౌతిక శాస్త్ర పరిశోధనలో భారత జాతీయ ప్రతిభా పతాకాన్ని విశ్వవీధులలో ఎగురవేయగలిగాడు. జర్మనీలో జన్మించిన విశ్వవిఖ్యాత యూదు శాస్త్రవేత్త ఐన్‌స్టీన్‌తో కలిసి సత్యేంద్రనాథ్ వసు జరిపిన పరిశోధనలు నూతన వైజ్ఞానిక ఆవిష్కరణలకు దోహదం చేశాయి. 'విద్యుదయస్కాంత తాపం' గురించి - ఎలక్ట్రో మాగ్నటిక్ రేడియేషన్ - ఉభయులు ఉమ్మడిగా పరిశోధనలు జరిపారు... సత్యేంద్రనాథ్ వసు ఇలా జన్మభూమికి ప్రతిష్ఠను పెంపొందించిన వజ్రాల బిడ్డడు. శాస్త్ర విజ్ఞానం, నిరుపేదల ప్రగతికి ఉపకరించాలన్న మోదీ పునరుద్ఘాటన అందువల్ల సత్యేంద్ర నాథునికి నిజమైన నివాళి! విజ్ఞానం కేవలం పుస్తకాలలో నిండి నిబిడీకృతం కావడం వల్ల జనజీవన ప్రగతికి అది దోహదపడదు. పుస్తకాలలోని విజ్ఞానం, సాహిత్యం జనావళి మస్తకాలలోకి ఎక్కాలన్నది ఉపరాష్ట్రపతి విజయవాడలోని స్వరాజ్ మైదానంలో పదకొండవ తేదీ వరకు జరుగనున్న ఇరవై తొమ్మిదవ అఖిల భారత పుస్తక ప్రదర్శన ప్రారంభ సభలో చెప్పినమాట! పుస్తకాల మాధ్యమంగా మస్తకాలు వికసించాలని విజ్ఞానవంతం కావాలని వెంకయ్య నాయుడు చెప్పినమాట భారత జాతీయ సంప్రదాయానికి పునరుద్ఘాటన! పుస్తకాలను చదవడానికి విజ్ఞానవంతులు కావడానికి అనివార్యమైన మాధ్యమం భాష! భాషా పరిరక్షణ, పుస్తకాల పరిరక్షణ పరస్పరం ముడివడి ఉన్నాయి.


విద్యా వాణిజ్యానికి ప్రత్యామ్నాయం చూపాలి

ప్రభుత్వేతర రంగంలోని పాఠశాలల యాజమాన్యాలవారు ప్రతి సంవత్సరం 'శుల్కా'ల- ఫీజ్-ను పెంచడానికి వీలు కల్పించాలన్న ప్రతిపాదన సర్వజన సంక్షేమ స్ఫూర్తికి విరుద్ధం. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బెంగళూరులో చేసిన విద్యాసంబంధ ప్రసంగ స్ఫూర్తికి ఈ 'విపరీత ప్రతిపాదన' విఘాతకరం! అయినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం నియమించిన విద్యాశుల్కాల అధ్యయన సంఘం వారు ఈ విపరీతమైన ప్రతిపాదనను చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రతిపాదనను ఆమోదించినట్టయితే విద్యారంగంలో ఇంతవరకు అక్రమ వాణిజ్యవేత్తలు నిబంధనలకు వ్యతిరేకంగా చేస్తున్న దోపిడీ అధికారికంగా వ్యవస్థీకృతం కాగలదు! వాణిజ్య పాఠశాలలవారు ఏళ్ల తరబడి ప్రజలనుంచి 'ఫీజు'ల రూపంలో, 'విరాళాల'- డొనేషన్స్ - రూపంలో, ఇంకా వివిధ రూపా యలలో విద్యార్థుల తల్లిదండ్రులను 'లూటీ' చేస్తుండటం దశాబ్దులుగా నడిచిపోతున్న దారుణం. దేశవ్యాప్తంగా సాగిన ఈ అక్రమాన్ని నిరోధించిన ప్రభుత్వం లేదు. ప్రభుత్వేతర పాఠశాలల నిర్వాహకులు, ఉన్నత అధికారులు, రాజకీయ వేత్తలు, దళారీలు కలిసికట్టుగా వ్యవహరిస్తుండటం విద్యా రంగాన్ని ఆవహించిన 'ప్రపంచీకరణ' దుష్ప్రభావ ఫలితం! అనేక సందర్భాలలో రాజకీయవేత్తలు స్వయంగా ఈ ప్రభుత్వేతర పాఠశాలలను నిర్వహించారు, ఆ తరువాత వాణిజ్యవేత్తలు రాజకీయవేత్తలుగా పరివర్తన చెందడం నడుస్తున్న చరిత్ర! ప్రభుత్వేతర పాఠశాలలకు రెండు దశాబ్దుల క్రితం కేవలం ధనవంతులు, ఉన్నత ఉద్యోగస్థులు, ఇతరేతర ప్రముఖులు, ఘరానాలు తమ పిల్లలను పంపించేవారు. ఇలా పంపించడం నగరాలకు పట్టణాలకు మాత్రమే పరిమితం అయి ఉండాలి. 'పాల కంకుల' పరిమళం చెడని పల్లెటూళ్లలోను, చెరకు గానుగలతో తయారయ్యే లేత బెల్లం సుగంధాలు సభలు తీర్చిన గ్రామ సీమలలోను ఈ 'వాణిజ్య పాఠశాలలు' పుట్టుకొని రాలేదు. అందువల్ల పల్లె సీమలలోని సాదాసీదా జనాలు ప్రభుత్వపు బడులలోనే తమ పిల్లలను చదివించేవారు! నగరాలలోని, పట్టణాల లోని సామాన్యులు సైతం తమ పిల్లలను సర్కారీ బడులకే పంపించేవారు! అందువల్ల వాణిజ్య పాఠశాలల - కార్పొరేట్ స్కూల్స్ - యజమానులు సాగించిన 'ఫీజుల' బీభత్స విస్తృతి తక్కువగా ఉండేది. ప్రచారం తక్కువగా ఉండేది. కానీ క్రమంగా 'మమీ', 'డాడీ' అని పిలిపించుకోవాలన్న జీవన రీతి - లైఫ్ స్టయిల్, విలాసం - ఫాషన్ - సామాన్య ప్రజల కుటుంబాలకు కూడా విస్తరించిపోయింది. 'ఫీజు'ల దోపిడీ గురించి వాణిజ్య పాఠశాలల వివిధ రకాల అక్రమాల గురించి ధ్యాస, ప్రచారం విస్తరించడానికి ఇదీ కారణం. ఈ నేపథ్యంలో ప్రభుత్వేతర పాఠశాలలలో 'ఫీజు'లు తగ్గించాలన్న ఉద్యమాలు తెలుగు రాష్ట్రాలలోనే కాదు దేశమంతటా జరుగుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఎనిమిది నెలల క్రిందట నియమించిన ఈ 'విద్యా శుల్కాల' అధ్యయన సంఘం, శుల్కాలను తగ్గించాలని 'సిఫార్సు' చేస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆశించడం సహజం... జరిగింది మాత్రం దీనికి పూర్తిగా వ్యతిరేకం. ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ కులపతి, సామాజిక సంవేదన శీలి, ప్రముఖ విద్యావేత్త ఆచార్య టి.తిరుపతిరావు అధ్యక్షతన ఏర్పడిన ఈ 'చతుర్దశ సభ్య సంఘం' ఇలాంటి ప్రజా వ్యతిరేక ప్రతిపాదనను చేయడం విస్మయకరం! ప్రభుత్వం అనుమతి లేకుండా ప్రతి ప్రభుత్వేతర పాఠశాల యాజమాన్యం ప్రతి ఏటా పదిశాతం మేర 'ఫీజు'లను పెంచవచ్చునట! అంతకంటే ఎక్కువ కూడ ఎంతైనా పెంచవచ్చు. దీనికి మాత్రం ప్రభుత్వం అనుమతి కావాలి. 'క్షేత్రీయ



శుల్క క్రమబద్ధీకరణ సంఘం' - జోనల్ ఫీ రెగ్యులేషన్ సమితి - జెడ్‌ఎఫ్‌ఆర్‌సి - వారికి ముందుగా ఫీజుల అవసరాలను సమర్పించుకోవాలి! 'సమర్పించుకోవడం' అన్న విధానాన్ని అధికాధిక పాఠశాలల వారు బహుశా పాటించవచ్చు. అందువల్ల జెడ్‌ఎఫ్‌ఆర్‌సి వారు, ప్రభుత్వంవారు అనుమతులు ఇవ్వడం కూడా సహజం. అందువల్ల వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వేతర పాఠశాలలలో, అధికాధిక పాఠశాలలలో విద్యార్థులు చెల్లించవలసిన 'ఫీజు'లు పది శాతం మాత్రమే ఇంకా ఎక్కువ శాతం పెరగనున్నాయి. విద్యార్థుల వద్ద వసూలు చేస్తున్న ఫీజుల మొత్తం సొమ్ములో కనీసం యాభై శాతం పాఠశాలల్లో పనిచేసే అధ్యాపకులకు ఫీజుల రూపంలో చెల్లించాలన్న నిబంధనను తొలగించాలని కూడా ఈ అధ్యయన సంఘం తెలంగాణ ప్రభుత్వానికి 'సిఫార్సు' చేసిందట! ఇదే నిజమైతే యాజమాన్యం వారు ఏళ్ల తరబడి ఉపాధ్యాయులకు జీతాలు పెంచకుండా వారిచేత వెట్టిచాకిరీ చేయించడం ఖాయం! విజ్ఞత వికసించాలి. సామాజిక న్యాయసాధనలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఈ 'సంఘం' ప్రతిపాదనలను తిరస్కరించాలి. ఇప్పుడు వసూలు చేస్తున్న ఫీజు'లను కనీసం ఇరవై శాతం తగ్గించడంద్వారా నిరుపేదలైన విద్యార్థుల తల్లిదండ్రులను ఆదుకోవాలి. ప్రాథమిక స్థాయి పేద విద్యార్థులు ప్రభుత్వేతర పాఠశాలలకు చెల్లిస్తున్న ఫీజులను ప్రభుత్వం ఆయా విద్యార్థుల తల్లిదండ్రులకు తిరిగి చెల్లిస్తోందా? ఇలా రీయింబర్స్‌మెంట్ జరుగుతున్నట్టయితే సామాన్య ప్రజలకు వెసులుబాటు ఉండగలదు. కానీ ఇలాంటి రీయిం బర్స్‌మెంట్ ఇంకా మొదలయినట్టు లేదు. ఎప్పుడు మొదలుపెడుతుందో మరి! ఇప్పుడు వ్యవసాయ శ్రామికులు, చిన్న రైతులు, వివిధ వృత్తులవారు గ్రామలలోను, నిర్మాణ కార్మికులు, గృహ...., కూరలు అమ్ముకు నేవారు, కిల్లీకొట్టు యజమానులు పట్టణాలలోను నగరాలలోను తమ పిల్లలను ప్రభుత్వేతర పాఠశాలలకు పంపిస్తున్నారు. ఇదంతా ప్రపంచీకరణ వ్యామోహం. ప్రభుత్వేతర పాఠశాలలలో ఆంగ్ల మాధ్యమంలో చదివితే తమ పిల్లలకు పెద్ద ఉద్యోగాలు వస్తాయని, అమెరికాలోను ఆస్ట్రేలియాలోను ఉపాధి లభిస్తుందని ప్రజలలో అత్యధికులు 'భ్రాంతి'కి గురికావడం ప్రపంచీకరణ ఫలితం! అందువల్ల ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లేవారి సంఖ్య అడుగంటిపోయింది. దీన్ని నిరోధించడానికి ఏకైక ప్రత్యామ్నాయం కనీసం ఎనిమిదవ తరగతి వరకు మాతృభాష మాధ్యమంగా, తెలుగు రాష్ట్రాలలో తెలుగు భాష మాధ్యమంగా విద్యాబోధన జరగాలి. ఇందుకు కృషి చేయవలసిన రాష్ట్ర ప్రభుత్వాలు, ఈ ప్రత్యామ్నాయాన్ని ఎంచుకోవడం లేదు. ప్రభుత్వ పాఠశాలలలో కూడా ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాయి. ప్రపంచీకరణ ప్రభుత్వాలను ప్రభావితం చేస్తున్న తీరు ఇది.ప్రతి సంవత్సరం పది శాతం ఫీజులు పెరిగినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులు, సంఘటిత, ప్రభుత్వేతర రంగాల ఉద్యోగులు, సంపన్నులు, ఘరానాలు చెల్లించగలరు. ఎందుకంటే 'ద్రవ్యోల్బణం'తో పాటు వారికి జీతాలు పెరుగుతాయి కానీ అసంఘటిత రంగాలవారు, చిరు ఉద్యోగులు, స్వయం ఉపాధితో జీవించే సామాన్యులు, చిల్లరకొట్టు వ్యాపారులు, గ్రామీణ శ్రామికులు ఎలా చెల్లించగలరు? విద్యాదానం గురించి, విద్యా దానం భారతీయ సంప్రదాయమన్న వాస్తవం గురించి 'బెంగళూరు సభ'లో రాష్ట్రపతి ప్రస్తావించారు. కానీ ప్రభుత్వేతర, వాణిజ్య - కార్పొరేట్ విద్యాలయాల నిర్వాహకులు చేస్తున్నది ఏమిటి??

బుద్ధుడు సందేశాలు



సత్యమే శాశ్వతం

ఆనంద పారవశ్యంతో కళ్ళు మూసి అలా ధ్యానంలో ఉండగా ఆయన మనోం నేత్రం నుంచి ముందు రాజసం ఉట్టిపడుతున్న ఒక దీర్ఘకాయుడు, శాంత గంభీరమైన వదనంతో ప్రత్యక్షమయాడు "ఎవరు నీవు? ఎక్కడి నుంచి వచ్చావు?" అన్నాడు సిద్ధార్థుడు. ఆగంతకుడు ఇలా చెప్పాడు: నేను శ్రవణుడిని, ముసలి తనం, రోగాలు, చావు వీటిని గుర్తించి ఆలోచించగా నామనస్సులో అలజడి కలిగింది. అబాధతో ఇల్లు విడిచి ముక్తి పథాన్ని వెదుక్కొంటూ వెళ్ళిపోయాను. అన్నీ నశిచిపోయేవే సత్యమొక్కటే శాశ్వతంగా ఉంటుంది. అన్నీ మారిపోయేను. అన్నీ నశించిపోయేవే సత్య మొక్కటే శాశ్వతంగా ఉంటుంది. అన్నీ మారి పోయేవే అన్నీ నశించిపోయేవే సత్యమొక్కటే శాశ్వతంగా ఉంటుంది. అన్నీ మారిపోయే. ఏదీ నిలకడగా ఉండదు. బుద్ధుల మాటల మాత్రం మారవు అని నిత్య సత్యలు నశించిన విధంగా సుఖం కోసం ఎప్పటికీ తరిగిపోని సంపద కోసం అది అంతాలు లేని జీవితం కోసం అన్వేషిస్తున్నాను. ప్రపంచ విషయాలకు సంబంధించిన ఆలోచనలన్నిటినీ విడనాడీ, ఏకాంతంగా జీవిస్తున్నాను బిచ్చమెత్తి పొట్ట పోషించుకొంటూ సత్యాన్వేషణలో నిమగ్నుడనయ్యాను" సిద్ధార్థుడు ఇలా అడిగాడు : "అలజడి ఆందోళనలతో నిండిన ఈ ప్రపంచంలో శాంతిని సాధించగలమా? ఈ సుఖభోగాలు నిస్సారంగా కనిపిస్తున్నాయి, కామం మోహం అంటే నాకు అసహ్యం కలుగుతున్నది. ఇవన్నీ నా మనస్సును క్రుంగదీస్తున్న బ్రతుకే భారంగా, భరించలేనిదిగా ఉంది." శ్రవణుడు ఇలా సమాధానం లేదని చెప్పడు వేడి ఉన్న చోట చల్లదనం ఉండే అవకాశం ఉంది మనకు కావలసిన అవకాశం ఉంది. దు:ఖాన్ని మనకు అనుభవించే విధంగా ప్రాణులు సుఖాన్ని సామర్థ్యాన్ని కలిగివున్నా యి. చెడు ఉంది అంటే ఇది మంచిగా మారే సూచన దాని మూలంలోనే ఉంది. ఇవి ద్వంద్వాలు ఒకటి లేకుండా మరొకొటి ఉండదు దు:ఖమున్న చోటే సుఖముంటుంది, అయితే దాన్ని చూడ్డానికి నీ దృష్టి పెట్టు వికసించాలి.

ఆరోగ్యం




తమలపాకులతో లాభాలు

భోజనం చేశాక తమలపాకులను నమిలే అలవాటు చాలా మందికి ఉంటుంది. దీంతో తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుందని విశ్వసిస్తారు. అది నిజమే అయినా కేవలం అదే కాదు, తమలపాకు వల్ల మనకు ఇంకా పలు ఇతర ఆరోగ్యకర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. వీటితో మనకు ఎలాంటి లాభాలు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం.

1. తమలపాకుల్ని రోజూ నమిలితే లైంగిక పటుత్వం పెరుగుతుంది. శృంగార సామర్థ్యం రెట్టింపు అవుతుంది. పలువురు సైంటిస్టులు తాజాగా చేపట్టిన అధ్యయనాలు ఈ విషయాన్ని ధ్రువీకరించాయి.
2. తమలపాకును తినడం వల్ల గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం ఉండవు. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది.
3. రక్తంలోని చక్కెర స్థాయిలు తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. షుగర్ వ్యాధిగ్రస్తులకు ఇది మేలు చేసే విషయం.
4. తమలపాకులకు కొద్దిగా తేనెను కలిపి నమిలితే దగ్గు తగ్గిపోతుంది. చర్మ సంబంధ వ్యాధులు దూరం అవుతాయి.
5. తమలపాకును వేడి చేసి గాయాలు, వాపులపై కట్టులాగా కడితే వెంటనే ఉపశమనం కలుగుతుంది.
6. తమలపాకు కాడను సున్నంలో కలిపి ఒక వారం పాటు దాన్ని పులిపిరులపై రాస్తే క్రమంగా అవి రాలిపోతాయి.
7. శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న వారికి తమలపాకులు బాగా పనిచేస్తాయి. వీటిని తగిన మోతాదులో తేనెతో కలిపి తింటే ఉపశమనం లభిస్తుంది.

చరిత్రలో జనవరి 6



ఎ.ఆర్.రెహమాన్

1847 : ప్రసిద్ధ వాగ్గేయకారుడు త్యాగయ్య మరణం. (జ.1767)
1852 : అంధులకు లిపిని (బ్రెయిలీ లిపి) రూపొందించిన లూయీ బ్రెయిలీ మరణం.(జ.1809)
1867 : స్వాతంత్ర సమరయోధుడు బయ్యా నరసింహేశ్వరశర్మ జననం.
1929 : మదర్ తెరెసా భారత దేశంలోని కలకత్తా నగరం వచ్చి పేదలకు మరియు రోగులకు సేవ చేసే కార్యక్రమం మొదలుపెట్టారు.
1932 : ప్రముఖ సంగీత విద్వాంసులు మరియు రేడియో కళాకారులు బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి జననం.
1959 : ప్రముఖ భారత క్రికెట్ క్రీడాకారుడు కపిల్ దేవ్ జననం.
1966 : ప్రసిద్ధ సంగీత దర్శకుడు, గాయకుడు ఎ.ఆర్.రెహమాన్ జననం.
1971 : ప్రసిద్ధ భారతీయ ఇంద్రజాలికుడు పి.సి.సర్కార్ మరణం.
2014 : తెలుగు సినీ నటుడు ఉదయ్ కిరణ్ మరణం.

జననం4 జనవరి 1809 క్రూవే, ఫ్రాన్స్
మరణం 6 జనవరి 1852 (వయసు 43)పారిస్, ఫ్రాన్స్
సమాధి లూయీ బ్రెయిలీ పేరు "బ్రెయిలీ లిపిలో" ఫ్రెంచ్ విద్యావేత్త మరియు సృష్టికర్త. ప్రపంచ అంధులకు జ్ఞాన కవాటాలను ప్రసాదించిన మహనీయుడు లూయీ బ్రెయిలీ (జనవరి 4, 1809 - జనవరి 6, 1852)

బాల్యం,విద్యాభ్యాస 1809 సం. జనవరి 4 న పారిస్ దగ్గరలోని "క్రూవే" గ్రామంలో జన్మించాడు.అతని తల్లిదండ్రులు మోనిక్ బ్రెయిలీ మరియు సైమన్ రెనె బ్రెయిలీ. బాల్యంలో ప్రమాదవశాత్తు రెండు కళ్ళను కోల్పోయి తన 4వ ఏట పూర్తిగా గుడ్డి వాడయ్యాడు. పారిస్‌లో 1784లో వాలెంటైన్ హ్యూ ప్రారంభించిన అంధుల పాఠశాలకు బ్రెయిల్ చదువు కోవడానికి వెళ్ళాడు. బ్రెయిల్ అసాధారణ ప్రతిభ సామర్థ్యాలు గల వ్యక్తిగా రాణించి, అప్పటికి అమలులో ఉన్న "లైన్ టైపు" పద్ధతిలో చదువుకుని 17 సంవత్సరాల వయస్సులోనే అదే స్కూలులో ప్రొఫెసరుగా నియమించబడ్డాడు. పగలు విద్యార్థులకు బోధిస్తూ, రాత్రులు అంధులు తేలికగా చదవగలిగే, రాయగలిగే లిపి తయారీకై కృషిచేసాడు. అంధులకు పుస్తకాలు ప్రింటుచేయడానికిఅంతవరకు ఉన్న విధానాలు బ్రెయిలుకు లోపభూయిష్ఠంగా కనబడ్డాయి.అంధులకు చూసే అవకాశం లేదు. కనుక ఆ ప్రింటింగు విధానం స్పర్శపై ఎక్కువగా ఆధారపడి వుండాలని గ్రహించాడు.

దిన ఫలాలు

శనివారం -6-1-2018

మేషం: ఆర్థిక విషయాల్లో ఒకడుగు ముందుకు వేస్తారు. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయల వ్యాపారులకు లాభదాయకం. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి, తగు ప్రోత్సాహం లభిస్తాయి.

వృషభం: విద్యార్థులకు వాహనం నడుపుతున్నప్పుడు ఏకాగ్రత ముఖ్యం. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశాలు లభిస్తాయి. మీ శ్రీమతికి మీరంటే ప్రత్యేకాభిమానం కలుగుతుంది.

మిథునం: ఉద్యోగ వేతన సమస్యలు వంటివి ఏర్పడతాయి. ప్రత్యర్థులు మీ శక్తి సామర్థ్యాలను గుర్తిస్తారు. పూలు, కొబ్బరి, పండ్ల వ్యాపారులకు అనుకూలం.

కర్కాటకం: పాత బాకీలు వసూలు చేయడం వల్ల ఆర్థిక ఇబ్బంది తొలగిపోతుంది. మిమ్మల్ని పొగిడే వారే కానీ సహకరించే వారుండరు. హోటల్, కేటరింగ్ రంగాల్లో వారు పనివారితో ఇబ్బందులు.

సింహం: కళల పట్ల ఆసక్తి పెరుగుతుంది. మీ సమర్థతకు తగిన సదవకాశాలు లభిస్తాయి. మిమ్మల్ని ఉద్రేకపరచి లబ్ధిపొందటానికి ప్రయత్నిస్తారు జాగ్రత్త వహించండి.

కన్య: వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేస్తారు.

తుల: వ్యాపారంలో అనుభవం, లాభాలు గడిస్తారు. స్త్రీలు పరిచయం లేని వ్యక్తులతో మితంగా మాట్లాడటం మంచిది. దంపతుల మధ్య అనురాగ వాత్సల్యాలు పెంపొందుతాయి.

వృశ్చికం: ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు సానుకూలమవుతాయి. ధనం కంటే మీ ఆత్మగౌరవానికే విలువనిస్తారు.

ధనస్సు: భాగస్వాముల మధ్య ఆసక్తికరమైన విషయాలు చర్చకు వస్తాయి. నిర్మాణాత్మకమైన పనుల్లో చురుకుదనం కనిపిస్తుంది. ఇతరుల వాహనం నడపటం వల్ల ఊహించని ఇబ్బందులు.

మకరం: ఉద్యోగస్తుల సమర్థతను అధికారులు గుర్తిస్తారు. మీ శ్రీమతి ప్రోత్సాహంతో కొత్త యత్నాలు మొదలెడతారు. తొందరపాటు నిర్ణయాల వల్ల కష్టనష్టాలు ఎదుర్కోవలసి వస్తుంది.

కుంభం: ఖర్చులు పెరగడంతో అదనపు రాబడికై ప్రయత్నిస్తారు. దంపతుల మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తుతాయి. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో భంగపాటు తప్పవు.

మీనం: నిత్యావసర వస్తు వ్యాపారులకు స్టాకిస్టులకు పురోభివృద్ధి. రాజకీయాల్లో వారికి అనుకోని మార్పు కానరాగలదు. మీ ఆశయసాధనకు ఉన్నతస్థాయి వ్యక్తులు సహకారం లభిస్తుంది.

తిరుమల చరితామృతం

అనాదిగా స్థాయికి తగ్గ దర్శనాలు

కంపెనీ వారి ప్రత్యక్ష పాలన సమయంలో కూడా ఈ పద్ధతులు కొనసాగేవని 'ఏషియాటిక్ జర్నల్' అనే పత్రికలో ఆనాడు మే ఆగస్ట్ 1831 రచంచి, ముద్రించబడిన వ్యాసంలో తెలుస్తోంది.

కంపెనీ బ్రిటిషు అధికారి (జిల్లా కలెక్టరు) రాసిన వ్యాసంలో "దేశం నలుమూలల నుంచి, రాజులూ, సామంతులూ, ధనికులూ, పేదలూ ఈ ఆలయానికి వస్తారు. రాజులు తాము రాలేకపోతే, తమ వకీళ్లను ముడుపులిచ్చి పంపుతారు. తమ ప్రతినిధులను, తమ కానుకలు ఆలయంలో స్వామికి నివేదించడానికి పంపేవారు. వీరేకాక, చుట్టాల ద్వారా, స్నేహితుల ద్వారా కూడా కానుకలు పంపే సంప్రదాయం ఉంది. గోసాయిల ద్వారా పంపే సంప్రదాయం కూడా అప్పటికే మొదలయింది.

బ్రహ్మోత్సవాలకు కొన్ని నెలల ముందే ఆలయం గోసాయిలను (అంటే ఆలయమే నియమించిన సన్యాసులను కాషాయాలతో, ఆలయ ధ్వజంతో, అధికార పత్రాలతో దేశ దేశాలకు) పంపుతుంది. వారు తిరుమల వచ్చే యాత్రికులనే కాక, భక్తులు సమర్పించదలచుకొన్న కానుకలను, ముడుపులను కూడా పోగుచేసి, వారి తరఫున ఆలయంలో సమర్పించే వెసులుబాటు ఆలయం చేసింది. ఇలా గోసాయిలతో వచ్చిన యాత్రికులకు వసతి, భోజన, ఉచిత దర్శనం ఏర్పాట్లును ఆలయం వారే చేస్తారు".

ఆ జిల్లా కలెక్టరు, ఈ గోసాయిలు భక్తుల కానుకలు, ముడుపులు మధ్యలో కాజేయకుండా, సక్రమంగా ఆలయానికి అందేట్లు భక్తితో పనిచేసేవారని రాశాడు.

స్వామికి వచ్చే కానుకల గురించి చెబుతూ - " 1000 రూపాయలు ఇచ్చేవారికి 'స్వామి' వారుమంచి బహుమానాలు ఇస్తారు. 500 వారికి అంతకంటె తక్కువ బహుమానాలు. అలానే వారిచ్చిన సొమ్మును బట్టి బహుమానం విలువ తగ్గుతూ వుంటుంది. స్వామివారికి నగకాని, దుస్తులుకాని వేయాలంటే 'వర్తన' కడితేనే ఆ స్వామికి వాటిని సమర్పించేది".

అభిషేకాన్ని గురించి చెబుతూ -"ఉత్సవదినాల్లో ఈ సేవ చేయడానికి 60 రూపాయలు వసూలు చేసేవారు.



పూలంగిసేవతో స్వామివారి పూల అలంకారం చూడాలంటే 12 రూపాయల రుసుం చెల్లించాలి. సహస్రనామార్చనకి 5 రూపాయలు, ఏకాంత సేవకు 12 రూపాయలు రుసుం. అలాగే నైవేద్యాల విషయంలో, ఆలయం వారు తయారుచేస్తే ఒక రేటు, ఆలయ బ్రాహ్మణులతో యాత్రికులు తయారు చేయించి నైవేద్యానికిస్తే ఒక రేటూ. ఒక్కొక్క రకం ప్రసాదానికి ఒక్కొక్క ధర. 65 రూపాయల తిరుప్పావడ నుంచి, సామాన్య పేదవారు చేసే 4 రూపాయల ఉకాయ్‌పచ్చడి నైవేద్యం వరకు ఎవరికి ఆర్థిక స్థితిని బట్టి వారు చేయగలిగేట్లు ఏర్పాట్లు చేశారు. అలాగే వాహన సేవల రేట్లు అమల్లో ఉన్నాయి".

ఇలా అధికారం ఉన్నవారికి, అధికారం లేకపోతే ధనం వుండి సేవలకు రుసుం చెల్లించగల్గిన వాళ్లకు ఈ తిరుమల ఆలయంలో తరతరాలనుంచి, వారి కానుకలకు హోదాకు తగిన దర్శనమర్యాదలు జరుగుతుండేవి.

రాజా రఘోవత్తమరావు తిరుమల యాత్రకు రావాలంటే, ఆనాటి గోల్కొండ నవాబు దగ్గర వున్న కంపెనీ వారి ప్రతినిధి లార్డు క్లైవు ఉత్తర ఆర్కాటు నవాబుకు ప్రత్యేకంగా సిఫార్సు ఉత్తరం వ్రాసి మరీ పంపాడు. ఈ రఘోత్తమరావు మరాఠీ నాయకుడు. మంచి ధనికుడు, అధికారం పలుకుబడి కలవాడు. ఆయన తన కుటుంబంతో యాత్రకు తిరుమలకు బయలుదేరినప్పుడు- ఆయనకు సక్రమంగా దర్శనం జరిగేలా చూడాలని లార్డు క్లైవు ఆర్కాటు నవాబుకు పుత్తరం వ్రాస్తూ కొన్ని సంగతులు ఆ పుత్తరంలో ప్రస్తావించాడు. "ఇతర యాత్రికులను చూసినట్లు, నిర్లక్ష్యంగా చూడకండి. ఈయన (రఘోత్తరమరావు) ఆలయానికి, స్వామికి ఇచ్చిన దాన ధర్మాలు, ఆలయానికే చెందేట్లు చూడాలి. మధ్యవర్తులుగాని, అధికారులు కాని, నవాబు తరపు వారు కాని, ఆ ధనం కాజేయకుండా చూడాలి".

ఈయన స్వామి వారికి సమర్పించడానికి, అలంకరించడానికి తెచ్చిన నగలు, వస్త్రాలపై 'వర్తన' వసూలు చేయవద్దని కూడా ప్రత్యేకంగా చెప్పాడు.

ఈయనకు ఆలయ మర్యాదలు ఇచ్చి, మంచి దర్శనం చేయించి, ప్రసాద, ఆశీర్వచనాలు ఇప్పించి, అతనికి, అతని కుటుంబానికి తృప్తిగా యాత్ర జరిగేట్లు చూడాల్సిన బాధ్యత ఆర్కాటు నవాబుదే అని చెప్తూ పెద్ద సిఫార్సు లేఖ వ్రాశాడు.

1803 లో నారాయణరావు నుంచి దొరికిన మరాఠా మెమాయిర్సులో, ధనికుల దర్శనం/ సామాన్యుల దర్శనంలో తేడాలు విపులంగా రాశారు. "దర్శనానికి వచ్చిన యాత్రికులందరిని రంగ మండపంలో వుంచుతారు.

12న కొత్తమ్మ చీరలు వేలం

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్: స్థానిక కొత్తమ్మతల్లి దేవస్థానంలో భక్తులచే సమర్పించబడిన చీరలు, జాకెట్ ముక్కలు ఈనెల 12వ తేదీన ఉదయం 10 గంటల నుంచి బహిరంగ వేలంలో విక్రయిస్తామని ఆలయమేనేజర్ వాకచర్ల రాధక్రిష్ణ తెలిపారు. ఆ సక్తి గల భక్తులు నేరుగా ఆలయ సిబ్బందిని సంప్రదించాలని కోరారు. వేలంపాట ఆలయ ప్రాంగణంలోనే జరుగుతుందని తెలిపారు.

సైనిక సంక్షేమానికి రూ.5 లక్షల విరాళం



ప్రధాని మోదీకి అందజేస్తానన్న జ్యోతి సురేఖ

దిల్లీ: విపత్కర పరిస్థితుల్లోనూ దేశం కోసం పనిచేస్తున్న సైనికుల సంక్షేమానికి తన వంతు భాగస్వామ్యం ఉండాలని విలువిద్య(ఆర్చరీ) క్రీడాకారిణి జ్యోతి సురేఖ ఆకాంక్షించారు. ఈ మేరకు సైనిక సంక్షేమ నిధి పేరిట రూ.5లక్షల చెక్‌ను ప్రధాని నరేంద్రమోదీకి అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. గురువారం దిల్లీకి వచ్చిన ఆమె మీడియాతో మాట్లాడుతూ.. దేశం కోసం ఎంతో చేస్తున్న సైనికులకు అవార్డు ద్వారా తనకు వచ్చిన నగదును ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. వ్యక్తిగత విభాగంలోనూ ప్రపంచ ఛాంపియన్ పతకం సాధనే లక్ష్యంగా సిద్ధమవుతున్నానని జ్యోతి సురేఖ చెప్పారు.

తమిళనాడులో రోడ్డెక్కని ఆర్టీసీ బస్సులు




చెన్నై : తమిళనాడులో రవాణా శాఖ కార్మికులు సమ్మెకు దిగారు. వేతనాల పెంపు, సమస్యల పరిష్కారం కోరుతూ కార్మికులు సమ్మె చేస్తున్నారు. దీంతో 15 వేలకు పైగా తమిళనాడు ఆర్టీసీ బస్సులు రోడ్డెక్కలేదు. బస్సులు నడవక పోవడంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమిళనాడులోని పలు బస్టాండ్లలో వందల సంఖ్యల్లో ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు. విద్యార్థులు తమ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు బస్సుల కోసం నిరీక్షిస్తున్నారు. ప్రయివేటు బస్సులు అధిక మొత్తంలో ఛార్జీలు వసూలు చేస్తున్నారని విద్యార్థులు, ప్రయాణికులు వాపోతున్నారు.

నాలా ఇంకెవరూ చేయొద్దు: ప్రదీప్



హైదరాబాద్ : డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన స్టార్ యాంకర్ ప్రదీప్ వ్యవహారం ఎట్టకేలకు క్లియర్ కానుంది. ప్రస్తుతం కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని పోలీసులు పట్టుబడుతున్నా ప్రదీప్ రాకపోవడంతో అతడు పరారీలో ఉన్నట్లు కథనాలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ నేపథ్యంలో యాంకర్ ప్రదీప్ ఓ వీడియో ద్వారా స్పందనను తెలియజేశాడు. తాను ఎక్కడికీ పారిపోలేదని ప్రదీప్ తెలిపాడు. ' డిసెంబర్ 31 నాటి ఘటన విచారకరం. నేను డ్రంక్ అండ్ డ్రైవ్ నిబంధనలు ఉల్లంఘించిన మాట వాస్తవమే. తప్పు చేసినట్లు అంగీకరిస్తున్నా. నేను చేసిన తప్పు మరెవరూ చేయకూడదు. నాపై అనేక అవాస్తవాలు ప్రచారం అవుతున్నాయి. ఎవరూ నమ్మవద్దు. ముందస్తుగా అంగీకరించిన కార్యక్రమాలతో తీరిక లేకుండా ఉన్నా. పోలీసుల సూచనల మేరకు కౌన్సిలింగ్‌కు హాజరవుతానని వీడియోలో పేర్కొన్నాడు ప్రదీప్.

31న శ్రీవారి ఆలయం మూసివేత



తిరుమల: చంద్రగ్రహణం కారణంగా ఈ నెల 31న తిరుమల శ్రీవారి ఆలయాన్ని తితిదే మూసివేయనుంది. సాయంత్రం 5.18 గంటల నుంచి రాత్రి 8.41 గంటల వరకు గ్రహణం ఏర్పడనుంది. గ్రహణం ఘడియలు ప్రారంభానికి 8 గంటల ముందుగా అంటే ఉదయం 8గంటల నుంచి శ్రీవారి ఆలయాన్ని మూసివేస్తారు. రాత్రి 9 గంటలకు ఆలయ తలుపులు తెరచి ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా పూర్తి చేసి శ్రీవారి దర్శనాన్ని పునరుద్ధరిస్తారు. 31న వేకువజామున సుప్రభాతం, తోమాల, అర్చన, సహస్ర కలశాభిషేకం సేవలను యథావిధిగా నిర్వహించాక ఆలయ తలుపులను మూసివేస్తారు.

ఐటీడీఏ వద్ద రెండోరోజు నిరహారాదీక్ష



నిహారదీక్షలో పాల్గొన్న గిరిజన నేతలు

శ్రీకాకుళం/సీతంపేట, న్యూస్‌లీడర్: బోయ, వాల్మీక కులాలను ఎస్టీ కులంలో చేర్చే ప్రతిపాదలను విరమించుకోవాలని ఐటిడిఏ ప్రాంగణం వద్ద జరుగుతున్న నిహారదీక్ష రెండోరోజు కొనసాగింది. పుబ్బడ పంచాయితీ గిరిజనులు దీక్షలో పాల్గొన్నారు. పుబ్బడ సర్పంచ కేశవరావు, మాజీ చర్పంచ లక్ష్మయ్య సిపిఐ నాయకులు కె.మన్మథరావు, ఐటీడీఏ అధ్యక్షులు రాం మూర్తి , మహిళ అధ్యక్షులు కన్నమ్మ, లక్ష్మ,రూపవతిలు పాల్గొన్నారు . జెఏసి నాయకులు మన్మధరావు, రామస్వామి, కాంతారావు, ప్రసాద్, పురోత్తం, సత్యరావు తదితర జెఏసి నాయకులు సంఘీభావం తెలిపారు.

అలాగే సీతంపేటలోని కిల్లాడ, దారపాడు, కోడిస, కుసిమి గ్రామలో జరిగిన గ్రామ సభలను స్థానిక సర్పంచులు, ఎంపిటిసిలు, స్థానిక ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో బహిష్కరించారు. కుసిమి గ్రామసభకు పాలకొండ తెలుగు దేశం నియజవర్గం ఇంచార్జ్ నిమ్మక జయకృష్ణ హాజరయ్యారు. అయితే బహిష్కరణ పై సర్ది చెప్పేందుకు ప్రయత్నించగా కులం కోసము పోరాడుతున్నామని స్థానిక గిరిజన నేతలు ఎదురు తిరగడంతో గ్రామసభ రద్దయింది. గ్రామసభలకు ప్రత్యేక అధికారి భవాని శంకర్, ఎంపిడిఓ రాధాకృష్ణ, సీడీపీవో నాగరాణి, ఏఇఇలు మూర్తి సంగమేసు, రవికుమార్ కార్యదర్శులు తదితర అధికార బృందం పాల్గోంది.

సంపూర్ణ పారిశుద్ధ్యంతోనే ఆరోగ్యం

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్: సంపూర్ణ పారిశుద్ధ్యంతోనే ఆరోగ్యం సాధ్యపడుతుందని అందులో భాగంగానే ప్రభుత్వం చేపడుతున్న వ్యక్తిగత మరుగుదొడ్లు ప్రతి ఒక్కరూ నిర్మించు కోవటం సామాజిక బాధ్యతగా గుర్తించాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.వి.ఎస్ ప్రసాద్ అన్నారు. కొత్తపేట జంక్షన్ నుంచి కోటబొమ్మాళి బస్టాండ్ వరకు మెయిన్‌రోడ్డు పై విద్యార్థులు ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి సమాజానికి పట్టిపీడుస్తున్న మురికిని వదిలి పారిశుద్ధ్యం వైపు అడుగులు వేసి ఆరోగ్యంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అరింగి అప్పన్న, హనుమంతు మల్లేసు, రాజ సురేష్, సూర్యనారాయణ, ఇంద్ర కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్



శ్రీకాకుళం, న్యూస్‌లీడర్: ప్రభుత్వ మహిళా కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్ కుమారి కె. కరుణ వప్పంగి గ్రామంలో (ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్) ప్రత్యేక సేవా శిబిరంలో రెండవరోజు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా వప్పంగి హైస్కూల్ ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ లక్ష్యాలు-ఉద్దేశాలు అనే అంశం మీద కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా॥ ఎంఆర్ జ్యోతి ఫ్రెడరిక్ ఉపన్యసించారు. అలాగే బహిరంగ మల విసర్జన వల్ల కలిగే అనర్థాలను గురించి తెలియజేస్తూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు కుమారి, కరుణ, డా॥ కె.జ్యోతిలక్ష్మీ వప్పంగి పరిసర ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించారు.

జన్మభూమితోనే గ్రామాల్లో సమస్యలు పరిష్కారం



సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న తహశీల్దార్

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత క్రమంగా చేపడుతున్న జన్మభూమి కార్యక్రమంతోనే గ్రామాల్లోని సమస్యలు పరిష్కారమవుతాయని కోటబొమ్మాళి తహశీల్దార్ వాన శివబ్రహ్మానందం, స్థానిక ఎంపిడిఓ ఎం. రేణుక అన్నారు. మండలంలో జరిగిన జర్జంగి, దుప్పలపాడు, తాటిపర్తిలో జరిగిన జన్మభూమి సభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి అధికారి మీ ఊరుకు వచ్చి మీ సమస్యలు పరిష్కరించే కార్యక్రమమే జన్మభూమియని అన్నారు. దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు. అలాగే మీ పంచాయతీల్లో ఉన్న ఇంటికి ఇక మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. దీనికి ప్రభుత్వం నుంచి రూ. 15వేలు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ సందర్భంగా అర్హులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఇంకా ఎవ్వరికైన రేషన్‌కార్డులు, సామాజిక పింఛన్లు అర్హులకు రాకపోతే దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అలాగే అంగన్వాడీ కేంద్ర పరిధిలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖాధికారి ఎస్.శ్రీనివాస రావు, ఏపీఓ జి. హేమసుందరరావు, విద్యుత్‌శాఖ ఏఈ ఎ. చంద్రశేఖరావు, ఎం.ఇ.ఓ టి.నారాయణరావు, ఐసీడీఎస్ పీఓ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

మెట్రో పిల్లర్ కూలిందన్న వార్తతో...



బెంగళూర్ : నమ్మ మెట్రో మరోసారి వార్తల్లో నిలిచింది. అయితే ఈసారి ఫేక్ వీడియో వాట్సాప్‌లో వైరల్ కావటంతో మైసూర్ నగరం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. మైసూర్ సమీపంలో మెట్రో పిల్లర్ కూలిందంటూ కొన్ని దృశ్యాలు వాట్సాప్‌లో వ్యాపించాయి. దీనికి తోడు కొన్ని స్థానిక ఛానెళ్లు కూడా దాన్ని బ్రేకింగ్ న్యూస్ అంటూ ప్రసారం చేయటంతో ఆ వార్త ఒక్కసారిగా దావానంలా పాకింది. దీంతో ప్రజల్లో భయాందోళనలు చెలరేగి తమ బంధు మిత్రుల క్షేమ సమాచారాల గురించి ఆరా తీయటం మొదలు పెట్టారు. ఈ క్రమంలో నగరంలో ఫోన్ సర్వీసులకు కాసేపు అంతరాయం కూడా కలిగింది. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన పోలీస్ శాఖ, బెంగళూర్ మెట్రో రైల్వే అధికారులు అదంతా అసత్యప్రచారమని, వందతులు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జరిగిందేంటంటే...

గత శనివారం రాత్రి నయుందహళ్లి వద్ద నిర్మాణంలో ఉన్న ఓ పిల్లర్‌ను ఒక ట్రక్కు ఢీ కొట్టింది. దీంతో ఆ పిల్లర్ స్వల్పంగా దెబ్బతింది. ప్రమాదంలో ట్రక్కు డ్రైవర్ కూడా గాయాలతో బయటపడ్డాడు. అయితే ఇది మైసూర్ రోడ్ మెట్రో స్టేషన్ వద్ద జరిగిందంటూ వార్త వైరల్ కావటం ఇక్కడ కొసమెరుపు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ
విశాఖపట్నం
శనివారం 6-1-2018

విద్యార్థులకు దుస్తులు, బూట్లు అందజేత

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ప్రజల సౌలభ్యం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీవీఎంసీ జనన మరణ సబ్‌రిజిస్ట్రార్ బుద్ద మహాలక్ష్మీ నాయుడు పిలుపునిచ్చారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా అగనంపూడి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి వివిధ సమస్యలను పరిష్కరించే ఓ చక్కని కార్యక్రమం జన్మభూమి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ ఈగల చిన్నరమణ, హెచ్.ఎం. కె. శ్రీనివాస్, ఉపాధ్యాయులు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

80వేల చెక్కును అందించిన ఎమ్మెల్యే గణబాబు



ఎన్.ఎ.డీ.,న్యూస్‌లీడర్: ఇటీ వలే రహదారి ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులకు పశ్చిమ నియోజకవర్గం గణబాబు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు మరియు ఉత్తర్వులను గోపాలపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ మేరకు మర్రిపాలెం మెయిన్ రోడ్డు ప్రాంతానికి చెందిన భవాని ప్రసాద్ పాత్రో "21 " ఇటీవలే రహదారి ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గణబాబు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎనభై వేల చెక్కును గురువారం ఉదయం ఎమ్మెల్యే నివాసం వద్ద మృతుని కుటుంబ సభ్యులకు చెక్కును అందించారు. కుటుంబంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న ధృడ సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈ సహాయాన్ని అందచేశామని ఎమ్మెల్యే తెలిపారు .ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యవంతమైన సమాజమును , అభివృద్ధి సాధ్యం సాధ్యమని శారీరకంగా మానసికంగా ఆరోగ్యం ఉంటేనే ఉల్లాసంగా ఉత్సాహంగా జీవించ గలమని ఎం ఎల్ ఏ ఈ సందర్భముగా అన్నారు. కార్యక్రమంలో టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి పాలమర శెట్టి శ్రీనివాస్, వార్డు కార్యకర్తలు పాల్గున్నారు.

ఘనంగా గ్యార్వి షరిఫ్

చందనోత్సవ వేడుకలు



మస్జిద్‌లో ఖురాన్ పఠిస్తున్న చిన్నారులు

ఎన్.ఎ.డీ.,న్యూస్ లీడర్: గ్రేటర్ విశాఖ 40వ వార్డు పరిధి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నగర్ మస్జిద్ -ఈ -అల్ ఖాదిర్ అధ్వర్యంలో గ్యార్వి షరిఫ్ చందనోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు గ్యార్వి షరిఫ్ చందనోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం మస్జిద్ ప్రాంగణంలో చిన్నారులు ఖురాన్ పఠించారు . కార్యక్రమంలో బాగంగా వేకువ జామున ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజులు చేసారు. అనంతరం సాయంత్రం వార్డు పరిధి వివిద ప్రాంతల్లో ర్యాలీ నిర్వహిస్తామని ఉర్స్ కమిటి అధ్యక్షులు షేక్.నూరి తెలియజేసారు. కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఉస్మాన్ అలీ, ఉపాధ్యక్షులు మహమ్మద్ సర్వర్, కార్యదర్శి అన్వర్ వలి, సభ్యులు మున్నా, జిలానీ, ఖాజా నిజాముద్దీన్ స్థానిక ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గున్నారు.

అభివృద్ధి ఘనత చంద్రబాబుదే..

ప్రభుత్వ విప్ పి.గణబాబు

మల్కాపురం, న్యూస్‌లీడర్: మల్కాపురం జీవీఎంసి 49 వార్డు త్రినాధ పురంలో గురువారం జరిగిన 5 వ జన్మభూమి మాఊరు కార్యక్రమం ముందుగా గర్భిణీ స్త్రీ లకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు అనంతరం జీవీఎంసి కమీషనర్ మాట్లాడుతూ ప్రతి ఒకరు నగరాన్ని శుభ్రంగా ఉంచాలి అని ప్రతి రోజు మా సిబ్బంది మీ ఇంటింకి వచ్చినప్పుడు తడి పొడి వేరు వేరు గా సిబ్బంది ఇవ్వాలి అన్నారు .ప్రభుత్వము పేద ప్రజలకు 4000 గృహాలు మంజూరు చేయడం జరిగింది అని ఎమ్మెల్యే గారు గృహాలు లకు అచ్చినా యుడు తోట చూపించారు అని అన్నారు. యూసీడీ ఏ పీడీ. చిట్టిబాబు పీహెడీ 294 పెన్షన్స్ ఓడీపీ పెన్షన్స్ 594 , వితంతు పెన్షన్స్ 854 వచ్చాయి అన్నారు ఈ కార్యాక్రమం నాకు తెలుగుదేశం పార్టీ 49 వార్డు అధ్యక్షుడు మజ్జి సోమేశ్ శ్రీలక్ష్మి జోగి , ఏ స్.ఓ భీమశంకర్ పాల్గున్నారు.

వైకాపా సంక్రాంతి వేడుకల్లో ముగ్గుల పోటీలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: వైఎస్ఆర్ పార్టీ అధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో భాగంగా 9వ వార్డులో స్త్రీలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ తూర్పు నియోజకవర్గ ఇంఛార్జ్ వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు ఉపయోగపడే పనులు వైఎస్ఆర్‌సీపీ చేపడుతోందని, స్వార్థ ప్రయోజనాల కోసం టీడీపీ తప్పుడు దారులలో నడుస్తోందని విమరిశంచారు. కోడిపందాలు, బ్రాందిషాపుల నిర్వాహణలో టీడీపీ ఎమ్మెల్యే నిమగ్నమై ఉంటున్నారని ఎద్దేవా చేశారు. ముగ్గుల పోటీ విజేతలకు వంశీకృష్ణ రూ. 5000 నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నడింపల్లి కృష్ణంరాజు, అధ్యక్షుడు అప్పొరి గిరిబాబు, మహిళా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, పల్లా శ్రీనివాస్, భగాతి ఉమ, మధు, మొల్లి అప్పారావు, శివరామకృష్ణ, మూర్తి యాదవ్, అచ్చుతరావు, పోలిరెడ్డి, రామ్మోహన్, ముగడ సురేష్, పోలరత్నం, రఘు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలతో చెలగాటం..

పట్టించుకోని జివియంసి అధికారులు

గాజువాక: న్యూస్ లీడర్: డబ్బు సంపాదనే లఖ్యంగా వ్యాపార స్వలాభం కొరకు ఎదుటివారి ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఎంతకైనా తెగిస్తున్నారు. ప్రమా ధమని తెలిసినా వెనకాడే పరిస్థితులు లేకుండా పోతున్నాయి. ఎంత ప్రమాధకర మంటే ఏసమయంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులమధ్య ఫుట్ పాత్‌ల వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ పార్మర్లను ఆనుకొని వ్యాపారాలు సాగుతున్నాయి. ప్రధానంగా కొత్త గాజువాక నుండి పాత గాజువాక వరకూ పాదచారుల సౌకర్యం కొరకు జీవియంసి నిర్మించిన ఫుట్ పాత్‌లను అధికారుల కనుసన్నల్లో ఆక్రమించుకుని వ్యాపారులు వారి వ్యాపారాలు సాగిస్తూ పాదచారులను రోడ్డుమీదకి నెట్టి ముప్పు తిప్పలు పెడుతూ ప్రమాధాలకు గురిచేస్తున్న సంఘటనలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇంత జరుగుతున్నా .జివియంసి అధికారుల్లో మాత్రం చలనం లేకపోవడం దారుణంగా చెప్పవచ్చు. జివియంసి అధికారులు, ఫుట్ పాత్ వ్యాపారులు కుమ్మక్కైన చేస్తున్న ఐధా అక్రమ వ్యాపారంగా సామాన్యులు సైతం వాపోతున్నారు. ఇది ఒకప్రక్క అయితే మరో ప్రక్క విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లను ఆనుకొని విద్యుత్ తీగలకు సైతం వస్త్రాలు వేలాడదీసి మరి వ్యాపారాలు సాగిస్తున్నారు. ఏసమయంలో ట్రాన్స్ ఫర్మార్ పేలినా, ఎటువంటి ఇనుప ఊచ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల తీగలకు తగిలినా ఏం ప్రమాధం ముంచుకొస్తుందోనని పాదచా రులు, కొనుగోలు దారులు ఆందోళన చెందుతున్నారు. కనీసం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఉన్న చిరువ్యా పారాలనైనా తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని పాదచారులు విన్నవిస్తున్నారు. ఏదైనా ప్రమాధం జరిగి ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లితే ఎవరు భాధ్యత వహిస్తారని అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ మధ్యకాలంలో గాజువాకలో గల వస్త్ర దుఖాణం వద్ద ట్రాన్స్ ఫార్మర్ తీగ తగిలి సెక్యూరిటీ గార్డు మృతి చెందిన సంఘటనను ప్రజలు ఇంకామరువక ముందే మరో ప్రమాధం ఎక్కడజరుగుతుందోనని భయం గుప్పెట్లో రోడ్లపై నడుస్తున్నారు. ట్రాన్స్ ఫార్మర్ పేలితే ఎంత ప్రమాధం జరుగుతుందోనని తెలిసినా ఇలా ఎదుటివారి ప్రాణాలతో చెలగాటం ఆడే పరిస్థితులు గాజువాకలో ఎందుకు చోటు చేసుకొంటున్నాయనేది కోటానుకోట్ల అర్ధం కాని ప్రశ్నగా మిగులుతుంది. ఒక ప్రక్క పండుగల సీజన్ కావడం, షాపింగ్ చేసేందుకు వచ్చే జనాలతో రోడ్లు కిటకిటలాడుతూ ఉంటాయి. అటువంటి సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఎటువంటి ప్రమాధం సంభవించినా వందలమంది ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాధం పొంచి ఉందనేది వ్యాపారులే కాకుండా జనాలు ఆందోళన చెందుతుంటే అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరుపై ప్రజల వద్ద నుండి పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జివియంసి అధికారులు కనీసం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద చేస్తున్న చిరువ్యాపార దుఖాణాలను తొలగించి ట్రాన్స్ ఫార్మర్ల చుట్టూ ఇనుప కంచె వేయాలని ఎటువంటి వ్యాపారాలు నిర్వహించకుండా చూడాలని వారు విన్నవిస్తున్నారు. మరి అధికారుల పాత్ర ఏవిధంగా ఉంటుందో వేచి చూడాల్సిందే..!



విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద వస్త్ర వ్యాపారాలు కొనసాగుతున్న

స్వఛ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యం

ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: బహిరంగ మల, మూత్ర విసర్జన లేని స్వచ్ఛమైన సుందరమైన ఆంధ్ర ప్రదేశ్‌ను స్థాపించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమని గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాస్ అన్నారు. స్థానిక చైతన్య డిగ్రీ పీజీ కళాశాల, జాతీయ సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలో జన్మ భూమి-మావూరి కార్యక్రమంలో భాగంగా బహిరంగ మల మూత్ర విసర్జన లేని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్‌పై నిర్వహించిన భారీ ర్యాలీని ఆయన ప్రారంభిస్తూ బహిరంగ మల మూత్ర విసర్జన వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని, మహిళల ఆత్మగౌరవానికి భంగం కలుగుతోందని, అనేక వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని అన్నారు. జాతీయ సేవా పథకం కార్యకర్తలు, విద్యార్థులు వ్యక్తిగత మరుగుదొడ్ల ఉపయోగంపై ప్రజలను చైతన్య పరచాలని కోరారు. ర్యాలీ ప్రారంభ సమావేశంలో స్థానిక తెలుగుదేశం నాయకుల కాకి గోవిందరెడ్డి, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఈపీయస్ భాగ్యలక్ష్మి, చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ డా.చంద్రమహాలక్ష్మీ, డీన్ ఎం.ఎల్.నరసింహం, కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు వై.వి.యస్.లక్ష్మీ, రాధ, నివేదిత, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో జాతీయ సేవా పథకం కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు సంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి

తిప్పల చినఅప్పారావు



గాజువాక: న్యూస్ లీడర్: తెలుగు ప్రజల గుండె చప్పుడు సంక్రాంతిని భారత దేశంలో ఘనంగా నిర్వ హిస్తూ ఉంటారని గాజువాక వర్తకసంఘం అధ్యక్షులు తిప్పల చిన అప్పారావు తెలిపారు. కార్యక్రమంలో బాగంగా పెదగంట్యాడ వర్తకసంఘం అధ్వర్యంలో పెదగం ట్యాడ కులుకూరి మంగ రాజు సభాధ్యక్షతన సక్రాంతి సంభరాల ను ప్రారంభించారు. ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సం వత్సరంలో వచ్చే మొట్టమొదటి పండుగ, తెలుగువారిని సంతోషపరిచే పండుగ సంక్రాతి అని తెలిపారు. గ్రామాల్లో తెలుగుతనం ఉట్టిపడే సంబరాలకు పుటినిల్లు సంక్రాతి అని తెలిపారు. చిన్నా, పెద్ద అని తేదా లేకుండా, ధనిక, బీద అనే తారతమ్యం లేకుండా అందరూ కలిసి జరుపుకునే పండుగ సంక్రాతి అని తెలిపారు. అనంతరం పెదగంట్యాడ కళాసీలకు సంక్రాంతిని పురస్కరించుకుని దుస్తులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులుపి ఆనందరావు, పూసర్ల వెంకటేశ్,పిపిఎస్ నాగేశ్వరరావు,శ్రీను, చిన్నారావు, అప్పారావు, తాతారావు తదితరులు పాల్గోన్నారు.

నెల్లిముక్కులో జన్మభూమి- మాఊరు



గాజువాక: న్యూస్ లీడర్: రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వ పథకాలు నేరుగా ఉందించేందుకు ప్రవేశపెట్టిన కార్యక్రమమే జన్మభూమి- మాఊరు అని స్థానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం 51,52 వార్డులకు నెల్లిముక్కు రామాలయం వద్ద 5 వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జెడ్పీ ఆర్ సోమన్నారాయణ అధ్యక్షతన ముందుగా జన్మభూమి ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కల జన్మభూమి- మాఊరు కార్యక్రమమని ఆయన తెలిపారు. గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చేసే క్రమంలో ప్రజలను భాగసామ్యం చేసే కార్యక్రమం జన్మభూమి అని తెలిపారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందించాల్సిన భాద్యత అటు అధికారులు, ప్రజా ప్రతినిదులమైన తమపై ఉందని తెలిపారు. నేటి నుండి 11వ తేదీ వరకూ గాజువాకలో ఉన్న అన్నివార్డుల్లో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కార్యక్రమం ప్రత్యేక అధికారి డి సకలా రెడ్డి, గాజువాక తాహశీల్దార్ వేణు గోపాల్, పెదగంట్యాడ తాహశీల్దార్ పార్వతీసం, ఎయంహెచ్‌ఓ జయరాం, పులి రమణారెడ్డి, పల్లా చిరంజీవిచ గంధం శ్రీనివాస్, కొన చినఅప్పారావు, వివిధ శాఖల అధికారులు, వార్డు ప్రజలు, నాయకులు పాల్గోన్నారు.

రూ.10లక్షల చంద్రన్న బీమా పంపిణీ



గోపాలపట్నం న్యూస్ లీడర్ :ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విశాఖ 68 వ వార్డు, గోపాలపట్నంకు చెందిన జోస్యుల సుశీల కుటుంబానికి రూ 5 లక్షల చంద్రన్న బీమా చెక్కును ప్రభుత్వ విప్ పెతకంశెట్టి గణబాబు అందచేశారు. అదే విధంగా కొండవాలు నుండి జారిపడిన రాజేటి రాము కుటుంబానికి కూడా రూ 5 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధాంగా 15 రూపాయిలకే చంద్రన్న బీమా పథకం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల గుండెల్లో నిలిచిపోతారన్నారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి అకస్మాత్తుగా మరణిస్తే కుటుంబ పరిస్థితి దయనీయంగా ఉంటుందని, అటువంటి వారికి చంద్రన్న బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని గణబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మృతుల కుటుంబ సభ్యులు, పలువురు దేశం నేతలు, కే.వి. బాలసుబ్రహ్మణ్యం, సత్య రాజు, బొడ్డేటి ఉమ, అలజంగి కనక కుమార్ తదితరులు పాల్గొన్నారు. సభాధ్యక్షుడు సత్తిరాజు మాట్లాడుతూ స్వచ్ఛాంధ్రప్రదేశ్ అందరి లక్ష్యం కావాలన్నారు. అందరూ సహకరిస్తే ముఖ్యమంత్రి స్వచ్ఛాంధ్రప్రదేశ్ కల సాకారమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర టిడిపి కార్యదర్శి కె.వి. బాల సుబ్రహ్మణ్యం, పిడుగు మంగలక్ష్మి, మూర్తి పట్నాయక్, కాపు సూర్యకుమారి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ మన్యంలో వివేకానంద సంస్థ

సేవా కార్యక్రమాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: స్వామి వివేకానంద 155 వ జయంతిని పురస్కరించుకొని నగరంలోని శ్రీస్వామి వివేకా నంద స్వచ్ఛంద సేవా సంస్థ పలు సేవా కార్యక్రమాలను నిర్వ హించింది. ఏజెన్సీలోని అరుకు, పాడేరు, ప్రాంతాలలోని అనా ధశ్రమాలలో చిన్నారులకు నూతన వస్త్రాలు, నోటు పుస్తకాలు, డ్రాయింగ్ పుస్తకాలు, కంపాస్ బాక్సులు, పలకలు, పంపిణీ చేశారు. పాడేరు లోని మఠం కళ్యాణి ఆశ్రమంలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ దాతల వద్ద సేకరించిన బట్టలను ఏజెన్సీ ప్రాంతాలలో పలువురికి అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రేమ సమాజం సెక్రటరీ మట్టపల్లి హను మంతరావు, మట్టపల్లి అవినాష్‌లు సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.అగర్వాల్, సూరాడ అప్పారావు, రాజేశ్వరి, శకుంతుని రాజు పాల్గొన్నారు.

సురేష్ స్కూల్ ఘటనలకు బాధ్యులెవరు?



విజయనగరం, న్యూస్‌లీడర్: రాష్ట్రంలోని ప్రైయివేటు పాఠశాలలు, కళాశాలల్లో కనీస సౌకర్యాలు లేవని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ బుఖారీ బాబు, జిల్లా గౌరవ అధ్యక్షుడు బంకురు జోగినాయుడు, నల్లా బాలకృష్ణా రావు అన్నారు. పార్వతీపురం సురేష్ స్కూల్‌లో జరిగిన సంఘటన సందర్భంగా వీరు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రయివేట్ విద్యా సంస్థలు తల్లిదండ్రుల వద్ద నుండి అధిక మొత్తాలలో అనధికారికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, వసతులు మాత్రం అరకొరగా ఉంటున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు జన్మభూమి, మరుగు దొడ్ల నిర్మాణం, వనం మనం, ఆన్‌లైన్ విధులు, ర్యాలీలు, సమీక్షలు, ప్రచార కార్యక్రమాలు వంటివి ఎన్నో ఉంటాయని, దీంతో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల పట్ల ఆసక్తి చూపడంలేదని అన్నారు. సురేష్ స్కూల్ వంటి సంఘటనలకు రాష్ట్ర ప్రభుత్వ అధికార యంత్రాంగమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

డీసీఐ కార్మిక పోరాటానికి మెడికల్ రెప్‌ల మద్దతు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ) ప్రవేటీకరణను వ్యతిరేకిస్తూ డీసీఐ కార్మికులు చేస్తున్న ఉద్యమానికి రాష్ట్ర మెడికల్ రిప్రజెం టేటివ్‌ల సంఘం మద్దతు తెలిపింది. సంఘం జిల్లా అధ్యక్షులు కె.రాజేశ్వ రరావు సారధ్యంలో ఒక బృందం డీసీఐ వద్ద సమ్మె చేస్తున్న కార్మికులను కలిసి సంఘీభావం ప్రకటించారు. జిల్లా కార్యదర్శి కె.సంతోష్‌కుమార్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ రంగ సంస్థ లను ప్రైవేటు వ్యక్తులకు కారు చౌకగా కటబెట్టే పనులు మొదలయ్యాయన్నారు. రాష్ట్ర కార్యదర్శి కె.వి.పి. చంద్ర మౌళి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల వల్లే విశాఖ పట్నం ఇంతగా అభివృద్ధి చెందిందని, ఈ సంస్థలు ప్రైవేటు వ్యక్తులు చేతుల్లోకి వెళితే విశాఖ జిల్లా అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. సంస్థలను రక్షించుకోవల సిన భాధ్యత ప్రజలందరూ వహించాలని, ప్రజా ఉద్యమాలే దీనికి సరైన పరిష్కారమని ఆయన పేర్కొ న్నారు. జాతీయ కార్యదర్శి టి.కామేశ్వరరావు మాట్లా డుతూ ప్రభుత్వ రంగాన్ని కాపాడటమే నిజమైన దేశభక్తి అని, డీసీఐ కార్మికులు చేస్తున్న పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహాయ కార్యదర్శి డి.స్రవంత్, శ్రీకాంత్‌లు హాజరయ్యారు.

ఉక్కు వాటాల విక్రయం తగదు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న విశాఖ స్టీల్ వాటాల విక్రయ ప్రతిపాదనను మోడీ ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ గ్రేటర్ విశాఖ నగర కమిటీ కార్యదర్శి డాక్టర్ బి. రంగారావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో 10 శాతం పెట్టుబడుల ఉపసంహారణ ప్రతిపాదనకు ఆర్ధిక వ్యవ హారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపిందన్న కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రకనను సీపీఐ గ్రేటర్ విశాఖ నగర కమిటీ తీవ్రంగా ఖం డిస్తోం దన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలను ప్రతి ఒక్కరూ ఖండిస్తూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

నిందితుడి కోసం పోలీసుల గాలింపు



ఎన్.ఎ.డీ, న్యూస్‌లీడర్: పలు కేసుల్లో నిందితునిగా ఉన్న ఎన్.ఎ.డీ కొత్త రోడ్ ప్రాంతానికి చెందిన పరస చిన్న రమణారావు పలుకేసుల్లో నిందితుడిగా ఉన్నాడు . అతడిపై ఎయిర్ పోర్ట్ పోలిస్ స్టేషన్ లో పలు కేసులు నమోదు అయ్యాయి. 2015 సంవత్సరం జులై నెలలో చీటింగ్ కేసుతో పాటుగా బార్యను వేధిస్తున్నకేసునమోద య్యింది .వృత్తి రీత్యా కారు డ్రైవర్ గా పనిచేస్తూ వుంటాడని కేసు నమోదైన ప్పటినుండి అతడి ఆచూకీ గురించి తీవ్ర ప్రయత్నాలు చేశామని పశ్చిమ ఏసిపి లంక అర్జున్ తెలిపారు.

ఈమేరకు ఎన్ .ఏడీ కొత్త రోడ్ ఆంధ్ర బ్యాంకులో నిందితుడి బ్యాంక్ అకౌంట్‌ను పరిశీలించామని అయితే నాటి నుండి నేటి వరకు ఎటువంటి లావాదేవీలు జరగ నట్లుగా గుర్తించామన్నారు.

నిందితుని ఎవరైన గుర్తిస్తే సమీప పోలిస్ స్టేషన్ లో గాని లేక నేరుగా 9440796008 , 9440904350 ఈ నంబర్లకు సమాచారం అందించాలని ఈసందర్భంగా ఆయన కోరారు.

అర్జీల పరిష్కారాల్లో వేగమేది..?

సంతృప్తి 49శాతం మాత్రమే..!
ఒక్క ఫిర్యాదు కూడా పెండింగ్ ఉంచొద్దు
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: 4వ రోజు జన్మభూమి నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు అర్జీల పరిష్కారంపై సంతృప్తిగా ఉన్నారా అంటే 49శాతం మాత్రమే అవునని, 51శాతం లేదని అంటున్నారంటే ఫిర్యాదుల పరిష్కారం మరింత వేగం పుంజుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజలనుంచి అందుతున్న ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలని సీఎం ఆదేశించారు.శుక్రవారం విశాఖపట్నం నుంచి జన్మభూమి నోడల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు,జిల్లాల కలెక్టర్లు,ప్రజాప్రతినిధులతో సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మూడురోజులు జన్మభూమి బాగా జరిగిందని, ఇదే స్ఫూర్తిని రాబోయే 7రోజుల్లో కూడా చూపించాలని, జన్మభూమి ప్రపంచం మొత్తం ఆకర్షిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 80 శాతం సంతృప్తి ప్రజల్లో రావాలి, సానుకూలత సాధించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. 15శాతం వృద్ధిరేటు రాబోయే 15ఏళ్లు కొనసాగించాలని, ప్రతి శాఖ సామర్థ్యం పెరగాలని, పనితీరు మరింత మెరుగుపడాలని ఆకాంక్షించారు. "ప్రజలనుంచి అందే ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలి.ఒక్క ఫిర్యాదు కూడా పెండింగ్ ఉండకూడదు. 11వ తేదీకల్లా అన్ని ఫిర్యాదులు రియల్ టైంలో పరిష్కరించాల"ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అధికారులు,ఉద్యోగుల్లో మరింత అవగాహన పెరగాలన్నారు.సాధికారమిత్రల సహకారంతో ఫిర్యాదుదారులను గుర్తించాలన్నారు. జనవరి వరకు 7,78,422 ఫిర్యాదులు పెండింగ్ ఉన్నాయని, ఈ జన్మభూమి 3రోజుల్లో 3,77,863 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. పింఛన్ల అర్జీలను త్వరితగతిన అప్ లోడ్ చేయాలన్నారు. హవుసింగ్ 28,000, సివిల్ సప్లయిస్ 22,000, పెన్షన్లు 11,380, ఇళ్లపట్టాల కోసం 10,134 అర్జీలు వచ్చాయని గుర్తుచేశారు. అభివృద్ధిపై ప్రజల్లో స్పష్టత ఉంది,అవగాహన ఉందంటూ, అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే స్థాయికి చేరుకోవాలన్నారు.

పాక్‌కు మరో గట్టి షాకిచ్చిన ట్రంప్



న్యూయార్క్ :

పాకిస్థాన్ విషయంలో ఇకపై కఠినంగా వ్యవహరించాలని అమెరికా నిర్ణయించుకున్నట్లుంది. అందుకే ఆర్థిక సాయాన్ని నిలిపివేస్తున్నట్లు మొన్నీమధ్యే ప్రకటించింది. ఈ మేరకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇంతకాలం వెర్రోళ్లని చేసింది చాలూ... అంటూ స్వయంగా ట్వీట్ చేయటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

ఇక ఇప్పుడు వెనువెంటే అమెరికా.. పాక్‌కి మరో దెబ్బ వేసింది. భద్రతా సహకారాన్ని కూడా నిలిపివేస్తున్నట్లు మరో ప్రకటన చేసింది. ఈ మేరకు అమెరికా భద్రతా దళ అధికార ప్రతినిధి హెథర్ నౌవర్ట్ మీడియా ఎదుట ప్రకటన చేశారు. "ఇకపై పాకిస్థాన్‌కు ఆయుధాల సరఫరా, భద్రతకు సంబంధించి ఇతరత్రా సహకారాన్ని నిలిపివేయాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించింది. ఉగ్రవాదాన్ని నిర్మూలించటంలో గత కొన్నేళ్లుగా పాక్ పూర్తిగా విఫలమవుతూ వస్తోంది. పైగా అమెరికా భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసేవారికి పాక్ సాయం అందించటం ఖండించదగ్గ అంశం. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం " అని ఆమె ప్రకటించారు.

ఈ ప్రకటనపై మరో భద్రతాధికారి వివరణ ఇచ్చారు. 2016కుగానూ పాక్‌కు మంజూరు చేసిన మిలిటరీ ఫండ్‌ను నిలుపుదల చేస్తూ ఇది వరకే ఆదేశాలు జారీకాగా, తాజా ఉత్తర్వుల నేపథ్యంలో ఇకపై పాక్‌కు ఎలాంటి ఆర్థిక, భద్రతా సహకారాలు అందబోవని ఆయన స్పష్టంచేశారు. అయితే ఈ విషయాన్ని కూడా పాకిస్థాన్ చాలా తేలికగానే తీసుకుంటుందని తాము భావిస్తున్నట్లు ఆయన పేర్కొనటం విశేషం.

ట్రంప్ ట్వీట్ తర్వాత స్పందించిన పాక్ అర్థరహితమైన వ్యాఖ్యలతో తమ దేశ గౌరవానికి భంగం కలిగించారంటూ బదులివ్వటం తెలిసిందే. ఉగ్రవాదంపై పోరులో పాక్ చేసిన త్యాగాలను డబ్బుతో వెలకట్టడం సాధ్యం కాదని.. అమెరికా సహాయ సహకారాలు లేకపోయినా తమ పోరాటం కొనసాగుతుందని స్వయంగా ఆ దేశ ప్రధాని షాహిద్ ఖాన్ ప్రకటించటం చూశాం.

కులభూషణ్‌ను ఎత్తుకుపోయింది ఉగ్రవాదులే





న్యూఢిల్లీ:

కులభూషణ్ జాదవ్‌ను కిడ్నాప్ చేసిన క్రమాన్ని భారత భద్రతా దళాలు గుర్తించాయి. పాకిస్థాన్‌కు చెందిన జైషే ఉల్ అదిల్ అనే ఉగ్రవాద సంస్థకు చెందిన ముష్కరులు జాదవ్‌ను కిడ్నాప్ చేసినట్లు గుర్తించారు. ఈ సంస్థ పాకిస్థాన్ సైన్యానికి అనుబంధంగా పనిచేస్తోంది. ఇరాన్‌లోని చాబహార్ పోర్టుకు 52 కిలోమీటర్ల దూరంలోని సర్బాజ్ పట్టణంలో జాదవ్‌ను కిడ్నాప్ చేశారు. జైషే ఉల్ అదిల్ సంస్థకు చెందిన ముల్లా ఒమర్ ఇరానీ అనే వ్యక్తి ఈ కిడ్నాపునకు పాల్పడినట్లు తేలింది. కిడ్నాప్ అనంతరం జాదవ్‌ను పాక్ సైన్యానికి అప్పగించారు.

ఎల్‌ఈటీకి అనుబంధంగా జైషే ఉల్ అదిల్


కులభూషణ్ జాదవ్‌ను కిడ్నాప్ చేసిన జైషే ఉల్ అదిల్ సంస్థ పాక్ సైన్యంతో కలిసి పనిచేస్తుంది. ముఖ్యంగా పాకిస్థాన్‌లోని బలోచ్ ఉద్యమాన్ని అణగదొక్కేందుకు ప్రయత్నిస్తోంది. ఉగ్ర గురువు హఫీజ్‌కు చెందిన జమాత్ ఉద్ దవా, లష్కరే తోయిబాకు అనుబంధంగా ఇరాన్‌లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థకు ఇరాన్‌లోని, బహ్రెయిన్‌లోని పాక్ దౌత్యకార్యాలయాలు నిధులను అందజేస్తున్నాయి. పాక్‌కు కృతజ్ఞతలు చెబుతూ జాదవ్ ప్రకటన విడుదలైన కొద్దిసేపటికే అతన్ని కిడ్నాప్ చేసిన వ్యక్తి వివరాలు బహిర్గతం కావడం గమనార్హం.

ఇరానే లక్ష్యంగా దాడులు

సున్ని వర్గానికి చెందిన జైషే ఉల్ అదిల్ సంస్థ పాక్ అవసరాల మేరకు ఇరాన్‌లో దాడులు నిర్వహిస్తుంటుంది. ఈ సంస్థను ఇరాన్ ఉగ్రసంస్థగా ప్రకటించింది. 26 ఏప్రిల్ 2017లో ఈ సంస్థ పది మంది ఇరాన్ భద్రతా సిబ్బందిని హతమార్చింది. ఆ తర్వాత దీనికి మూల సూత్రధారిని ఇరాన్ బలగాలు పాక్‌లోకి చొరబడి మరీ పట్టుకొచ్చి హతమార్చాయి. ఈ ఉగ్రసంస్థ బలూచిస్థాన్ కేంద్రంగా పనిచేస్తోంది.

అండమాన్‌లో అరుదైన చీమలు

న్యూఢిల్లీ :



అండమాన్ దీవుల్లో చీమ జాతికి చెందిన అత్యంత అరుదైన రెండు రకాల చీమలను శాస్త్రవేత్తలు తాజాగా గుర్తించారు. అండమాన్ ద్వీప సముదాయంలోని హావ్‌లాక్ ప్రాంతంలో పరిశోధనలు చేస్తున్న నేషనల్ సెంటర్ ఫర్ బయోలాజికల్ సైన్సెస్ (బెంగళూరు), జపాన్‌కు చెందిన ఒకినోవా సైన్స్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు వీటిని గుర్తించారు. కొత్తగా గుర్తించిన ఈ జీవులకు ప్రముఖ శాస్త్రవేత్తలైన కేవీఎస్, కృష్ణన్, జార్వాల పేర్లు వచ్చేలా.. టెట్రానియం క్రిష్ణాని, టెట్రానియం జార్వా అని నామకరణం చేశారు.

అండమాన్ దీవుల్లోని మొక్కలు, అక్కడ పెరిగే ఆకుకూరల మీద పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలు.. తొలిసారిగా చీమ జాతులకు చెందిన జీవులను గుర్తించారు. ఇవే కాకుండా ఇప్పటివరకే 50 రకాల చీమల జాతులను ఉనికిని గుర్తించినట్లు శాస్త్రవేత్తల బృందం సభ్యుడు గౌరవ్ అగ్వేకర్ చెప్పారు.

భవిష్యత్తులో దేశంలోని అన్ని రకాల చీమ జాతుల సమాచారాన్ని నిక్షిప్తం చేయాలని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. చీమ జాతుల్లో చాలావాటి గురించిన సమాచారం అందుబాటులో లేదన్నారు. వీటి గురించి సమాచారం నిక్షిప్తం చేస్తే భవిష్యత్‌లో పర్యావరణ, పరిణామ మార్పులకు సంబంధించిన పలు అంశాలకు ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

అలారం మోగలేదు... దొంగ ఆగలేదు

వెనిస్ ఎగ్జిబిషన్‌లో విలువైన భారత ఆభరణాలు చోరీ!



ఇటలీలోని వెనిస్ నగరంలో వెనెటియన్ ప్యాలెస్‌లో నిర్వహిస్తున్న 'ఏఐ థాని కలెక్షన్' ఎగ్జిబిషన్ నుంచి విలువైన భారతీయ వజ్రాభరణాలు చోరీకి గురయ్యాయి. ఎగ్జిబిషన్ చివరి రోజైన చెవి ఆభరణాలు మాయమైనట్లు పోలీసులు తెలిపారు. చోరీకి గురైన ఆభరణాలు మొఘలుల కాలం నాటి బంగారం, ప్లాటినమ్, వజ్రాలు పొదిగిన చెవి రింగులని వివరించారు. వీటి విలువ భారత కరెన్సీలో కోట్లాది రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం పదిగంటల సమయంలో ప్యాలెస్‌లోని సెక్యూరిటీ అలారం మోగిందని, ఆ వెంటనే ఆ ప్రాంతాన్ని సీల్ చేశామని పోలీసులు తెలిపారు. అయితే అప్పటికే దొంగలు మ్యూజియం నుంచి పరారయ్యారని వివరించారు. అలారం ఆలస్యంగా మోగేలా దొంగలు మేనేజ్ చేశారని, ఫలితంగా తప్పించుకోగలిగారని పేర్కొన్నారు. వారి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

సరిహద్దులో భారత సైన్యం గాలింపు

జమ్మూకశ్మీర్ :



రాజౌరిలోని నౌషెరా సెక్టార్ లో సరిహద్దు వెంబడి భారత సైన్యం గాలింపు చర్యలు చేపట్టింది. బాంబులు, ఐఈడీల కోసం బలగాలు గాలిస్తున్నాయి. బాంబులు, ఐఈడీల నిర్వీర్యం ద్వారా ముప్పు తలెత్తకుండా సైన్యం చర్యలు తీసుకుంటున్నది. ఉగ్రవాదులు, పాక్ సైన్యం కాల్పుల నేపథ్యంలో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. బుధవారం సాంబా సెక్టార్‌లో కాల్పులకు పాల్పడ్డ పాక్ రేంజర్లు.. భారత సైనికుడిని పొట్టనబెట్టుకున్న సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగా భారత బలగాలు.. పాక్ సైనిక శిబిరాలపై దాడి చేసి 10 మంది పాక్ రేంజర్లను హతమార్చింది.

పాక్‌లో ఆడేందుకు అనుమతివ్వండి

మేం అక్కడ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాం

ఢిల్లీ:

పాక్ వెళ్లి ఆడేందుకు తాము సిద్ధంగా ఉన్నామని.. అక్కడికి వెళ్లేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కోరుతోంది. భారత అంధుల క్రికెట్ జట్టు. జనవరి 7 నుంచి 21 వరకు దుబాయ్, పాకిస్థాన్ వేదికగా వన్డే ప్రపంచకప్ జరగనుంది. ఇందుకోసం గత నెల రోజులుగా భారత జట్టు బెంగళూరులో ప్రాక్టీస్ చేసింది.

టోర్నీ ప్రారంభానికి మరో మూడు రోజులు మాత్రమే సమయం ఉంది. షెడ్యూల్‌లో భాగంగా భారత జట్టు జనవరి 5న టోర్నీ కోసం దుబాయ్ బయల్దేరాల్సి ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా జట్టు సారథి అరవింద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యటనలో భాగంగా శుక్రవారం దుబాయ్ బయల్దేరాలి. ఒకవేళ పాక్ వెళ్లేందుకు ప్రభుత్వం అనుమతి ఇస్తే వాఘా సరిహద్దు మీదుగా అక్కడికి వెళ్తాం. పాక్‌లో ఆడేందుకు అనుమతి రాకపోతే దుబాయ్ వెళ్లి అక్కడే ఆడతాం' అని తెలిపారు. బౌన్సీ, స్లో, టర్నింగ్ పిచ్‌లపై సాధన చేసినట్లు అరవింద్ చెప్పారు. అనంతరం భారత అంధుల క్రికెట్ అసోసియేషన్ ఛైర్మన్ జీకే మహంతేష్ మాట్లాడుతూ.. 'పాక్ వెళ్లి ఆ గడ్డపై పాక్‌ను ఎదుర్కొనేందుకు అరవింద్ జట్టు సిద్ధంగా ఉంది. కానీ, ఈ టోర్నీ కోసం భారత జట్టు పాక్ వెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి దొరకలేదు' అని తెలిపారు.

కెనడావైపు హెచ్-1బీ వీసాదారుల పరుగులు



వీసా నిబంధనలను కఠినం చేసిన అమెరికా
ఇప్పటికే వీసా నిబంధనలను సరళీకృతం చేసిన ట్రుడావో

గ్రీన్ కార్డుల జారీని కఠినం చేయాలని, హెచ్ 1-బీ వీసాల గడువును పొడిగించరాదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక నిర్ణయాలు తీసుకున్న వేళ, ఆందోళనలో ఉన్న లక్షలాది మంది భారతీయ ఉద్యోగులకు ఇప్పుడు కెనడా ప్రత్యామ్నాయంగా కనిపిస్తోంది. ట్రంప్ ప్రతిపాదనలు అమలులోకి వస్తే, దాదాపు ఐదు నుంచి ఏడున్నర లక్షల మంది తట్టా బుట్టా సర్దుకుని ఇండియాకు తిరుగు ప్రయాణం కట్టాల్సిందే. ఈ నేపథ్యంలో నైపుణ్యమున్న భారత నిపుణులను తమ దేశానికి ఆహ్వానించాలన్న ఉద్దేశంతో కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడావో కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. ట్రుడావో ఆలోచనలపై బ్లూమ్‌బర్గ్ ఇటీవల "హైటెక్ వీసాలపై ట్రంప్ నిర్లక్ష్యం.. ట్రుడస్ స్వాగతం" పేరిట ఓ రిపోర్టును కూడా విడుదల చేసింది. విదేశీయుల నిబంధనలను సరళీకృతం చేయడంతో పాటు, వీసా కోసం దరఖాస్తు చేసుకున్న పది రోజుల్లోనే మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలని కెనడా సర్కారు నిర్ణయం తీసుకుందని ప్రకటించింది. గత సంవత్సరం జూన్ నుంచి సెప్టెంబర్ మధ్యకాలంలో 2 వేల మందికి వీసాలను జారీ చేసిందని, అమెరికాను వీడాలని భావించే వారికి ఇప్పుడు కెనడా స్వర్గధామంలా కనిపిస్తోందని పేర్కొంది.

ఇక యూఎస్ ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు భారత ఉద్యోగులపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయని ఈ నివేదిక అభిప్రాయపడింది. దాదాపు పదేళ్లుగా ఎంతో మంది ఇండియన్స్ గ్రీన్ కార్డులను పొందేందుకు వేచి చూస్తున్నారని, వారందరిపైనా ట్రంప్ నిర్ణయాలు ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తున్నాయని, సుమారు 10 లక్షల మంది గ్రీన్ కార్డు కోసం వేచి చూస్తున్నారని వెల్లడించింది. ఇదిలావుండగా, గ్రీన్ కార్డు పొందలేని కొందరు ఇప్పుడు యూఎస్ ఆఫర్ చేసే ఈబీ-5 వీసా కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. 5 లక్షల డాలర్లను పెట్టుబడిగా పెట్టడంతో పాటు 10 మంది అమెరికన్లకు ఉద్యోగాలు ఇస్తే, గ్రీన్ కార్డుతో సమానమైన అవకాశాలు లభించే ఈబీ-5 వీసాను పొందవచ్చన్న సంగతి తెలిసిందే.

రాఖీ సావంత్‌పై హనీప్రీత్ తల్లి దావా



హరియాణా:

పంచకుల అల్లర్ల కేసులో డేరా అధినేత గుర్మీత్ సింగ్ దత్త పుత్రిక హనీప్రీత్ సింగ్ అరెస్టైన సంగతి తెలిసిందే. తాజాగా హనీప్రీత్ తల్లి ఆశా తనేజా బాలీవుడ్ నటి రాఖీ సావంత్‌పై దావా వేశారు. తన కుమార్తె గురించి తప్పుడు వ్యాఖ్యలు చేస్తోందన్న నేపథ్యంలో రాఖీకి నోటీసులు పంపినట్లు ఆశా మీడియా ద్వారా వెల్లడించారు. నెల రోజుల్లో క్షమాపణ చెప్పాలని లేకపోతే రూ.5 కోట్లు జరిమానా చెల్లించాలని నోటీసులో పేర్కొన్నారు. గుర్మీత్, హనీప్రీత్ అరెస్టయినప్పుడు రాఖీ సావంత్ వీరి గురించి మీడియా ద్వారా మాట్లాడారు. తనకు గుర్మీత్ బాగా తెలుసని ఎప్పుడైనా ఆయన్ని కలవడానికి వెళ్తే ఎక్కడ గుర్మీత్‌కి దగ్గరవుతానోనన్న కారణంగా హనీప్రీత్ తనను రానిచ్చేది కాదని రాఖీ తెలిపింది. మరోపక్క గుర్మీత్ జీవితాధారంగా బాలీవుడ్‌లో ఓ బయోపిక్ రాబోతోంది. ఇందులో హనీప్రీత్ పాత్రలో రాఖీ సావంత్ నటిస్తోంది. ఇద్దరు సాధ్వీలను అత్యాచారం చేసిన కేసులో 2017 ఆగస్టులో గుర్మీత్‌కు 20 ఏళ్ల కారాగార శిక్ష పడింది. గుర్మీత్‌ను అరెస్ట్ చేసిన అనంతరం హరియాణాలోని పంచకులలో అల్లర్లకు పాల్పడేలా ప్రేరేపించినందుకు హనీప్రీత్‌ను కూడా హరియాణా పోలీసులు అరెస్ట్ చేశారు.

ఐపీఎల్ రిటెయిన్ జాబితా విడుదల



ముంబయి:

ఇండియన్ ప్రీమియర్ లీగ్-2018 ఆరంభానికి ముందు ఏ జట్టులో ఎవరెవరు ఆటగాళ్లు ఉండబోతున్నారు.. వేలానికి ఎవరు వెళ్తారు.. తాము ఆరాధించే స్టార్ క్రికెటర్‌ను మళ్లీ అదే ఫ్రాంఛైజీ ఉంచుకుంటుందో లేదో అనే అభిమానుల ఉత్కంఠకు తెరపడింది. ముంబయిలో నిర్వహించిన రిటెన్షన్ ప్రక్రియను ప్రత్యక్ష ప్రసారం చేశారు. తాజాగా ఫ్రాంఛైజీలు ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం కూడా చేశాయి. గత కొద్ది రోజులుగా కోహ్లి, ధోనీ, రోహిత్ శర్మ, శిఖర్ ధావన్, గౌతమ్ గంభీర్, డేవిడ్ వార్నర్, డివిలియర్స్, పలువురు స్వదేశీ, విదేశీ స్టార్ ఆటగాళ్లను ఆయా జట్లే కొనసాగిస్తాయని ఊహాగానాలు వెలువడ్డాయి. ఊహాగానాలకు భిన్నంగా అభిమానుల్లో క్రేజ్ ఉన్న సన్‌రైజర్స్..శిఖర్ ధావన్, యువరాజ్‌సింగ్, కోల్‌కతా గౌతమ్ గంభీర్‌ను తమ దగ్గరే ఉంచుకోకపోవడం గమనార్హం. జట్లు విడుదల చేసిన ఆయా ఆటగాళ్ల నుంచి వేలం సమయంలో రైటు టు మ్యాచ్ ద్వారా అందులో నుంచి కొంతమంది ఆటగాళ్లను తిరిగి కొనుగోలు చేసుకునే వెసులుబాటు కూడా ఉంది. రిటెన్షన్ పద్ధతి 2018 నుంచి 2020 వరకూ అంటే మూడేళ్ల పాటు అమల్లో ఉంటుంది. రెండేళ్ల నిషేధానికి గురైన చెన్నై, రాజస్థాన్ జట్లు 2015లో ఆడిన ఆటగాళ్ల నుంచి అట్టిపెట్టుకునే క్రికెటర్లను ఎంపిక చేసుకోవాల్సి ఉంది. 2016 సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్‌కు తొలిసారి టైటిల్ అందించిన ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్ హైదరాబాద్ తరఫున సారథిగా ప్రాతినిధ్యం వహించనున్నాడు. జనవరి 27, 28వ తేదీల్లో జరిగే వేలంలో చాలా మంది స్టార్ ఆటగాళ్లు అందుబాటులోకి రానున్నారు.

ఇంకా ఎవరెవరు ఎందులో కొనసాగనున్నారో ఇక్కడ చూడవచ్చు..

1.సన్‌రైజర్స్ హైదరాబాద్: డేవిడ్ వార్నర్(ఆస్ట్రేలియా), భువనేశ్వర్ కుమార్(బౌలర్)
2.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు: విరాట్ కోహ్లి(టీమిండియా కెప్టెన్), డివిలియర్స్(దక్షిణాఫ్రికా), సర్ఫరాజ్‌ఖాన్
3.చెన్నై సూపర్ కింగ్స్: మహేంద్రసింగ్ ధోని, సురేశ్ రైనా, రవీంద్రజడేజా
4.ముంబయి ఇండియన్స్: రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్య, బుమ్రా
5.దిల్లీ డేర్‌డెవిల్స్: రిషబ్ పంత్(వికెట్ కీపర్), శ్రేయాస్ అయ్యర్, క్రిస్‌మోరీస్(దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్)
6.కోల్‌కతా నైట్ రైడర్స్: సునీల్ నరైన్, ఆండ్రీ రస్సెల్(ఇద్దరు ఆటగాళ్లు వెస్టిండీస్)
7.కింగ్స్ ఎలెవన్ పంజాబ్: అక్షర్‌పటేల్(బౌలర్)
8.రాజస్థాన్ రాయల్స్: స్టీవ్ స్మిత్(ఆస్ట్రేలియా కెప్టెన్)

కొరియా ఏకీకరణపై జనవరి 9న ప్రత్యేక సమావేశం



దక్షిణ కొరియా యునిఫికేషన్ మంత్రిత్వ శాఖ శుక్రవారం ఒలింపిక్‌కు అందించే సహకారంపై చర్చించడానికి, సంబంధాలు మెరుగుపరచడానికి అవసరమైన సమావేశాన్ని జనవరి 9వ తేదీన సరిహద్దు గ్రామమైన ప్యాంగ్యాంగ్‌లో ఏర్పాటు చేసేందుకు అంగీకరించాలని ఉత్తర కొరియాకు అజెండాను పంపినట్లు అధికారిక శాఖ వెల్లడించారు. ఈ అజెండాలో ఒలింపిక్స్ నిర్వహణతో పాటు మరికొన్ని ముఖ్యమైన అంశాలపై చర్చ జరగనున్నట్లు తెలిపారు. అమెరికా, దక్షిణ కొరియాతో నిర్వహించే వార్షిక ఉమ్మడి సైనిక విన్యాసాలను వింటర్ ఒలింపిక్స్ అనంతరం నిర్వహించడానికి వాషింగ్టన్ అంగీకరించిందని సియోల్ యునిఫికేషన్ మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

గన్‌తో హల్ చల్ చేసిన యువతి
కాల్చి చంపిన కెన్సాస్ పోలీసులు



చేతిలో తుపాకీ పట్టుకుని హల్ చల్ చేస్తున్న ఓ యువతిని అమెరికా పోలీసులు కాల్చి చంపారు. పోలీసుల యూనిఫామ్ కు ఉన్న కెమెరాల్లో నిక్షిప్తమైన ఈ వీడియో విడుదలైంది. కెన్సాస్ లో జరిగిన ఈ ఘటన వివరాలను పోలీసులు వెల్లడించారు. సియూరా హోవార్డ్ అనే మహిళ, పదే పదే నేరాలకు పాల్పడుతూ నిబంధనలను అతిక్రమిస్తుండటంతో ఆమెను అరెస్ట్ చేసేందుకు పోలీసులు వెళ్లారు. ఆ సమయంలో తన ఇంట్లోనే ఉన్న ఆమె, ఎంతకీ తలుపులు తీయలేదు. దాదాపు మూడు గంటల పాటు శ్రమించిన అనంతరం పోలీసులు తలుపులను బద్దలు కొట్టి లోపలికి వెళ్లేసరికి చేతిలో తుపాకితో ఆమె కనిపించింది. తుపాకీని కింద పడేయాలని పోలీసులు ఎంతగా చెప్పినా వినిపించుకోకుండా వారిపై కేకలు వేస్తూ దూషించింది. చివరకు పోలీసులు ఆమెను కాల్చి చంపారు.

ఆ ముప్పు ఎప్పటి నుంచో ఉంది

టోక్యో: రెండో ప్రపంచ యుద్ధం జరిగినప్పటి నుంచే జపాన్‌కు ఉత్తర కొరియా నుంచి ముప్పు పొంచి ఉందని అంటున్నారు జపాన్ ప్రధాని షింజో అబే. అమెరికా, ఉత్తరకొరియా మధ్య మాటల యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో షింజో పై విధంగా వ్యాఖ్యానించారు. గత ఏడాది సెప్టెంబర్‌లో జపాన్ మీదుగా ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించడంతో ఇరు దేశాల మధ్య వివాదం మరింత ముదిరింది. తాజాగా ఉ.కొరియా గురించి అబే మాట్లాడుతూ.. 'రెండో ప్రపంచ యుద్ధం నుంచి భద్రత విషయంలో జపాన్‌కు ఉత్తర కొరియా నుంచి ముప్పు పొంచి ఉంది. ఎలాంటి పరిస్థితుల్లోనైనా నా దేశ ప్రజలను కాపాడుకుంటాను. వారికి ప్రశాంతమైన జీవనాన్ని కల్పిస్తాను. ఎన్ని దేశాలు హెచ్చరించినా ఉ.కొరియా తీరు మార్చుకోకుండా రెచ్చగొడుతోంది. మనం రెచ్చగొట్టే చర్యలతో కాకుండా మాటలతోనే ఆ దేశంలో మార్పు తేవాలి.

ఏ హాల్లో ఏ సినిమా



వీ మ్యాక్స్-1		ఒక్క క్షణం
వీ మ్యాక్స్-2		AMAZON ADVENTURE
వీ మ్యాక్స్-3		సారథి
లీలామహల్	(2562480)	శ్రీచిలుకూరి బాలాజీ
శ్రీకన్య	(2720709)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీరామ		2 కంట్రీస్
మెలోడి	(2565994)	హలో
సంగం	(2747150)	హలో
శరత్	(2747151)	-----
జగదాంబ	(2564796)	మిడిల్ క్లాస్ అబ్బాయి
రమాదేవి	(2564796)	AMAZON ADVENTURE
శారద	(2564796)	THE LAST KEY
జ్యోతి	(2788788)	2 కంట్రీస్
కిన్నెర	(6525600)	ఒక్క క్షణం

కామేశ్వరి	(6525600)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీకాంతి	(6641030)	ఇది మా ప్రేమకథ
శ్రీ వెంకటేశ్వర	(2565566)	గృహం
వెంకటేశ్వర	(2565566)	ది లాస్ట్ కి
గోకుల్	(2562482)	నీ ప్రేమే నా ప్రాణం
పరమేశ్వరి	(2558186)	మెంటల్ మదిలో...
ఊర్వశి	(6060999)	హలో
శ్రీలక్ష్మీనరసింహ	(104ఏరియా)	హలో
శ్రీలక్ష్మీనరసింహ(మిని)	(104ఏరియా)	ఒక్క క్షణం
సుకన్య (గోపాలపట్నం)	(2520994)	హలో
సౌజన్య (గోపాలపట్నం)	(2520994)	ది లాస్ట్ కి
నరసింహ	(2520974)	నీ ప్రేమ నా ప్రాణం
శ్రీ నరసింహ	(2520974)	2 కంట్రీస్
శంకర		మిడిల్ క్లాస్ అబ్బాయి
సత్యం		ఒక్క క్షణం
మౌర్య		సారథి
దుర్గా (మధురవాడ)	(2529966)	సప్తగిరి ఎల్ఎల్‌బి
తాతా	(తగరపువలస)	మిడిల్ క్లాస్ అబ్బాయి
సప్తగిరి	(తగరపువలస)	మిడిల్ క్లాస్ అబ్బాయి

గాజువాక ఏరియా

కన్య		మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీకన్య స్క్రీన్	(2517976)	2 కంట్రీస్
శ్రీకన్య హెవెన్		AMAZON ADVENTURE
మినీ మోహిని		10
మోహిని(70 ఎంఎం)	(2517575)	సప్తగిరి ఎల్ఎల్‌బి
మోహిని(35ఎంఎం)	(2517575)	ప్రేమిక
లక్ష్మి	(2517034)	ఒక్క క్షణం
లక్ష్మీకాంత్	(2517034)	ఆక్సిజన్
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం)	(2587445)	2 కంట్రీస్
అరుణ (పెదగంట్యాడ)		ఒక్క క్షణం
లిఖిత (శ్రీహరిపురం)		మిడిల్ క్లాస్ అబ్బాయి
విశేష్		ఒక్క క్షణం
బాలాజీ డ్రైవిన్ (షీలానగర్)		ఒక్క క్షణం
బాలాజీ స్క్రీన్ 2		మిడిల్ క్లాస్ అబ్బాయి
బాలాజీ స్క్రీన్ 3		హలో

అనకాపల్లి

షిర్డిసాయి	(324333)	సీత
పర్తిసాయి	(324333)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీసత్య	(222335)	నెపోలియన్
రాజా		ఒక్క క్షణం
సత్యనారాయణ		హలో
సత్యనారాయణ స్క్రీన్ 2		మళ్ళీరావా..
వెంకటేశ్వర (రామకృష్ణ)		ప్రాజెక్ట్
రామచంద్ర		2 కంట్రీస్





ఘనంగా ఫ్రెండ్‌షిప్ కప్ టోర్నీ ముగింపు కార్యక్రమం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రాథో గణేష్ ఆధ్వర్యంలో సత్ గీత్ సంస్థ నిర్వాహణలో ఫ్రెండ్‌షిప్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. డిశంబర్ 29 నుంచి జనవరి 3 వరకు జరిగిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 33 టీమ్‌లు పాల్గొన్నాయి. యుసిసి చినవాల్తేరు టీమ్ విజేతలుగా నిలవగా మోడలింగ్ బాయ్స్ ప్రకాష్ టీమ్ ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈసందర్భంగా గణేష్ మాట్లాడుతూ సంస్థ సాధించిన విజయాలను వివరించారు. సత్ గీత్ క్రియేషన్స్ క్రికెట్ అకాడమీ గత సంవత్సరం అక్టోబర్‌లో మొదలయ్యి, ఇప్పటివరకు 100 మందికి శిక్షణ ఇచ్చింది. గతంలో సత్ గీత్ క్రియేషన్స్ రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ భారీ మాక్ డ్రిల్‌ను నిర్వహించి, 3 లక్షల 9 వేల సార్లు వందేమాతరం గీతాన్ని బృందగానం నిర్వహించి, అరుదైన 10 జాతీయ రికార్డులను సొంతం చేసుకుందని గణేష్ వివరించారు. వరల్డ్ రికార్డ్స్ ఆన్ వన్ స్టేజ్ పేరుతో ఇండియన్ రికార్డ్స్ నిర్వహించిన పోటీల్లో మొదటి 100 ఉత్తమ స్థానాల్లో సత్ గీత్ నిలిచిందన్నారు. క్రికెట్‌లో చిన్నారులకు మాజీ రంజీ ఆటగాడు డి. రవికుమార్, సీనియర్ ఆటగాళ్ళు బుర్రయ్య, రాజీవ్‌లు శిక్షణ ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. సుధాకర్, లీడర్ పత్రిక ఎడిటర్ వి వి రమణమూర్తి, పెందుర్తి సర్కిల్ ఇన్ స్పెక్టర్ మురళి, సినీ నటుడు ప్రసన్నకుమార్, విజయానంద పట్నాయక్ , బొడ్డేటి రామారావు, వాల్మీకి నాగరాజు, ద్వారంపూడి సాయిష్ రెడ్డి, టిఎంటి మంగళరావు, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

తమిళనాడుకు సైరా



చారిత్రాత్మక ఉయ్యాలవాడ ంనరసింహా రెడ్డి బయోపిక్ సైరాపై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆరు పదుల వయసున్న చిరంజీవి సినిమా కోసం చాలా కష్టపడుతున్నాడు. సినిమా కోసం జిమ్ వర్కౌట్స్ అలాగే యాక్షన్ సీన్స్ కు సంబంధించి కొన్ని విషయాల గురించి చాలా కొత్తగా నేర్చుకుంటున్నాడు. సినిమా లో లుక్ కోసం కూడా మెగాస్టార్ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయితే ఇటీవల స్టార్ట్ అయినా సైరా ప్రస్తుతం బ్రేక్ లో ఉంది. మొదటి షెడ్యూల్ ని హైదరాబాద్ లోని కొన్ని ప్రత్యేక లొకేషన్స్ లో దర్శకుడు సురేందర్ రెడ్డి పూర్తి చేశాడు. ఆ షెడ్యూల్లో లో చిత్ర యూనిట్ కొన్ని యాక్షన్ సీన్స్ ని తెరకెక్కించింది. ప్రస్తుతం అందరు న్యూ ఇయర్ సంక్రాంతి సందర్బంగా బ్రేక్ తీసుకున్నారు. అయితే నెక్ట్స్ షెడ్యూల్ ని సంక్రాంతి అయింంపోయిన తరువాత అంటే ఫిబ్రవరి మొదటి వారంలో మొదలు పెట్టనున్నారట. తమిళనాడులో పొల్లాచ్చి లోని కొన్ని గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యమైన సన్నివేశాలని షూట్ చేయనున్నారు.

పవన్ కోసం పూనం ట్విట్టర్ వార్



ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో కొన్ని టీవీ ఛానల్స్ లో బాగా పాపులర్ అవుతూ అందరి నోళ్ళలో నానుతున్న ఫిలిం క్రిటిక్ ఇప్పటి దాకా పవన్ కళ్యాణ్ ఫాన్స్ కు మాత్రమే టార్గెట్ గా ఉన్నాడు. ఇప్పుడు మెల్లగా ఇండంరస్ట్రీలో సైతం ఇతని తీరుపట్ల నిరసన వ్యంగ్యం వ్యక్తం చేసే సంఖ్య పెరుగుతోంది. నిన్న ప్రముఖ రచయిత కోన వెంకట్ ట్వీం కోన పేరు చెప్పకుండా అంతకంత బదులు కూడా ఇచ్చేసాడు. తాజాగా ఈ లిస్టు లో హీరొయిన్ పూనం కౌర్ కూడా జాయిన్ అయ్యింది. ఈ మధ్య చెప్పుకోదగ్గ అవకాశాలు లేక క్యారెక్టర్ రోల్స్ వైపు మళ్ళుతున్న పూనం తన ట్విట్టర్ లో సదరు క్రిటిక్ పేరు చెప్పకుండా తిట్ల దండకం అందు కోవడం విశేషం. పూనం పవన్ వీరాభి మాని. ఇలా ఒకరిని విమర్శిస్తూ డబ్బులు సంపాదించే వాళ్ళ కన్నా తనకు బిచ్చగాళ్ళే నయం అనిపిస్తారని పేర్కొన్న పూనం అతనికి ఫ్యాట్సో అని నామకరణం చేసింది. అంటే లావుగా ఉండే వాళ్ళు అని అర్థం. రోజు టీవీలో చూడలేక విసుగొస్తోంది అని చెప్పిన పూనం అతని నిరుద్యోగ సమస్యను అర్థం చేసుకుని ఏదైనా ఉపాధి చూపిస్తే మంచిదని పంచ్ వేసింది. అతని బరువు తగ్గడానికి అందరు చందాలు వేసుకుంటే మంచిదన్న పూనం ఏకంగా ఇతని గురించి పట్టించుకోమని సిఎంకే రిక్వెస్ట్ పెట్టేసింది. ఇలా అనడం తనకు ఇష్టం లేదంటూనే ఆతని ఉద్దేశం అర్థం కావడం వల్లే ఇలా స్పందించాల్సి వచ్చిందని పవన్ మీద తన అభిమానాన్ని ఈ రూపంలో చాటుకుంది. ఇప్పటికే పవన్ ఫాన్స్ చేస్తున్న అల్లరితో జరుగుతున్న రచ్చ చాలక ఇప్పుడు ఒక్కొక్కరు సినిమా వాళ్ళు కూడా వస్తుండటం తనకే ప్లస్ అవుతుందని ఆ క్రిటిక్ భావించడంలో ఆశ్చర్యం ఏముంది.



Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**

సంచలన వార్తాపత్రిక
లీడర్ అనకాపల్లి
విశాఖపట్నం
శనివారం 6-1-2018

ఎలమంచిలి చేరుకున్న ధర్మప్రచార రథం

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: ధర్మప్రచార రథంలో శ్రీసీతారాముల ఉత్సవమూర్తులను భక్తులు అధిక సంఖ్యలో దర్శనం చేసుకున్నారు. సమరసత సేవా ఫౌండేషన్ వారు విశాఖ జిల్లాలో ఏర్పాటు చేసిన ధర్మ ప్రచార రథం శుక్రవారం ఉదయం ఎలమంచిలి పట్టణంలో తులసీనగర్ రామాలయం వద్దకు రాగా ఉదయం మేలుకొలుపులు తిరిగే భక్తులు అధిక సంఖ్యలో ఉత్సవ మూర్తులను దర్శించుకుని నామ సంకీర్తనలు చేశారు. కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర ధర్మ ప్రచారకులు ముద్దు సాయిరామ్, పాలక మండలి సభ్యులు పీరపల్లి సుధాకర్, స్థానిక కౌన్సిలర్ మళ్ల శైలజ, మళ్ల కొండబాబు, అనకాపల్లి డివిజన్ ధర్మ ప్రచారక్ ఎ.గంగాధర్, భక్తులు పాల్గొన్నారు.

పండగకైనా ఆర్టీసీ బస్సులు వస్తాయా

పేరుకే మున్సిపాలిటీ.. సౌకర్యాలు అంతంత మాత్రం

కాంప్లెక్స్‌కు రాని ఎక్స్‌ప్రెస్‌లు

ఎలమంచిలి, న్యూస్‌లీడర్:

విశాఖజిల్లాలో ఎలమంచిలికి పెద్ద పేరే. ఎలమంచిలి తెలియని వ్యక్తి ఉండరు. రాని వ్యక్తి ఉండరు. ఎందుకంటే ఎలమంచిలి నియోజకవర్గం నాయకులే జిల్లా స్థాయి నాయకులు, పాలకులు, ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, విశాఖ డెయిరీ ఛైర్మన్ అదారి తులసీరావు, జెడ్పీ ఛైర్‌పర్సన్ లాలం భవానీ భాస్కరరావు, జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ, మాజీ ఎమ్మెల్యే కన్నబాబు ఇంత మంది జిల్లాను పాలించే పాలకులు ఉన్నా ఎలమంచిలికి రవాణా విషయంలో ఎప్పుడూ చిన్నచూపే. ఐదు సంవత్సరాల నుంచి రైల్వేగేటుపై ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం కాంట్రాక్టర్లు ఎంతమంది మారినా అది పూర్తికాక అసంపూర్తిగా మారింది. దీనిపైన దృష్టిసారించి పూర్తి చేయించడానికి పాలకులు సమయం కేటాయించడంలేదు. ఎన్నికలు వస్తే వాగ్దానాలు చేస్తారు. తరువాత ప్రజలు బాధలు ప్రజలవే. ఇదే చందంగా ఎలమంచిలి పట్టణ ప్రజలు ఇక్కట్లు పాలవుతున్నారు. రాజమండ్రి వెళ్లాలంటే అడ్డురోడ్డుకి వెళ్లి ఎక్కాలి. విజయనగరంవైపు వెళ్లాలంటే అనకాపల్లి వెళ్లి బస్సు ఎక్కాలి. సంక్రాంతి



ఎలమంచిలి ఆర్టీసీ కాంప్లెక్సు

పండగ అనేసరికి ఆర్టీసికీ పండగే. ఛార్జీలు పెంపు, సర్వీస్‌లు పెంచడం ఎప్పుడూ ఉన్నదే. అలాగైనా ఫరలాలేదు. ఎలమంచిలికి పండగల్లోనైనా కొత్త సర్వీసులకు సుదూర ప్రాంతాలకు నడిపితే న్యాయం చేకూర్చునట్లు అవుతుందని ప్రయాణికుల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు కొంత సమయాన్ని ఆర్టీసీ రాకపోకలపై దృష్టిసారిస్తే హైవే గుండా వెళ్లే ఎక్స్‌ప్రెస్ సర్వీసులు కొన్ని అయినా ఎలమంచిలి గుండా ప్రయాణిస్తే ప్రయాణికులకు సౌకర్యం కల్పించినట్లు అవుతుందని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు.

సమాచారం తెలిపేవారే లేరు



ఉదయం 7గంటలకు రాజమండ్రి ఎక్స్‌ప్రెస్ వచ్చిందట. మళ్లీ మధ్యాహ్నం ఒంటి గంటకు ఎక్స్‌ప్రెస్ ఉంటుందట. ఇక్కడ సమాచారం తెలిపేవారులేక ఉదయం 8గంటల నుంచి 12గంటల వరకు కూర్చొని బస్సులు రాక ఇంటికి వెళ్లితున్నాను. రాజమండ్రి బంధువుల ఇంటికి వెళ్లాలనుకుంటే బస్సులులేక ఇంటికి వెళ్లాల్సి వస్తుంది. ఆర్టీసీ ఇబ్బందులకు ఎంతో మంది విసుగుపోయి రైళ్లను ఆశ్రయించాల్సి వస్తుంది. కాకినాడ, రాజమండ్రి, విజయవాడ ఎక్స్‌ప్రెస్‌లు ప్రతిగంటకు నడపాలి.

ఈశరపు పార్వతి, గొల్లలపాలెం.

రవాణా సౌకర్యం మెరుగుపడలేదు



ఎలమంచిలి పురపాలక సంఘంగా మారినా పట్టణ ప్రజలు పెరిగినా రవాణా సౌకర్యం గతంలో లాగే ఉంది. మార్పులేదు. అరగంటకి ఒక మెట్రో నడిపినా ఎలమంచిలి నుంచి విశాఖకు మాత్రమే. దూరపు ప్రయాణాలైతే ఎక్స్‌ప్రెస్ సర్వీసులు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నాం. ఆర్టీసీ అధికారులను నిలదీస్తే రైల్వేగేటుపై వంతెన పూర్తికాలేదని సాకులు చెబుతున్నారు. పాలకులైనా ప్రజల ఇబ్బందులపై దృష్టిసారించి వంతెన నిర్మాణం పూర్తి చేయించి ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

పేరి సూర్యనారాయణ, ఎలమంచిలి

మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 1.9 కోట్లు

పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలుకే జన్మభూమి

ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:

నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కోటి90లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి చేయడం జరిగిందని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఉదయం గవరపాలెం మళ్ల జగన్నాథం కళ్యాణమండపంలో 16, 17, 18, 19, 20 వార్డులకు చెందిన జన్మభూమి సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యాభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని, ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆడపిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. ఈ జన్మభూమి సభలను నిర్వహించడంలో ముఖ్య ఉద్దేశ్యం ప్రజల యొక్క సమస్యలను పారదర్శకంగా పరిష్కరించేందుకే అన్నారు. వ్యక్తిగతంగాగానీ, ప్రభుత్వపరంగాగానీ జన్మభూమి సభలో ఆర్జీలద్వారా వారియొక్క సమస్యలను తెలియజేయాలని కోరారు. ఎన్టీఆర్ వైద్యాలయానికి 3 కోట్ల రూపాయల వ్యయంతో ఆధునిక వైద్య పరికరాలు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. సంక్రాంతి తరువాత కంటిచూపు మందగించినవారికి ఉచిత కంటి ఆపరేషన్లుచేసి కళ్లద్దాలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని, ఈ బాధ్యతలను ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు అప్పగించడం జరుగుతుందన్నారు. తాను అధికారంలోకి వచ్చాక ఎన్టీఆర్ వైద్యాలయం అభివృద్ధికి14 కోట్లు రూపాయలు మంజూరు చేశామన్నారు. పట్టణంలో 25 కోట్ల రూపాయలతో



మహిళా సంఘం భవనానికి శంకుస్థాపనకు చేస్తున్న ఎమ్మెల్యే పీలా

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టామని దీంతో చాలా వరకు మురుగునీటి పరిష్కరించగలిగామని, దోమలు బెడద తగ్గించుకోగలిగామని ఆయన తెలిపారు. స్వచ్ఛ భారత్‌కు ప్రతీ ఒక్కరూ సహకరించి ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. తాను ఎన్నికల ముందు పర్యటించేటప్పుడు ప్రధానంగా తాగునీరు, విద్యుత్ తదితర సమస్యలను తన దృష్టికి తెచ్చారని ఈ నాలుగేళ్లలో ఈ సమస్యలను శతశాతం పరిష్కరించాసన్నారు. 2018 శ్రావణమాసం నాటికి అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలను అందజేయడం జరుగుతుందన్నారు. గత నాయకులవలె కాకుండా మౌళిక వసతులు కల్పించి ఇళ్లను నిర్మించి అందజేయడం జరుగుతుందన్నారు. 200 రూపాయలుండే పింఛన్‌ను సీఎం చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ఉగాది నాటికి నియోజకవర్గంలో మరో 6 వేల12 కొత్త పింఛన్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. చంద్రన్న బీమా పేద ప్రజలకు ఒక వరమని దీనిలో ప్రతీఒక్కరూ చేరాలని కోరారు. 2020నాటికి పట్టణంలో దోమల బెడద అనేది లేకుండా చేయడమే తమ ప్రధాన ధ్యేయమని, అనకాపల్లి పట్టణాన్ని ఒక మోడల్ సిటీగా తీర్చిదిద్దుతానని తెలిపారు. భర్తలు విడిచిపెట్టిన ఒంటరి మహిళలకు త్వరలోనే



చంద్రన్న కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే పీలా

పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. మహిళలకు చట్టసభల్లో సమాన ప్రాతినిధ్యం కల్పించిన ఘనత స్వర్గీయ మాజీ సీఎం అన్న ఎన్టీఆర్‌దే నని ఇప్పుడు మన సీఎం చంద్రబాబు మహిళలు పురుషులతోపాటు సమానంగా నిలబడాలని డ్వాక్రా వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. ఈ ఏదాది 750 కోట్ల రూపాయలను వడ్డీలేని రుణాలు డ్వాక్రా మహిళలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా మహిళలకు 6వేలు వారి ఖాతాల్లో వేయడం జరిగిందన్నారు. మిగిలిన 4వేలు ఈ ఏదాదిలో జమ చేస్తామని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ షేక్ సుభానీ, జీవీఎంసీ ఈఈ ఉదయ్‌కుమార్, ఏఈలు రాజశేఖర్, నానాజీ, టీపీఆర్‌వో రజని, టీడీపీ నాయకులు బుద్ద నాగజగదీశ్వరరావు, కొణతాల వెంకటరావు, మళ్ల సురేంద్ర, డాక్టర్ కె.విష్ణుమూర్తి, కె.సత్యవతి, కొణతాల రత్నకుమారి, బీఎస్ఎంకే జోగినాయుడు, బొలిశెట్టి శ్రీనివాసరావు, వార్డు నాయకులు దొడ్డి జగదీష్, రేబాక ఈశ్వరఅప్పారావు, దాడి వెంకటఅప్పారావు, మళ్ల రామకృష్ణ, చదరం శివఅప్పారావు, పెతకంశెట్టి వెంకటరావు, వేగి కృష్ణ, మళ్ల సూరిబాబు, పట్టణ బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షుడు పొలిమేర నాయుడు పాల్గొన్నారు.

అనకాపల్లి మండలంలో...

మండలంలోని పిసినికాడ, సంపతిపురం, వేటజంగాలపాలెం గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా పిసినికాడ గ్రామంలో 10 లక్షల రూపాయలు ఎన్ఆర్‌జీఎస్ నిధులతో నిర్మించే మహిళా స్వయం సహాయక సాధికారత భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ పిసినికాడ గ్రామాన్ని మోడల్ విలేజ్ తీర్చిదిద్దుతామన్నారు. అలాగే నారా చంద్రబాబునాయుడు బయోమెట్రిక్ విధానంద్వారా సంక్షేమ పథకం స్వయంగా లబ్దిదారునికి నేరుగా అందజేయడమే లక్ష్యమన్నారు. భారతదేశంలో మొట్టమొదటి సారిగా ఏపీలోనే బయోమెట్రిక్ విధానం ప్రవేశపెట్టారని దీనిని చూసి పక్కరాష్ట్రాల్లోనూ ఈ విధానం మొదలు పెట్టారన్నారు. అలాగే 15 రూపాయలకే చంద్రన్నబీమా పథకం ప్రవేశపెట్టారన్నారు. దీనిలో ప్రతీ వ్యక్తి కట్టే సొమ్ముతోపాటు అదనంగా ఒక్కొక్కరికి 235 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. శ్మశానవాటికలు సైతం చంద్రబాబే అన్నారు. విద్యార్థులకు విద్యా ప్రోత్సాహకంగా ప్రతిభా అవార్డు పెట్టిన ఘనత చంద్రబాబుదే అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు దాడి కమలమ్మ, సంబారు శ్రీను, పూడి చిన్నారావు, ఎంపీటీసీ తేలపు గోవిందరావు, మళ్ల సాయిలక్ష్మి, టీడీపీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు, దాడి రాము, ఎంపీడీవో టీవీ రమణ, తహసీల్దార్ సత్యనారాయణ, ఈవోఆర్డీ అప్పలరాజు, ఏపీఎం రామకృష్ణ, ఎంఈవో దివాకర్, ఏవో మహేశ్వరరావు, పీఆర్ డీఈ కుసుమభాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

టెన్త్‌లో మంచి ఫలితాలు సాధించాలి



స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

తుమ్మపాల(అనకాపల్లి), న్యూస్‌లీడర్:

విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని వాకర్స్ అసోషియేషన్ అధ్యక్షులు బుద్ద వెంకటరామఅప్పారావు తెలిపారు. శుక్రవారం తుమ్మపాలలోని జెడ్పీ స్కూల్‌లో స్టడీ మెటీరియల్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ మంచి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం అసోషియేషన్ గౌరవాధ్యక్షులు పిల్లా హరశ్రీనివాసరావు మాట్లాడుతూ మన గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరని, కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 10 విద్యార్థులకు 10జై10 వచ్చిన వారికి ఒక్కొక్కరికి 2 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారు. ప్రతీ ఒక్కరూ స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని జిల్లాలో పాఠశాలకు గుర్తింపు వచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇ.సత్యనారాయణ, కోశాధికారి కోసూరి బాబూరావు, హెచ్ఎం శ్రీనివాసరావు, వీఆర్‌వో శ్రీనివాసరావు, విద్యా కమిటీ ఛైర్మన్ అకుల శ్రీనివాసరావు, గ్రంథాలయాధికారి కె.శ్రీనివాసరావు, మాజీ విద్యాకమిటీ ఛైర్మన్ బొడ్డపాటి చినరాజారావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి - మాఊరు

ఎమ్మెల్యే బండారు

పరవాడ, న్యూస్‌లీడర్:

ప్రజా సమస్యల పరిష్కరించడమే తమ ధ్యేయమని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. శుక్రవారం కలపాకలో జరిగిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో గోపాలమిత్ర సేవా కేంద్రం భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి సేవా నిధి 20 కింద గోపాలమిత్ర సేవా కేంద్రం భవనానికి రూ.7.50లక్షలు మంజూరు చేశామని ఈ భవనంలో రైతులు గోపాలమిత్ర సేవలను అందరూ వినియోగించుకోవాలన్నారు. తదుపరి జన్మభూమి కార్యక్రమంలో ప్రజల సమస్యలు, రేషన్‌కార్డులను వృద్ధాప్య పింఛన్లను, గర్భిణీ స్త్రీల సమస్యలను, రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైల జగన్నాథరావు, తహశీల్దార్ మల్లేశ్వరరావు, ఎంపీటీసీలు, పశు వైద్యాధికారులు సుకన్య, గోపాలరావు, రాంబాబు, ఆర్ఈసీఎస్ మాజీ ఛైర్మన్ కోటాన అప్పారావు, సర్పంచ్ ఇందం రామారావు, ఎంపీటీసీ కనకారావు పాల్గొన్నారు.



గోపాలమిత్ర భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు

శారదానదిలో గుర్తు తెలియని మృతదేహం



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: తుమ్మపాల పరిధిలోగల నడిపల్లి వారి కళ్లాలవద్దగల శారదానది ఒడ్డున గుర్తు తెలియని మృత దేహం ఒకటి లభ్యమయినట్లు పట్టణ ఏఎస్ఐ అప్పారావు తెలిపారు. వీఆర్‌వో చెక్కా శ్రీనివాసరావు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికివెళ్లి మృతదేహాన్ని ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించామన్నారు. ఇదే ప్రదేశంలో గతంలోకూడా రెండు మూడు సంఘటనలు జరిగాయని, ఇక్కడ ఊబి ఎక్కువగా ఉండడంవల్ల ఊబిలో కూరుకుపోయి మృతి చెంది ఉంటారని అప్పారావు తెలిపారు. నది ఒడ్డున మృతునికి చెందిన మూడు షర్టులు, ఒక డ్రాయర్ ఒక సంచిలో ఉన్నాయని గుర్తించామని అప్పారావు తెలిపారు.

రోటరీ ఒకేషనల్ సర్వీస్ ప్రారంభం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: పట్టణంలోని న్యూ కాలనీలోగల రోటరీ కళ్యాణమండపంలో ఒకేషనల్ సర్వీస్ కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ దాయదేవి గురువారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృత్తిలో నీతి నిజాయితీగా ఉంటే మంచి నడవడిక తదితర గుణాలు రోటరీవల్ల అలవర్చుకోవచ్చని ఆమె తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమెను రాజేశ్వర ప్రసాద్ చేతులమీదుగా మెమోంటో ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు బుద్ద రమణాజీ, కార్యదర్శి కె.రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.




దాయదేవికి మెమోంటో అందిస్తున్న దృశ్యం

23వ వార్డులో కోట్ల రూపాయల అభివృద్ధి

అనకాపల్లి, న్యూస్‌లీడర్:

పట్టణంలోని గవరపాలెం 23వ వార్డులో ఇప్పటి వరకు కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని టీడీపీ వార్డు అధ్యక్షుడు బొడ్డేడ మురళీ తెలిపారు. ఇప్పటి వరకు దాడివారివీధిలో 2 లక్షలతో, బుద్ద గంగునాయుడువీధిలో 7లక్షల81వేలతో, చినరామస్వామి గుడివద్ద 4లక్షల75వేలతో, విల్లూరి జోగినాయుడువీధిలో 3లక్షల55వేలతో, దుద్దువీధిలో 3లక్షల50వేలతో, చినరామస్వామి గుడివీధిలో 99వేలతో, చినరామస్వామి గుడివద్ద 95వేల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మాణాలు పూర్తిచేయడం జరిగిందన్నారు. అలాగే చినరామస్వామి కోవెలవద్ద 7లక్షల17వేల రూపాయల పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే చినరామస్వామి కోవెలవద్ద 7లక్షల10వేలతో సీసీ రోడ్ల పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. దేమునితోట ప్రాంతంలో కోటి80లక్షలతో డ్రైనేజీ కాలువపనులకు, కల్వర్టును 18లక్షల65వేలతో ప్రతిపాదనలతో ఉన్నాయన్నారు. అలాగే కొత్తగా పిల్లావారివీధిలో సీసీ రోడ్డు, కాలువగట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామన్నారు. అలాగే 96మందికి 3లక్షల చొప్పున 2కోట్ల88లక్షలు ఇళ్ల పేపెంట్లు చేయడం జరిగిందన్నారు. ఖాళీ స్థలాల్లో ఇళ్ల నిర్మాణం చేసుకొనే 52మందికి 2లక్షల50వేలు చొప్పున కోటి30లక్షలు మంజూరు చేయడం జరిందన్నారు. అలాగే బీసీ కార్పొరేషన్‌ద్వారా 2014-15లో నలుగురికి లక్షా80వేల రూపాయలు, 2015-16లో ఐదుగురికి లక్షా45వేల రూపాయలు, 2016-17లో ముగ్గురికి 3లక్షల రూపాయలు, 2017-18లో ముగ్గురికి 2లక్షల60వేల రూపాయలు రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే స్వయం సహాయక గ్రూపులలో 559 మంది సభ్యులకు ఒక్కొక్కరికి 6వేల రూపాయల చొప్పున 33లక్షలు 54వేలు రుణాలు అందించామన్నారు. దేమునితోటవద్ద సామాజిక భవనంకు 20లక్షల రూపాయలు, ప్రజా మరుగుదొడ్ల మరమ్మత్తులకోసం 2లక్షలు మంజూరు అయ్యాయన్నారు. చంద్రన్న భీమాద్వారా 7గురికి 13లక్షల20వేలు అందించామన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్‌కింద ఐదుగురికి 5లక్షల86వేలు అందించామన్నారు. ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. వార్డులో అభివృద్ధి పనులకు సహకరించిన ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణకు, జీవీఎంసీ అధికారులకు వార్డు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.



మాట్లాడుతున్న మురళి

చినరామస్వామి దేవాలయంలో ప్రత్యేక భజనలు

అనకాపల్లి(అగ్రికల్చర్), న్యూస్‌లీడర్:

స్థానిక గవరపాలెం శ్రీ చినరామస్వామి దేవస్థానం, చినబోయగూడెం ఆలయాల్లో శుక్రవారం ఉదయం ప్రత్యేక బృందాలు భజనలు చేశారు. నెలగంట పెట్టిన నాటి నుంచి ప్రతీరోజూ రెండుగంటల ఆటు భజనలు చేస్తున్నారు. అలాగే వారానికి ఒకసారి నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. చిన రామస్వామి భజన భక్త బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటున్నారు.

సీఎంను కలిసిన ఎమ్మెల్యే పీలా



అనకాపల్లి, న్యూస్‌లీడర్: జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విశాఖపట్నం విచ్చేసిన సీఎం చంద్రబాబునాయుడును అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, టీడీపీ అర్బన్‌జిల్లా ఉపాధ్యక్షుడు మళ్ల సురేంద్రలు కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాలు ఎంతో దిగ్విజయంగా జరుగుతున్నాయని సీఎంకు వివరించారు.

కేఆర్‌కే కప్పు విజేత పెందుర్తి జట్టు



తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్:

మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఎన్టీఆర్ క్రీడా మైదానంలో గత 12రోజుల నుంచి నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీలో పెందుర్తి జట్టు గెలుపొందింది. గురువారం జరిగిన ఆఖరి మ్యాచ్‌లో మునగపాక మండలం పాటిపల్లి జట్టుపై గెలిచి పెందుర్తి జట్టు విజేతగా నిలిచింది. గెలిచిన పెందుర్తి జట్టుకు పలకా ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఛైర్మన్ పలకా రవి తరుపున కొణతాల రామకృష్ణ సోదరుడు కొణతాల రఘునాథ్ రూ.30వేల నగదును, జ్ఞాపికను అందించారు. ద్వితీయ బహుమతి సాధించిన పాటిపల్లి జట్టుకు 20వేలు నగదు, జ్ఞాపికను అందజేశారు. అంతకముందు కొణతాల జన్మదిన కేక్ కట్ చేసి అభిమానులకు, క్రీడాకారులకు పంచారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఈ పోటీలను నిర్వహించిన పలకా రవిని అభినందించారు. కార్యక్రమంలో ట్రస్టు ఛైర్మన్ పలకా రవి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మలసాల కిషోర్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ యల్లపు చంద్రమోహన్, బెల్లం వర్తకుడు కర్రి సన్యాసినాయుడు, మాజీ కౌన్సిలర్లు పలకా వరలక్ష్మి, మదగల శ్రీను, సకలా గోవింద, పీలా నాగశ్రీను, డీవీ కృష్ణారావు, బొడ్డేడ శేషు, ఆర్గనైజర్స్ ఉగ్గిన శ్రీను, అల్లు త్రినాథ్, క్రీడాకారులు, కొణతాల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నీటి కోసం శతకోటి పాట్లు

ఎన్నిసార్లు విన్నవించుకున్నా నిర్లక్ష్యదోరణిలో అధికారగణం

ప్రజలలో వెల్లువిరస్తున్న అసంతృప్తి



నిరుపయోగంగా ఉన్న మంచినీటి కుళాయి

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్:

మండలంలోని తుమ్మపాల పంచాయతీ పరిధిలో గల తొమ్మిదవ వార్డు దేవాంగుల వీధిలో గల మంచినీటి కొళాయిలు గత కొంతకాలంగా నిరుపయోగంగా ఉంటున్నాయి. గత రెండు నెలల నుంచి ఈ వీధిలో ఉన్న కొళాయిల నుంచి మంచినీరు సరఫరా కావడంలేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ప్రజలకు నిత్యం ఉపయోగపడే మంచినీరు రాకపోవడం ఏమిటని ప్రజలు పంచాయతీ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఎన్నిసార్లు ఎంత మంది అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇంటి పన్నుల వసూలు విషయంలో ఎంతో కఠినంగా పట్టుదలగా ఉండే పంచాయతీ సిబ్బంది అభివృద్ధి పనుల విషయంలో ఎందుకు ఉండలేకపోతున్నారో అర్థం కావడంలేదని వీధి వాసులు వాపోతున్నారు. ఉదయాన్నే పొలానికి వెళ్లి సాయంత్రం వస్తుంటామని, వచ్చిన తరువాత గృహ అవసరాలకు మంచినీళ్లు లేకపోవడం వలన ఖాళీ బిందెలతో ఆ వీధి, ఈ వీధి తిరగాల్సి వస్తుందని, దీని వల్ల ఇంట్లో ఉన్న పిల్లలు, పెద్దలు, చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. త్రాగడానికి కూడా మంచినీరు సక్రమంగా రాకపోవడం వలన మూడు నాలుగు రోజుల వరకు నీటిని పొదుపుగా వాడుకోవలసి వస్తుందని తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో పంచాయతీ అధికారులు శ్రద్ధ చూపడంలేదని, వార్డు మెంబర్‌ను సంప్రదిస్తున్నా వారు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారో తెలియడం లేదన్నారు. ప్రజల కష్టాలను తీర్చవలసిన పాలకులే నిర్లక్ష్యం వహిస్తే తమ బాధలు ఎవరితో చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షలు వెచ్చించి పంచాయతీ నిధులను ఖర్చుపెడుతున్నా వాటి నిర్వహణ వ్యవహారాలను మాత్రం గాలికి వదిలేస్తున్నారు. ఇప్పటకైనా అధికారులు, పాలకులు మా గోడును ఆలకించి మంచినీటి కొళాయిలకు మరమ్మతులు చేయించాలని వేడుకుంటున్నారు.



చిన్నదార వస్తున్న కుళాయి

చాలా పర్యాయాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లాను

సంబంధిత అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా మాట దాటవేస్తున్నారు. ఇలా అయితే వార్డులలో ప్రజల నుంచి ఆదరణ తగ్గి తిరస్కరణ మొదలవుతుంది. దీనివలన వార్డులో పర్యటించలేకపోతున్నాం. ఈ వాటర్ ట్యాంక్ నుంచి వచ్చే నీటి సరఫరా గొట్టాలను మరమ్మతులు చేయించి ప్రజలకు వినియోగంలోకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నాం.

- కొణతాల లక్ష్మి, 9వార్డు మెంబరు.

మహిళల అవసరాలు గుర్తించాలి



ప్రతీ మహిళకు నిత్యం గృహ అవసరాలకు మంచినీటి అవసరం ఎంతైనా ఉంది. దీనిపై చిన్నచూపు చూడడం తగదు. మాలాంటివారిని ఇబ్బంది పెట్టి సమస్యను జటిలం చేయడం మంచి పద్ధతికాదు. త్వరగా ఈ సమస్యను అధికారులు, పాలకులు పరిష్కరించి మహిళలకు న్యాయం చేయాలి.

-కరణం లక్ష్మి, స్థానికురాలు

పంచాయతీ అధికారులకు స్పందన లేదు



ఎన్నిసార్లు అధికారులు దగ్గరకు వెళ్లినా ఆ మాట ఈ మాట చెప్పి పంపేస్తున్నారు. ప్రజల అవసరాలను తీర్చడంలో అధికారులు ముందుకు రావడంలేదు. మాలాంటి వారి కనీస అవసరాలను తీర్చలేకపోతున్న పంచాయతీ సిబ్బంది ఉన్నా, లేనట్టే గానే ఉంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

-బోయిన నూకాలమ్మ, స్థానికురాలు.

Dwaraka

సంచలన వార్తాపత్రిక
లీడర్

విశాఖ రూరల్

10

విశాఖపట్నం

శనివారం 6-1-2018

సంక్రాంతి బోనస్ పంపిణీ

కశింకోట, న్యూస్‌లీడర్: మండలంలోని బుచ్చెయ్యపేట పాల సంఘం పరిధిలోని 272 మంది పాల సంఘం రైతులకు సంక్రాంతి బోనస్ కింద రూ.3.04లక్షలను పంపిణీ చేశారు. ఈ మొత్తాన్ని విశాఖ డెయిరీ డైరెక్టర్ మలసాల రమణారావు అందజేశారు. పాల సంఘం అధ్యక్షుడు బుదిరెడ్డి రామారావు, జేవో నాగేశ్వరరావు, మల్లపురెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమమే విశాఖ డెయిరీ ధ్యేయం

కృషి హాస్పటల్ సీఈవో ఆనంద్‌కుమార్



పాడిరైతులకు బోనస్‌లు అందిస్తున్న దృశ్యం

మునగపాక, న్యూస్‌లీడర్: పాడి రైతుల సంక్షేమమే విశాఖ డెయిరీ ధ్యేయమని కృషి హాస్పటల్ సీఈవో ఆడారి ఆనంద్‌కుమార్ చెప్పారు. మునగపాక పాల ఉత్పత్తిదార్ల సంఘంవద్ద శుక్రవారం పాడి రైతులకు సంక్రాంతి బోనస్‌లను ఆనంద్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు ప్రతీ ఏటా నాలుగుసార్లు బోనస్‌లు అందిస్తున్నామన్నారు. వీటిలో సంక్రాంతి, ఉగాది, దసరాతోపాటు ఏరువాక బోనస్‌లు అందిస్తున్నామన్నారు. విశాఖ డెయిరీ ద్వారా ప్రతీ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే పాడి రైతుల పిల్లలకు స్కాలర్‌షిప్ అందిస్తున్నామన్నారు. డెయిరీ ద్వారా వచ్చే ఆదాయాన్ని తిరిగి పాడి రైతుల అభివృద్ధికే వినియోగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షులు కాంద్రేగుల జగ్గారావు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గౌరీ శంకరరావు, సర్పంచ్ టెక్కలి రమణబాబు, మండల టీడీపీ అధ్యక్షులు దాడి ముసిలినాయుడు, ఎంపీటీసీలు టి.పరశురాం, డి.జమున, ఎం.రూపవతి, పీఏసీఎస్ అధ్యక్షులు టెక్కలి కొండలరావు, దొక్కా నాగభూషణం, సూరిశెట్టి ఆదిలక్ష్మి, మొల్లేటి సత్యనారాయణ, ఆడారి సూరిబాబు, పాల సంఘం పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా నాగులాపల్లి గ్రామంలోగల పాల సంఘంవద్ద పాడిరైతులకు సంక్రాంతి బోనస్‌లను ఆనంద్‌కుమార్ చేతులమీదుగా అందజేశారు. మొత్తం 3లక్షల50వేల రూపాయలు పాడిరైతులకు బోనస్‌లుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, సర్పంచ్ యల్లపు వెంకట భాస్కరరావు, వైస్ ప్రెసిడెంట్ కె.దొరమ్మనాయుడు, పాలకవర్గ సభ్యులు, పాడి రైతులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే పీలా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా

కశింకోట, న్యూస్‌లీడర్: రైతుల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. మండలంలోని తేగాడ గ్రామంలో శుక్రవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారదానది ఒడ్డునగల రైతుల ఇళ్లులు, పశువుల పాకలు వర్షాకాలంలో ముంపుకు గురవుతున్నాయని దీంతో రైతులు నష్టపోతున్నారని కావున రైతులకు 2 సెంట్ల స్థలం, ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. సంక్రాంతికి చంద్రన్న కానుకలు అందరికీ అందిస్తున్నామన్నారు. గ్రామంలో కళ్యాణ మండపానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని, బహిరంగ మలవిసర్జన లేకుండా చేయాలని కోరారు. పిల్లలను బాగా చదివించి ప్రయోజకులను చేయాలన్నారు. అలాగే కన్నూరుపాలెం, జమాదులపాలెం గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్నూరుపాలెం సర్పంచ్ కన్నూరి అచ్చియ్యమ్మ, ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, జెడ్పీటీసీ మలసాల ధనమ్మ, టీడీపీ నాయకులు మలసాల రమణరావు, సిదిరెడ్డి శ్రీనివాసరావు, కాయల మురళి, ప్రత్యేకాధికారి శోభ, వేగి గోపీకృష్ణ, పంచదార్ల సూరిబాబు, తహసీల్దార్ జ్ఞానవేణి, అధికారులు పాల్గొన్నారు.

మంత్ర ముగ్ధుల్నిచేసిన మాయాబజార్ నాటక ప్రదర్శన

వేలాది సంఖ్యలో తరలివచ్చిన కళాభిమానులు



సురభి బాబ్జిని సత్కరిస్తున్న దృశ్యం

మునగపాక, న్యూస్‌లీడర్: మునగపాకలో గురువారం రాత్రి ప్రదర్శించిన సురభివారి మాయాబజార్ నాటక ప్రదర్శన ప్రేక్షకులను, కళాభిమానులను మంత్రముగ్ధుల్ని చేసింది. ఈ నాటకంలోని పలు సన్నివేశాలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ముఖ్యంగా ఈ ప్రదర్శనలో ఘటోత్కచుడు తినుబండారాలు తినే దృశ్యం, అభిమన్యుడు, శశిరేఖలు పాడుకొనే పాట సన్నివేశం తదితర సనివేశాలు అందరినీ అలరింపజేశాయి. ఈ ప్రదర్శనలో గ్రాఫిక్స్‌ను తలదన్నేవిధంగా వినియోగించిన ట్రిక్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదినం సందర్భంగా ఇక్కడ మూడురోజులపాటు నిర్వహించిన ప్రఖ్యాతిగాంచిన సురభి నాటక ప్రదర్శనలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వేలాది సంఖ్యలో ప్రేక్షకులు విచ్చేశారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర కళా నాట్యమండలి నిర్వాహకుడు ఆర్.నాగేశ్వరరావు(సురభి బాబ్జి)ని అనకాపల్లి వర్తక సంఘం అధ్యక్షుడు కొణతాల లక్ష్మినారాయణ(పెదబాబు)ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొణతాల రఘునాథ్, పెంటకోట రమణబాబు, ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు, కాంద్రేగుల చందు, నేమాల పూర్ణ శంకరరావు, పెంటకోట రాము తదితరులు పాల్గొన్నారు.

సెజ్‌లో ఇండస్ట్రీయల్ అసోసియేషన్ ఏర్పాటు



దొరైస్వామిని అభినందిస్తున్న దృశ్యం

అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)లో విస్తరించిన పరిశ్రమల యాజమాన్యాలు సంఘంగా ఏర్పడ్డాయి. అచ్యుతాపురం నుంచి ఇండస్ట్రీయల్ అసోసియేషన్ సంఘానికి గౌరవ అధ్యక్షునిగా బ్రాండిక్స్ ఇండియన్ పార్టనర్ దొరైస్వామిని ఎన్నుకోగా అధ్యక్షునిగా వసుధ ఫార్మా కంపెనీకి చెందిన ప్రసాద్‌ను ప్రధాన కార్యదర్శిగా ఎంఎస్ఎన్ ప్రసాద్ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా, డాక్టర్ నాగరాజును కార్యదర్శిగా ఎన్నుకున్నారు. వీరుతో పాటు కార్యవర్గ సభ్యులుగా తొమ్మిది మందిని ఎన్నుకున్నారు. మరో 38 కంపెనీల ప్రతినిధులు ఈ సంఘంలో సభ్యులుగా చేరారు. గౌరవ అధ్యక్షుడుగా ఎన్నికైన ఇండియన్ పార్టనర్ దొరైస్వామిని మిగిలిన సభ్యులు, సంఘ ప్రతినిధులు ప్రత్యేకంగా బొకే ఇచ్చి అనందించారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ సెజ్‌లో ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి కృషి చేస్తామని దొరైస్వామి తెలిపారు.

పోలీసు వాహనంలో మంటలు



మంటలు వ్యాపించిన పోలీసు వాహనం

మాకవరపాలెం, న్యూస్‌లీడర్: ముఖ్యమంత్రికి బందోబస్తుగా వెళ్తూ పోలీసు వాహనంలో మంటలు వ్యాపించిన సంఘటన శుక్రవారం మండలంలోని కొండల అగ్రహారం సమీపంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే శుక్రవారం నర్సీపట్నం మండలం ధర్మసాగరంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి - మన ఊరు కార్యక్రమంలో పాల్గొనడానికి వస్తున్నారని, అందుకు బందోబస్తుగా వెళ్తున్న పోలీసు వాహనం మాకవరపాలెం మండలం కొండల అగ్రహారం గ్రామ సమీపంలో నల్లమారమ్మ గుడివద్దకు రాగానే వాహనం నుంచి ఎక్కువ పొగ రావడం గమనించిన గుడి పూజారి వాహనాన్ని ఆపాలని కేకలు వేయలని వాహనాన్ని ఆపారని, ఆ వాహనంలో ప్రయాణిస్తున్న పోలీసులు కిందికి దిగిన వెంటనే వాహనంలో మంటలు వ్యాపించాయని స్థానికులు తెలిపారు. ఈ వాహనంలో ప్రయాణిస్తున్న పోలీసులకు ఎటువంటి ప్రమాదం లేకుండా సురక్షితంగా భయటపడ్డారని తెలిపారు.

ప్రజా సమస్యలు తెలుసుకొనేందుకే జన్మభూమి

ఎమ్మెల్యే పంచకర్ల

మునగపాక, న్యూస్‌లీడర్: ప్రజా సమస్యలు తెలుసుకొనేందుకే జన్మభూమి-మా ఊరు కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. మండలంలోని నాగులాపల్లి, ఉమ్మలాడ గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా నాగులాపల్లి పంచాయతీ కార్యాలయంవద్ద నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అలాగే అవసరమైన వారందరికీ ఇళ్లు, రేషన్‌కార్డులు, పింఛన్లు అందిస్తున్నామన్నారు. అనంతరం ప్రజల నుంచి అధికారులు అర్జీలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆడారి మంజు, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, అనకాపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దొడ్డి శ్రీనివాసరావు, సర్పంచ్‌లు యల్లపు వెంకటభాస్కరరావు, కర్రి భాస్కరరావు, ఎంపీడీవో డి.శాంతలక్ష్మి, తహసీల్దార్ జి.రాంబాబు, ఏవో నాగసాయి పావని, ఇతర శాఖలఅధికారులు, టీడీపీ నాయకులు దాడి ముసిలినాయుడు, దొడ్డి శ్రీనివాసరావు(పాలుశ్రీను) తదితరులు పాల్గొన్నారు.

650 మందికి వైద్య పరీక్షలు



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: సీతయ్యపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో సమరసత సేవాఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. అనిల్ నీరు కొండ ఆసుపత్రి వైద్యులు 650 మంది రోగులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. శస్త్రచికిత్సలకు 150 మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జి.కోటేశ్వరరావు, ఎంపీటీసీ వబ్బవు శ్రీను, దేగల అచ్చింనాయుడు, సమరసత సేవాఫౌండేషన్ ప్రతినిధి రేజేటి నరశింహాచార్యులు, హెచ్ఎం కోటేశ్వరరావు, సభ్యులు ఆడారి గంగాధర్, గోకివాడ పోతురాజునాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు





మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల మండలం కేజేపురం జంక్షన్‌లో కొలువై ఉన్న శ్రీ సంతోషిమాత ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయ చైర్మన్ కాళ్ల అమ్మతల్లి నాయుడు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఎక్కువగా రావడంతో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయంనకు వచ్చే భక్తులకు శ్రీనాధు నాగేశ్వరరావు, రామలక్ష్మి మధ్యాహ్నం ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. పూజలలో పాల్గొన్న భక్తులు గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కేజేపురం గ్రామానికిచెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మోదమాంబ కాలనీలో సిమెంటు రోడ్లు నిర్మాణం



మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల మోదమాంబ కాలనీలో శుక్రవారం ఉదయం ఎంపిటిసి పాము లక్ష్మి నిధులు లక్ష రూపాయలతో ద్రాక్షారపు రామచంద్రరావు ఇంటినుంచి పోలిపిల్లి మోదునాయుడు ఇంటి వరకు సిమెంట్ నిర్మాణ పనులు ప్రారంభించారు. మట్టిరోడ్డుపై రాళ్లతో నిండి ఉన్న రోడ్డు పరిస్థితి గమనించి ఎంపిటిసి పాము లక్ష్మి నిధులు మంజూరు చేసి సిమెంట్ నిర్మించడంపై కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పాము లక్ష్మి మాట్లాడుతూ మిగిలిన రోడ్డును త్వరలోనే పూర్తిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షారపు రామచంద్రరావు, పోలిపల్ల మోదినాయుడు, జి గంగాధరరావు, జవ్వాది వరహాలు, రాజుకొండ పాల్గొన్నారు.

పండగకైనా ఆర్టీసీ బస్సులు వస్తాయా

పేరుకే మున్సిపాలిటీ.. సౌకర్యాలు అంతంత మాత్రం

కాంప్లెక్స్‌కు రాని ఎక్స్‌ప్రెస్‌లు



ఎలమంచిలి ఆర్టీసీ కాంప్లెక్సు

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: విశాఖజిల్లాలో ఎలమంచిలికి పెద్ద పేరే. ఎలమంచిలి తెలియని వ్యక్తి ఉండరు. రాని వ్యక్తి ఉండరు. ఎందుకంటే ఎలమంచిలి నియోజకవర్గం నాయకులే జిల్లా స్థాయి నాయకులు, పాలకులు, ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు, జెడ్పీ చైర్‌పర్సన్ లాలం భవానీ భాస్కరరావు, జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ, మాజీ ఎమ్మెల్యే కన్నబాబు ఇంత మంది జిల్లాను పాలించే పాలకులు ఉన్నా ఎలమంచిలికి రవాణా విషయంలో ఎప్పుడూ చిన్నచూపే. ఐదు సంవత్సరాల నుంచి రైల్వేగేటుపై ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం కాంట్రాక్టర్లు ఎంతమంది మారినా అది పూర్తికాక అసంపూర్తిగా మారింది. దీనిపైన దృష్టిసారించి పూర్తి చేయించడానికి పాలకులు సమయం కేటాయించడంలేదు. ఎన్నికలు వస్తే వాగ్దానాలు చేస్తారు. తరువాత ప్రజలు బాధలు ప్రజలవే. ఇదే చందంగా ఎలమంచిలి పట్టణ ప్రజలు ఇక్కట్లు పాలవుతున్నారు. రాజమండ్రి వెళ్లాలంటే అడ్డురోడ్డుకి వెళ్లి ఎక్కాలి. విజయనగరంవైపు వెళ్లాలంటే అనకాపల్లి వెళ్లి బస్సు ఎక్కాలి. సంక్రాంతి పండగ అనేసరికి ఆర్టీసికి పండగే. ఛార్జీలు పెంపు, సర్వీస్‌లు పెంచడం ఎప్పుడూ ఉన్నదే. అలాగైనా ఫలాలేదు. ఎలమంచిలికి పండగల్లోనైనా కొత్త సర్వీసులకు సుదూర ప్రాంతాలకు నడిపితే న్యాయం చేకూర్చునట్లు అవుతుందని ప్రయాణికుల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు కొంత సమయాన్ని ఆర్టీసీ రాకపోకలపై దృష్టిసారిస్తే హైవే గుండా వెళ్లే ఎక్స్‌ప్రెస్ సర్వీసులు కొన్ని అయినా ఎలమంచిలి గుండా ప్రయాణిస్తే ప్రయాణికులకు సౌకర్యం కల్పించినట్లు అవుతుందని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు.

చల్లని తల్లి మాడుగుల మోదకొండమ్మ




మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల గ్రామ దేవత మోదకొండమ్మ ఆలయం దినదినాభివృద్ధి చెందే విధంగా ఆలయ కమిటి కృషి చేస్తున్నది. ఆలయ కమిటి అధ్యక్షులుగా పుప్పాల అప్పలరాజు కమిటి సభ్యులుగా దంగేటి సూర్యారావు, శ్రీనాధు శ్రీనువాసరావు, జల్లు విశ్వేశ్వరరావు, బొడ్డేటి ఆదినారాయణ, భీమరశెట్టి పైడయ్యనాయుడు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బదులు కలగకుండా వంటషెడ్లు, విశ్రాంతి గదులు, వంట పాత్రలు, స్నానపు గదులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆలయ సమీపంలో విశాఖ డైరీ చైర్మన్ ఆడారి తులసీరావు ఏర్పాటు చేసిన కల్యాణ మండపం సుమారు 40 లక్షలతో నిర్మాణం పూర్తయి భక్తుల వివాహాలు చేసుకోవడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో ఆలయ కమిటి సభ్యులు 20 మంది సేవలు అందించేవారు. ప్రస్తుతం 14 మంది కమిటి సభ్యులు మృతిచెందడంతో నూతన కమిటి 16 మందితో ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో దాసరి వీర్రాజు, పుట్టా నానాజీ, చల్లా రామస్వామి, చింతాడ శివబాబు, చదవలవాడ సుధాకర్, ఎల్ రామకృష్ణ, గెంజి అప్పారావు పూర్తిస్థాయిలో సేవలు అందిస్తున్నారు. వీరితోపాటు మిగతా ఉన్న కమిటి సభ్యులు సేవలు అందిస్తున్నారు. ఆలయం ముందు పాండవుల చెరువులో బోటు షికారు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. ప్రతి ఆదివారం అమ్మవారి ఆలయంలో న్యాయవాది శ్రీనాధు ప్రసాదరావు తన సొంత నిధులతో భక్తులకు ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేశారు.



పుల్లేటికుర్తి శ్రీనివాసశర్మ

ఆలయ అభివృద్ధికి కృషి



పుప్పాల అప్పలరాజు

అమ్మవారి ఆలయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుంగా అన్ని ఏర్పాట్లు చేశాం. ఇంకా అభివృద్ధికి కమిటీ సభ్యులు గ్రామస్థుల సహాయ సహకారంతో అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నాం. అభివృద్ధి భక్తులకు సహకారం ఎన్నటికీ మరువలేనిది. త్వరలో పాండవుల చెరువులో బోటు షికారు ఏర్పాటు చేయడానికి కమిటీ సభ్యుల సహకారంతో ముందడుగు వేస్తున్నాం. విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు నిధులతో ఏర్పాటు చేసిన కళ్యాణ మండపం పనులను పూర్తయ్యాయి. త్వరలోనే వినియోగంలోకి తీసుకొస్తామని తెలిపారు.

నీటి కోసం శతకోటి పాట్లు

ఎన్నిసార్లు విన్నవించుకున్నా నిర్లక్ష్యదోరణిలో అధికారగణం

ప్రజలలో వెల్లువిరస్తున్న అసంతృప్తి



నిరుపయోగంగా ఉన్న మంచినీటి కుళాయి

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: మండలంలోని తుమ్మపాల పంచాయతీ పరిధిలో గల తొమ్మిదవ వార్డు దేవాంగుల వీధిలో గల మంచినీటి కొళాయిలు గత కొంతకాలంగా నిరుపయోగంగా ఉంటున్నాయి. గత రెండు నెలల నుంచి ఈ వీధిలో ఉన్న కొళాయిల నుంచి మంచినీరు సరఫరా కావడంలేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ప్రజలకు నిత్యం ఉపయోగపడే మంచినీరు రాకపోవడం ఏమిటని ప్రజలు పంచాయతీ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఎన్నిసార్లు ఎంత మంది అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇంటి పన్నుల వసూలు విషయంలో ఎంతో కఠినంగా పట్టుదలగా ఉండే పంచాయతీ సిబ్బంది అభివృద్ధి పనుల విషయంలో ఎందుకు ఉండలేకపోతున్నారో అర్థం కావడంలేదని వీధి వాసులు వాపోతున్నారు. ఉదయాన్నే పొలానికి వెళ్లి సాయంత్రం వస్తుంటామని, వచ్చిన తరువాత గృహ అవసరాలకు మంచినీళ్లు లేకపోవడం వలన ఖాళీ బిందెలతో ఆ వీధి, ఈ వీధి తిరగాల్సి వస్తుందని, దీని వల్ల ఇంట్లో ఉన్న పిల్లలు, పెద్దలు, చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. త్రాగడానికి కూడా మంచినీరు సక్రమంగా రాకపోవడం వలన మూడు నాలుగు రోజుల వరకు నీటిని పొదుపుగా వాడుకోవలసి వస్తుందని తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో పంచాయతీ అధికారులు శ్రద్ధ చూపడంలేదని, వార్డు మెంబర్‌ను సంప్రదిస్తున్నా వారు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారో తెలియడం లేదన్నారు. ప్రజల కష్టాలను తీర్చవలసిన పాలకులే నిర్లక్ష్యం వహిస్తే తమ బాధలు ఎవరితో చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షలు వెచ్చించి పంచాయతీ నిధులను ఖర్చుపెడుతున్నా వాటి నిర్వహణ వ్యవహారాలను మాత్రం గాలికి వదిలేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు మా గోడును ఆలకించి మంచినీటి కొళాయిలకు మరమ్మతులు చేయించాలని వేడుకుంటున్నారు.




చిన్నదార వస్తున్న కుళాయి

చాలా పర్యాయాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లాను

సంబంధిత అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా మాట దాటవేస్తున్నారు. ఇలా అయితే వార్డులలో ప్రజల నుంచి ఆదరణ తగ్గి తిరస్కరణ మొదలవుతుంది. దీనివలన వార్డులో పర్యటించలేకపోతున్నాం. ఈ వాటర్ ట్యాంక్ నుంచి వచ్చే నీటి సరఫరా గొట్టాలను మరమ్మతులు చేయించి ప్రజలకు వినియోగంలోకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నాం.

- కొణతాల లక్ష్మి, 9వార్డు మెంబరు.


మహిళల అవసరాలు గుర్తించాలి



ప్రతీ మహిళకు నిత్యం గృహ అవసరాలకు మంచినీటి అవసరం ఎంతైనా ఉంది. దీనిపై చిన్నచూపు చూడడం తగదు. మాలాంటివారిని ఇబ్బంది పెట్టి సమస్యను జటిలం చేయడం మంచి పద్ధతికాదు. త్వరగా ఈ సమస్యను అధికారులు, పాలకులు పరిష్కరించి మహిళలకు న్యాయం చేయాలి.

-కరణం లక్ష్మి, స్థానికురాలు

పంచాయతీ అధికారులకు స్పందన లేదు



ఎన్నిసార్లు అధికారులు దగ్గరకు వెళ్లినా ఆ మాట ఈ మాట చెప్పి పంపేస్తున్నారు. ప్రజల అవసరాలను తీర్చడంలో అధికారులు ముందుకు రావడంలేదు. మాలాంటి వారి కనీస అవసరాలను తీర్చలేకపోతున్న పంచాయతీ సిబ్బంది ఉన్నా, లేనట్టే గానే ఉంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

-బోయిన నూకాలమ్మ, స్థానికురాలు.